RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in



09 ఫిబ్రవరి 2025 ఆదివారం | హైదరాబాద్ | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:20 | సంచిక:214

# గల్లీతో పాటు ఢిల్లీలో అధికారం

## 27 ఏళ్ల తర్వాత కమల వికాసం

### ఆప్ కు ఊహించని తీర్పు






న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8, (న్యూస్ పల్స్)గల్లీల్లో కాదు.. ఢిల్లీలో కింగ్ ఎవరో తేలిపోయింది. దేశ రాజధాని ఎవరి అడ్డానో డిసైడ్ అయింది. హస్తిన కాషాయదళం వశమైంది. 27 ఏళ్ల నిరీక్షణకు తెరపడింది. 1993లో గెలిచిందే ఆఖరు. ఆ తర్వాత అధికారం అందని ద్రాక్షే అయింది. మళ్లీ ఇన్నాళ్లకు హస్తినలో పగ్గాలు కాషాయదళం చేతికి వచ్చాయి. 2013లో మ్యాజిక్ ఫిగర్ కు దగ్గరగా వచ్చినా వర్కవుట్ కాలేదు. కానీ ఇప్పుడు మాత్రం విక్టరీ కొట్టింది. అధికారాన్ని మరోసారి నిలుపుకొనేందుకు ఆమ్ ఆద్మీ పార్టీ ఈసారి ఇచ్చిన హామీల డోస్ పని చేయకుండా పోయింది.

ఢిల్లీలో 27 ఏళ్లుగా పవర్ లెస్‌గా ఉన్న కమలం పార్టీ ప్రచారం చివరి రోజు ఏకంగా 22 రోడ్ షోలు నిర్వహించింది. కేంద్రంలో మూడోసారి అధికారం చేపట్టినా ఢిల్లీ అసెంబ్లీలో ఎందుకు పట్టు సాధించలేకపోతున్నామన్న ఆలోచన బీజేపీలో కనిపించింది. అందుకే ఈసారి ఢిల్లీ పీఠం ఎక్కాల్సిందేనన్న కసి కాషాయదళంలో పెరిగింది. కేజ్రీవాల్ టార్గెట్‌గా ప్రధాని మోడీ దగ్గర్నుంచి కేంద్రమంత్రులు, ఎన్డీఏ పాలిత రాష్ట్రాల సీఎంల దాకా ప్రచారాన్ని హోరెత్తించారు. షీష్ మహల్ అంటే కేజ్రీవాల్ కట్టుకున్న అద్దాల మేడ సంగతి తేలుస్తామన్నారు. అన్నట్లుగానే కాషాయదళం కథ మార్చేసింది. ఢిల్లీలో పట్టు నిలుపుకొంది.

కచ్చితంగా గెలవాల్సిన టైమ్‌లో సత్తా చాటింది.

ఢిల్లీ ఎన్నికల్లో చక్రం తిప్పాలన్న ఆప్ పార్టీకి షాక్ తగిలింది. బీజేపీ చేతిలో దారుణంగా ఓడిపోయింది. అన్నా హజారే అడుగు సిద్ధాంతాలతో రాజకీయాల్లోకి వచ్చిన కేజ్రీవాల్‌కు పరాభవం తప్పలేదు. బీజేపీ అభ్యర్థి పర్వేశ్ సాహిబ్ సింగ్ చేతిలో ఓడిపోయారు. ఆయనే కాదు ఆప్ కీలక నేతలు సిసోడియా, సౌరభ్ భరద్వాజ్‌లకు కూడా ఓటమి తప్పలేదు. ఏకచక్రాదిపత్యం ప్రదర్శించిన ఆప్ ఓటమికి కారణాలు చాలానే ఉన్నాయి. 2020 ఎన్నికల్లో బీజేపీని సింగిల్ డిజిట్‌కు పరిమితం చేసిన కేజ్రీవాల్ పార్టీ ఇప్పుడు మాత్రం చేతులెత్తేసింది. కర్ణుడి చావుకు సవాలక్ష కారణాలన్నట్లుగా ఆమ్ ఆద్మీ పార్టీ పతనానికి కూడా చాలా రీజన్స్ పని చేశాయి.

1. ప్రభుత్వ వ్యతిరేకత

2015 అలాగే 2020 ఎన్నికల్లో ఢిల్లీలో ఆప్ ఘన విజయాలు సాధించింది. తొలి రెండు టర్మ్ లలో హెల్త్ అండ్ ఎడ్యుకేషన్ రంగాల్లో అద్భుతమైన పనితీరు చూపింది. కరెంట్ అలాగే వాటర్ బిల్ సబ్సిడీలు మొదట్లో ఓటర్లను బాగానే సంతోషపెట్టాయి. మరోవైపు లోక్ సభ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించినా ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు వచ్చే సరికి మాత్రం పట్టు సాధించడంలో ఇబ్బంది పడింది. కాలం గడుస్తున్నా కొద్దీ ఢిల్లీ ఎయిర్ క్వాలిటీ రోజురోజుకూ తగ్గడం, ఇచ్చిన హామీలు నెరవేరకపోవడం ఢిల్లీ ఓటర్లను పునరాలోచించుకునేలా చేశాయి. కేంద్రంలోని ఃఏఖ ప్రభుత్వం తమకు అడ్డంకులు సృష్టిస్తోందని ంంఖ చెబుతూ వచ్చింది. గత పదేళ్లలో ఇలాంటి ఆరోపణలను ఓటర్లు పట్టించుకోలేదు. బీజేపీ డబుల్ ఇంజిన్ హామీ ఆకర్షించడంతో ఈసారి హస్తిన ఓటర్లు కమలానికి పట్టం కట్టారు.

2. షీష్ మహల్

ఎన్నికలకు ముందు నుంచే అరవింద్ కేజ్రీవాల్ పై బిజెపి వ్యూహాత్మకంగా ముప్పేట దాడి షురూ చేసింది. శీష్ మహల్ పై ఫోకస్ పెట్టింది. కేజ్రీవాల్ అధికారంలో ఉన్నప్పుడు రెనోవేషన్ చేసిన సీఎం నివాసాన్ని టార్గెట్ చేస్తూ జనంలోకి తీసుకెళ్లింది. రెనోవేషన్ పై కాగ్ నివేదిక కూడా ఇవ్వడం బీజేపీకి కలిసి వచ్చింది. సీఎం నివాసం పునరుద్ధరణ పని మొదలు పెట్టినప్పుడు ప్రాథమిక అంచనా 7.91 కోట్లుగా తేలగా, 2020లో పని అప్పగించినప్పుడు అది 8.62 కోట్లకు పెరిగింది. అయితే 2022లో ఆ అద్దాల మేడ పని పూర్తి చేసే సమయానికి, ఖర్చు 33.66 కోట్లకు పెరిగింది. దీనికి కౌంటర్ గా ఆప్ చేసిన వాదన జనం ముందు నిలబడలేకపోయింది. కామన్ మ్యాన్ పాలిటిక్స్ అంటూ రాజకీయాల్లోకి వచ్చి ఇలాంటి భవనం సీఎంకు ఎందుకన్న చర్చ జనంలో సాగేలా చేయడంలో బీజేపీ సక్సెస్ అయింది. అందుకే ఆమ్ ఆద్మీ ఓటమికి ఇది కూడా ముఖ్య కారణమైంది.

3. లిక్కర్ పాలసీ

ఢిల్లీలో రద్దైన లిక్కర్ పాలసీ చుట్టూ ఒక దశలో తీవ్రమైన ఆరోపణలు వచ్చాయి. సీఎంగా ఉన్న కేజ్రీవాల్, డిప్యూటీ సీఎం హోదాలో మనీష్ సిసోడియా సహా ఇతర ఆప్ నేతలు జైలుకు కూడా వెళ్లొచ్చారు. ఢిల్లీ కొత్త పాలసీలో భాగంగా లిక్కర్ బాటిళ్లపై ఒక బాటిల్ కొంటే మరొకటి ఫ్రీ ఆఫర్ తేవడాన్ని బీజేపీ తప్పుబట్టింది. కేజ్రీవాల్ ప్రభుత్వం ఢిల్లీని తాగుబోతుల సిటీగా మారుస్తోందని బిజెపి చేసిన ఆరోపణలు జనంలోకి బాగానే వెళ్లాయి. లిక్కర్ పాలసీలో ఎలాంటి అవినీతి జరగలేదని, ప్రతీకార రాజకీయాల కోసమే అరెస్ట్ చేశారని ఆప్ నేతలు సమర్థించుకున్నారు. కానీ అవేవీ జనం ముందు నిలబడలేదు. పైగా కేజ్రీవాల్, సిసోడియా అరెస్టుతో ఢిల్లీలో ఆప్ సర్కార్ లో అలజడి పెరిగింది. అతిషీని సీఎం చేశారు. సరిగ్గా ఎన్నికలకు కేజ్రీవాల్ 5 నెలలు తీహార్ జైలులో ఉన్నారు. అటు సిసోడియా అయితే ఏకంగా ఏడాదిన్నర జైలు జీవితం గడిపారు. దీంతో 2020లో ఆప్ ఇచ్చిన హామీలు అటకెక్కాయి. కోర్టులు కేసులు, చిక్కుల్లో పడడంతో రాజకీయంగా ముందడుగు వేయలేకపోయారు.

## ప్రజల తీర్పును స్వీకరిస్తాం



న్యూఢిల్లీ ఢిల్లీ ఎన్నికలు ఫలితాలపై మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ స్పందించారు. ఢిల్లీలో ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవించి స్వీకరిస్తాం. విజయం సాధించిన బీజేపీ పార్టీకి కృతజ్ఞతలు.బీజేపీ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతున్నాను. మేము కేవలం ప్రతిపక్ష పాత్రనే కాకుండా, ప్రజల కష్ట సుఖల్లో పాలుపంచుకుంటామని అన్నారు.

## సీఎం రేసులో పర్వేష్ వర్మ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8, (న్యూస్ పల్స్) ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో న్యూ ఢిల్లీ నియోజకవర్గం నుండి భారతీయ జనతా పార్టీ అభ్యర్థి పర్వేష్ సాహిబ్ సింగ్ వర్మ మాజీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్‌ను ఓడించారు. పర్వేష్ వర్మ తొలిసారిగా మే 2014లో 16వ లోక్‌సభకు ఎన్నికయ్యారు. ఆ తర్వాత 2019 జాతీయ ఎన్నికలలో తిరిగి ఎన్నికయ్యారు. గత లోక్‌సభ ఎన్నికలకు దూరంగా ఉన్న పర్వేష్ వర్మ.. తాజా ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో న్యూ ఢిల్లీ నియోజకవర్గం నుంచి బీజేపీ అభ్యర్థిగా బరిలోకి దిగి, ఆప్ అధినేత కేజ్రీవాల్‌పై విజయం సాధించారు.బీజేపీ సీనియర్ నేత, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి సాహిబ్ సింగ్ వర్మ కుమారుడే పర్వేష్ వర్మ. దేశ రాజధానిలోని అత్యంత ప్రభావవంతమైన రాజకీయ కుటుంబాలలో ఒకరు. అతని మామ ఆజాద్ సింగ్ ప్రస్తుతం ఉత్తర ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్‌గా ఉన్నారు. 1977 నవంబర్ 7న జన్మించిన వర్మ, ఆర్కే పురంలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో చదువుకున్నారు. ఆ తర్వాత ఢిల్లీ విశ్వవిద్యాలయంలోని కిరోరి మాల్ కాలేజీలో చేరారు. ఫోర్ స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ నుండి మాస్టర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ డిగ్రీని కూడా పొందారు.తొలిసారిగా 2013 అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ టికెట్‌పై మెహ్రౌలి నియోజకవర్గం నుండి పోటీ చేశారు. మెహ్రౌలి నియోజకవర్గం నుండి పోటీ చేసి కాంగ్రెస్ ప్రత్యర్థి యోగానంద్ శాస్త్రిని ఓడించారు. ఆయన 2014 లోక్‌సభ ఎన్నికల్లో పశ్చిమ ఢిల్లీ నియోజకవర్గం నుండి ఎంపీగా విజయం సాధించారు. 2019లో తిరిగి ఇదే నియోజకవర్గాన్ని మరోసారి నిలబెట్టుకున్నారు. పార్లమెంటు సభ్యుడిగా, పార్లమెంటు సభ్యుల జీతభత్యాలపై జాయింట్ కమిటీ సభ్యుడిగా, పట్టణాభివృద్ధిపై స్టాండింగ్ కమిటీ సభ్యుడిగా పనిచేశారు. వర్మ 2024 ఎన్నికల్లో లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయలేదు. 2025 ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌తో తలపడ్డారు. 2019 లోక్‌సభ ఎన్నికల్లో వర్మ తన కాంగ్రెస్ ప్రత్యర్థి మహాబల్ మిశ్రాను 5,78,486 ఓట్ల ఆధిక్యంతో ఓడించారు. వర్మ తన రికార్డును తానే బద్దలు కొట్టడమే కాకుండా ఢిల్లీలో అత్యధిక విజయ ఆధిక్యంతో అభ్యర్థిగా రికార్డు సృష్టించారు. వివాదాస్పద వ్యాఖ్యలకు పేరుగాంచిన వర్మ, 2020 అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో అరవింద్ కేజ్రీవాల్‌ను ఉగ్రవాది అని పిలిచిన తర్వాత ఎన్నికల సంఘం ఆయనపై 24 గంటల పాటు నిషేధం విధించింది.తాజాగా న్యూఢిల్లీ నియోజకవర్గం నుంచి ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్‌తో ప్రత్యక్ష పోరులో పోటీ చేసిన పర్వేష్ వర్మ విజయం నమోదు చేసుకున్నారు. దీంతో ఢిల్లీ ముఖ్యమంత్రి అభ్యర్థి రేసులో ముందు వరుసలో నిలిచారు.

## నమ్మకానికి నాణ్యతకు చిరునామా లలితా జువెల్లరీ

### ఖమ్మం లలితా వారి ప్రతిష్టాత్మకమైన 60వ బ్రాంచ్ షోరూంను ప్రారంభించిన మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు పొంగులేటి శ్రీనివాసరెడ్డి

### డబ్బులు ఎవరికి ఊరికే రావు అన్ని నగల షోరూమ్ లలో చూశాకే మా లలితా జ్యూవెలరీ కి రండి

### లలితా జ్యూవెలరీ షోరూమ్స్ అధినేత కిరణ్ కుమార్







ఖమ్మం ప్రతినిధి ఫిబ్రవరి 08 (ప్రజాబలం) ఖమ్మం నమ్మకానికి నాణ్యతకు చిరునామా లలితా జువెల్లరీ షోరూమ్ అని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి లు అన్నారు.. శనివారం ఖమ్మంలోని లలితా జువెల్లెరి 60 వ బ్రాంచ్ ప్రారంభోత్సవం ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు శుభసూచికమని, లలితా జ్యూవెల్లరీ అధినేత కిరణ్ కుమార్ సేవలు ప్రశంసనీయమైన మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.. 41 సంవత్సరాలకు పైగా సేవలందిస్తూ దక్షిణ భారతదేశంలో అగ్రగామిగా గుర్తింపు తెచ్చుకున్న లలితా జ్యూవెల్లరి అని వారన్నారు తయారీ ధరకే బంగారం, వజ్రాభరణాలను అందించేందుకు సిద్ధంగా ఉందని, తద్వార ప్రజలు పెద్దమొత్తంలో తమ కష్టార్జితాన్ని ఆదా చేయొచ్చు! అంతేకాదనీ, ప్రారంభోత్సవం సందర్భంగా మార్కెట్లోనే ఇతర షోరూంలలో లభించని సరికొత్త 'బంగారు నగల కొనుగోలు పథకం'ను కూడా అందిస్తోందని వారన్నారు ఇప్పటికే తెలుగు రాష్ట్రాల్లో పలు ప్రాంతాల్లో విశేష ఆధరణను పొందిన లలితా జ్యూవెల్లరి, అని వారన్నారు అన్ని ప్రాంతాల వారికి తక్కువ తరుగు, తక్కువ ధరలో నగలు ఇవ్వాలనే ఉద్దేశంతో వినియోగదారుల ఆశీస్సులతో ఈ షోరూంలను ఆరంభిస్తుండటం మరింత విశేషం అని అన్నారు అనంతరం లలితా జ్యూవెలరీ షోరూమ్ అధినేత కిరణ్ కుమార్ మాట్లాడుతూ..తమ బ్రాంచులు "వైజాగ్, విజయవాడ, తిరుపతి రాజమహేంద్రవరం, భీమవరం కాకినాడ, చిత్తూరు, నెల్లూరు గూడూరు, సూళ్లూరుపేట గుంటూరు, శ్రీకాకుళం గోపాలపట్నం, అనకాపల్లి గాజువాక, విజయనగరం, తుని అనంతపురం, కడప, ఒంగోలు కర్నూలు, నరసారావుపేట లిఅమలాపురం, నిజామాబాద్ వరంగల్, మిర్యాలగూడ హైదరాబాద్లోని కూకట్పల్లి సోమాజిగూడ, దిల్సుఖ్నగర్, చందానగర్, సుచిత్రాసర్కిల్ షోరూంలకు ప్రజల నుంచి దక్కిన విశేష ఆధరణను చూసి దక్షిణభారతదేశం వ్యాప్తంగా మా సేవలు విస్తృతం చేయాలను కుంటున్నామని అన్నారు .ఖమ్మం, చుట్టుపక్కల ప్రాంతాల నుంచి ఎక్కువ స్థాయిలో ప్రజలు మా ఇతర షోరూంలకు వచ్చి నగలు కొనుగోలు చేస్తున్నారని అన్నారు.తొలుత షోరూమ్ ని మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు పొంగులేటి శ్రీనివాసరెడ్డి లు ప్రారంభించిన అంనంతరం జ్యోతిప్రజ్వలన గావి%శీ%చారు. అనంతరం షోరూమ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ కార్పోరేషన్ చైర్మెన్. రాయల నాగేశ్వరరావు, ఖమ్మం నగర డిప్యూటి మేయర్ ఫాతిమా జొహారా తదితరులు ప్రస%శీ%గించారు

# ప్రజాబలం

09 ఫిబ్రవరి 2025 ఆదివారం


# అన్నమయ్య జిల్లాలో వేడెక్కిన గ్రూపు రాజకీయాలు



రాయచోటి, ఫిబ్రవరి 8 గ్రూపు రాజకీయాలకు అన్నమయ్య జిల్లా పెట్టింది పేరు . అధికార టిడిపితో బాటు వైకాపా లో రోజురోజుకు ఈ గ్రూపు రాజకీయాలు పెరిగిపోతున్నాయి .దీంతో జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో రాజకీయాలు రసవత్తరంగా మారాయి .చివరకు జనసేన బీజేపీ లలో కూడా గ్రూపు రాజకీయాలు మొదలయ్యాయి అంటే అన్నమయ్య జిల్లాలో రాజకీయ పరిస్థితులు ఏ విధంగా ఉన్నాయో ఒకసారి అర్థం చేసుకోవచ్చు. అన్నమయ్య జిల్లాలో రాయచోటి, రాజంపేట, కోడూరు ,పీలేరు, మదనపల్లి, తంబళ్లపల్లె నియోజకవర్గాలు ఉన్నాయి. ఇందులో రాయచోటి, కోడూరు, పీలేరు, మదనపల్లి నియోజకవర్గాలు టిడిపి కైవసం చేసుకోక, రాజంపేట, తంబళ్లపల్లెలో వైకాపా అభ్యర్థులు గెలుపొందారు. ముఖ్యంగా అన్ని నియోజకవర్గాలలో అధికార టిడిపి లోనే గ్రూపు రాజకీయాలు ఎక్కువగా నడుస్తున్నాయి .ముఖ్యంగా రాయచోటిలో మంత్రి రాంప్రసాద్ రెడ్డి ,నియోజకవర్గ టిడిపి నాయకులు ప్రసాద్ బాబుల మధ్య వర్గ పోరు రోజురోజుకు పెరుగుతోంది.

చివరకు నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో టిడిపి నాయకుల్లో వర్గ పోరు తీవ్రతరంగా మారింది. మండలాల్లో నాయకులు సైతం గ్రూపు రాజకీయాలకు దిగుతున్నారు .మరీ ముఖ్యంగా ఈ వర్గ పోరు గ్రామాలను తాకింది. దీంతో రాయచోటి నియోజకవర్గం లోని తెలుగుదేశం నాయకుల్లో తలెత్తిన వర్గపోరుతో కార్యకర్తలు నాయకులు తీవ్ర ఇబ్బందులకుగురవుతున్నామని వాపోతున్నారు .అలాగే టిడిపి తో పాటు వైకాపాల్లోనూ వర్గ పోరు మొదలైంది .మాజీ ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి ఇటీవల తెలుగుదేశం పార్టీ వీడి వైకాపాలో చేరిన రమేష్ రెడ్డి మధ్య వర్గ పోరు ప్రారంభమైందని నియోజకవర్గంలోని పలువురు నాయకులు చర్చించుకుంటున్నారు. అలాగే రాజంపేటలో టిడిపిలో వర్గ పోరు పతాక స్థాయికి చేరుకుంది .టిడిపి అభ్యర్థిగా నిలబడిన సుగవాసి బాలసుబ్రమణ్యం వైకాపా అభ్యర్థి అమర్నాథ్ రెడ్డి చేతిలో ఓడిపోయారు .అయితే టిడిపిలో బాలసుబ్రమణ్యం అన్నమయ్య జిల్లా టిడిపి అధ్యక్షుడు జగన్మోహన్ రాజుల మధ్య తీవ్రస్థాయిలో వర్గ పోరు నడుస్తోంది. ఇటీవల కాలంలో రెండు మూడు ప్రారంభోత్సవ కార్యక్రమాలలో ఈ ఇరువురు నాయకులు మధ్య విభేదాలు తలెత్తి వారి వారి అనుచరులు బాహాటంగానే వాదులాటకు దిగారు . అలాగే మరో టిడిపి నాయకుడు బత్యాల చెంగల్ రాయుడు తో కూడా వర్గ పోరు ఉందని నియోజకవర్గంలోని కార్యకర్తలు మదనపడుతున్నారు .వీరి పరిస్థితి ఇలా ఉంటే వైకాపాలను ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే మల్లికార్జునరెడ్డిల మధ్య వర్గ పోరు నెలకొంది. చివరకు జనసేన లోను రాజంపేట నియోజకవర్గ నియోజకవర్గం లో గ్రూపు రాజకీయాలు ప్రారంభమయ్యాయి. కోడూరు లోను జనసేన ఎమ్మెల్యే శ్రీధర్ టిడిపి టిడిపి ఇన్చార్జ్ రూపనంద్ రెడ్డి మధ్య గ్రూపు రాజకీయాలు మొదలయ్యాయని ఇరు పార్టీల నాయకులు, కార్యకర్తలు అంగీకరిస్తున్నారు. వైకాపాలో మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు మండల నాయకుల మధ్య వర్గ పో రుతో అంతరం పెరిగిపోతోంది .

అలాగే మదనపల్లెలో టిడిపిలో వర్గపూరు గ్రూపు రాజకీయాలు రోజురోజుకు ముదురుతున్నాయి .ఎమ్మెల్యే షాజహాన్ భాష మాజీ ఎమ్మెల్యే దోమలపాటి రమేష్, టిడిపి నియోజకవర్గ నాయకులు శ్రీరామ్ చిన్నబాబుల మధ్య గ్రూపు రాజకీయాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. తక్షణమే ఈ గ్రూపు రాజకీయాలకు ఫుల్ స్టాప్ పెట్టకపోతే నియోజకవర్గంలో టిడిపి పార్టీ పరిస్థితి బలహీనపడుతుందని టిడిపి కార్యకర్తలు వాపోతున్నారు .అలాగే వైకాపా మాజీ ఎమ్మెల్యే జాకీర్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసిన నిస్సార్ అహ్మద్ ల మధ్య గ్రూపు రాజకీయాలు నడుస్తున్నాయి. అలాగే తంబళ్లపల్లె నియోజకవర్గంలోనూ టిడిపిలో గ్రూపు రాజకీయాలు తీవ్రతరం అయ్యాయి. ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయిన జయ చంద్ర రెడ్డికి మాజీ ఎమ్మెల్యే శంకర్ యాదవ్ గ్రూపుల మధ్య వర్గపోరు పెరిగింది వైకాపా ఎమ్మెల్యే ద్వారకనాథరెడ్డి తో మండల వైకాపా నాయకుల మధ్య సఖ్యత లేదని గ్రూపు రాజకీయాలు నడుస్తున్నాయని వైకాపా నాయకులు చర్చించుకుంటున్నారు .ఇక పీలేరు నియోజకవర్గంలో ఇటు టిడిపిలోనూ అటు వైకాపాలు వర్గ పోరు కొంతమేర తక్కువగా ఉంది ..మొత్తం మీద టిడిపి ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డికి వర్గ పోరు లేకపోయినా మండలంలోని టిడిపి నాయకుల మధ్య వర్గపోరు ఉందంటున్నారు. అలాగే వైకాపాలో వైకాపా ఇన్చార్జ్ చింతల రామచంద్రారెడ్డి కి ఎవరితోనూ గ్రూపు రాజకీయాలు లేకపోయినప్పటికీ గ్రామాలలో మండలాలలో వైకాపా నాయకులు మధ్య తలెత్తుతున్న విభేదాలతో తల పట్టుకుంటున్నారని కార్యకర్తలు మదన పడుతున్నారు .

ఇరు పార్టీలలోను రోజురోజుకు పెరుగుతున్న ఈ గ్రూపు రాజకీయాలకు ఇకనైనా వారి వారి పార్టీల అధినాయకులు ఫుల్ స్టాప్ పెట్టకపోతే పరిస్థితి చేయి దాటే ప్రమాదం ఉందని ఇరు పార్టీల కార్యకర్తలు నాయకులు వాపోతున్నారు. ముఖ్యంగా టిడిపిలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లె రాంప్రసాద్ రెడ్డి అన్నమయ్య జిల్లాలో టిడిపి నియోజకవర్గాలలో నెలకొన్న గ్రూపు రాజకీయాలకు అడ్డుకట్టవేసేందుకు చర్యలు చేపట్టారు .ఇటీవల రాయచోటి నియోజకవర్గం లోని సంబేపల్లి విచ్చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వద్ద ఈ గ్రూపు రాజకీయాల గురించి చర్చకు వచ్చినట్లు తెలుస్తోంది. వైకాపాలో నెలకొన్న ఈ గ్రూపు రాజకీయాలను అన్నమయ్య జిల్లా పార్టీ అధ్యక్షుడు అమర్నాథ్ రెడ్డి రాష్ట్ర వైకాపా ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, రాయలసీమ ఇంచార్జ్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిలు ఈ గ్రూపు రాజకీయాలకు కంట్రోల్ చేసేందుకు వీరి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని పలువురు వైకాపా నాయకులు తెలిపారు. మరి ఈ రెండు పార్టీలలో నెలకొన్న గ్రూపు రాజకీయాలను ఎంత మేరకు అడ్డుకట్ట వేస్తారు వేచి చూడాల్సిందే.

## బడ్జెట్‌తో గిరిజనులకు ఒరిగేదేమిటి?

బడ్జెట్‌కి ముందు వెలువరించే ఆర్థిక సర్వే ప్రకారంగా వివిధ తరగతులకు లబ్ధి జరిగేలా బడ్జెట్ రూపొందించవలసిన అవసరం ఉంది. ఆదివాసీ విద్య, వైద్యం విషయమై నిర్లక్ష్యం జరిగిందని ఆర్థిక సర్వే తెలిపింది. దీనికి అనుగుణంగా కాకుండా వివిధ వర్గాలకు అన్యాయం చేసేలా ముఖ్యంగా ఆదివాసులపై మరింత దోపిడీ పెంచేవిధంగా, ఆదివాసీ ప్రాంత వనరులను కార్పొరేట్ సంస్థలకు అప్పగించే విధంగా కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రవేశ పెట్టారు. గతంలో ఎన్నడూ లేని విధంగా గిరిజనుల అభివృద్ధికి నిధులు కోత పెట్టారు. రూ.50,65,345 కోట్ల బడ్జెట్‌లో జనాభా నిష్పత్తి ప్రకారం గిరిజనులకు ఏమాత్రం కేటాయింపులు జరిగాయో చూద్దాం. దేశ గిరిజన జనాభా సుమారు 8.8 కోట్లు. జనాభా నిష్పత్తి ప్రకారం కేటాయింపులు 8.6 శాతం అంటే రూ. 5,88,993 కోట్లు కేటాయించాల్సి ఉండగా కేవలం ఈ ఏడాది రూ.1,29,249 కోట్లు మాత్రమే కేటాయించి గిరిజనులకు తీరని అన్యాయం చేశారు. ఇందులోనే గిరిజన వ్యవహారాల శాఖకు ఈ ఏడాది కేవలం రూ.14,925 కోట్లు మాత్రమే కేటాయించి చేతులు దులుపుకున్నారు. గిరిజనుల అభివృద్ధికి నేరుగా ఉపయోగపడే రంగాల్లో కేటాయింపులు పూర్తిగా తగ్గించి కార్పొరేట్లు, బడా కాంట్రాక్టర్లు, ధనవంతులకు లబ్ధి చేకూర్చే రంగాల్లో మాత్రం గణనీయమైన కేటాయింపులు చేశారు. ప్రీ మెట్రిక్ స్కాలర్‌షిప్‌లకు గతేడాది రూ.440 కోట్లు కేటాయించగా ఈ ఏడాది రూ.313 కోట్లు, పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్‌లకు గతేడాది రూ.2432 కోట్లు కేటాయించగా ఈ ఏడాది రూ.30 కోట్లు మాత్రమే అదనంగా పెంచి చూపించారు. దేశంలో గణనీయంగా పెరుగుతున్న గిరిజన విద్యార్థుల సంఖ్యతో పోల్చుకుంటే ఇవి ఏ మాత్రం సరిపోదు. రాజ్యాంగబద్ధంగా 275(1) అధికరణ ద్వారా షెడ్యూల్డ్ ప్రాంత గిరిజనుల అభివృద్ధికి గ్రాంట్‌గా ఇవ్వాల్సిన నిధులను సైతం పెంచకపోవడం దుర్మార్గం. దీనికి గతేడాది రూ. 1541 కోట్లు కేటాయించగా ఈ ఏడాది ఒక్క రూపాయి కూడా అదనంగా కేటాయించలేదు. ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలో భాగంగా తెలంగాణ, ఆంధ్రలో గిరిజన యూనివర్సిటీలు మంజూరు చేసి పదేళ్లు దాటినా అతీగతీ లేదు. ఈ బడ్జెట్‌లో ఆంధ్ర, తెలంగాణ యూనివర్సిటీలకు కలిపి ఒక్క రూపాయి కూడా కేటాయించకుండా గిరిజనులను కేంద్రం మోసం చేసింది. రాజ్యాంగం ప్రకారం గిరిజనులకు హక్కుగా కేటాయింపులు చేయాల్సిన గిరిజన సబ్‌ప్లాన్‌ను సైతం రద్దు చేసింది. ఆదివాసీలకు ఉపాధి వంటి రంగాల్లో కీలకమైన స్కిల్ డెవలప్‌మెంట్‌కు నిధులను అధికంగా కేటాయించకపోవడం బాధాకరం. ఆదివాసీ నిరుద్యోగులు ఉద్యోగావకాశాలు పొందేలా ఈ బడ్జెట్‌లో కేటాయింపులు లేవు. చేసిన కొద్దిపాటి కేటాయింపు సైతం డేటా సెంటర్లకు లాభాలు కల్గించేలా ఉంది. ఈ రంగానికి బడ్జెట్‌లో రూ.317 కోట్ల నిధులు కేటాయించారు. గత ఏడాది రూ.470 కోట్లు కేటాయించారు. అంటే పోయిన సంవత్సరం కేటాయించిన బడ్జెట్‌లో కోత విధించారన్నమాట.గిరిజనుల్లో పారిశ్రామిక వ్యాపార అవకాశాలు పొందే విధంగా కేటాయింపులు లేవు. గతేడాది చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు సంబంధించి బడ్జెట్ కేటాయింపులు చూసినప్పుడు గతేడాది రూ.10,881 కోట్లు ఈ ఏడాది రూ.2116 కోట్లు నిధులు మాత్రమే కేటాయించారు. ఆ నిధుల కేటాయింపు కూడా కార్పొరేట్ సంస్థల ఖాతాలో స్కిల్ డెవలప్‌మెంట్ పేరుతో పోతుంది. గిరిజన శాఖల నిధులను ప్రభుత్వం దారి మళ్లిస్తున్నది. ఉదాహరణకు గత ఏడాది రూ.16,300 కోట్లు నిధులను హైవే రోడ్లకు కేటాయించారు. ఇదిలా వుండగా ఆదివాసుల గ్రామాల్లో రోడ్లు, మౌలిక వసతులు లేని కారణంగా రోజూ డోలీ మోతలే కనిపిస్తాయి. పైగా కేటాయించిన నిధులను కూడా ఖర్చు చెయ్యడం లేదు. బడ్జెట్ కేటాయింపులలో ఆదివాసీలకు ఉపాధి భరోసా ఇవ్వలేదు. బడ్జెట్ కేటాయింపులో కేవలం రూ.2 వేల కోట్ల నిధులు చూపించారు. ప్రభుత్వ రంగ సంస్థల్లో నియామకాలు లేవు. బ్యాక్‌లాగ్ పోస్టుల ఊసే లేదు. వలసల నివారణకు చర్యలు లేవు. అటవీ ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలపై ఎటువంటి నిధులూ కేటాయించలేదు. 2021-22 కేంద్ర బడ్జెట్‌లో రూ.155 కోట్ల నిధులు కేటాయించిన తర్వాత ఇప్పటి వరకూ రూపాయి కేటాయించలేదు. గత ఏడాది ఆర్టికల్ 275(1) ప్రకారం రూ.1541 కోట్లు కేటాయించగా ఈ ఏడాది బడ్జెట్ కేటాయింపులు లేవు. ఈ నిధులు ఎక్కువగా ఆదివాసీ ప్రాంతంలో సంక్షేమం కోసం ఖర్చు చేస్తుంది. ఐటిడిఎలో ఈ నిధులతోనే గతంలో సంక్షేమ పథకాలకు కొంత సహాయం అందేది. ఇప్పుడు నిధులు లేక ఐటిడిఏలు ఉత్సవ విగ్రహాలుగా తయారయ్యాయి. ప్రధాన మంత్రి జన్మభూమి యోజన (పి.ఎమ్ జన్మన్) లక్ష్యం ప్రాథమిక సదుపాయాల కల్పన, ఆరోగ్యం, విద్య, ఆవాసాల నిర్మాణం, పోషకాహారం అందించడం. దేశంలో 75 రకాల ఆదిమజాతి పివిటిజి వెనుకబడిన ఆదివాసీ గిరిజన తెగల వారు జీవిస్తున్నారు. బడ్జెట్ కేటాయింపులు వారి జీవన ప్రమాణాలు పెంచేవిధంగా లేవు. ఆదివాసులకు ఇళ్ల నిర్మాణానికి, మౌలిక వసతులు, విద్య, వైద్యం, పౌష్టికాహారం కల్పించేందుకు పివిటిజి పథకాన్ని 2023 అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు వ్యాలీ బల్లుగూడలో ప్రధాని వర్చువల్‌గా ప్రారంభించారు. ప్రతిష్ఠాత్మకంగా ఈ పథకానికి ఐదేళ్లపాటు ఖర్చు చెయ్యడానికి రూ.24 వేల కోట్లు కేటాయిస్తున్నట్లు ప్రచారం చేశారు. ఈ ఏడాది బడ్జెట్‌లో రూ.6 వేల కోట్లు కేటాయించారు. జన్మన్ యోజన పథకం ద్వారా ఇంటి నిర్మాణానికి ఈ నిధులు చాలడంలేదు. ఇళ్ల నిర్మాణానికి కనీసం రూ.5 లక్షలు నిధులు కేటాయించాలి.అటవీ ఉత్పత్తుల గిట్టుబాటు ధరల కోసం 2021, 2022లో రూ.155 కోట్ల నిధులు విడుదల చేశారు. ఆ తర్వాత నిధులు కేటాయింపు లేవు. దేశంలో కోట్లాది మంది ఆదివాసీ ప్రజలు ఆధారపడి జీవిస్తున్న అటవీ ఉత్పత్తుల గిట్టుబాటు ధరల ఊసే లేదు.షెడ్యూల్ ప్రాంతంలో టూరిజం అభివృద్ధికి భారీ ఎత్తున ప్రోత్సాహకాలు ఇస్తున్నట్లు సుమారు రూ.20 వేల కోట్లు పెట్టుబడి పెడుతున్నట్లు కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రకటించింది. కానీ వాస్తవానికి సహజ వనరులను, అడవిని, భూమిని కార్పొరేట్ సంస్థలకు అప్పజెప్పేందుకే ఈ ఎత్తుగడ. దీనికి అనుగుణంగా ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సభాపతి 1/70 చట్టాన్ని సవరించాలని ప్రకటించారు. ఆదివాసీలకు అన్యాయం చేసిన కేంద్ర బడ్జెట్‌పై నిరసన కార్యక్రమాలు చేపట్టాలి. ప్రభుత్వంపై ఒత్తిడి చేసి బడ్జెట్ కేటాయింపులు పెంచుకోవాలి.

## నాచారంలో ఘనంగా బిజెపి సంబరాలు



ప్రజాబలం ప్రతినిధి:ఉప్పల్ నియోజకవర్గ ఫిబ్రవరి 8: దేశ రాజధాని ఢిల్లీ లో బిజెపి 27 సంవత్సరాల తర్వాత ఘన విజయం సాధించిన సందర్భంగా నాచారం బిజెపి అధ్యక్షులు నవీన్ కుమార్ ఆధ్వర్యంలో విజయోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. టపాసులు కాల్చి మిఠాయిలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా బిజెపి నేతలు మాట్లాడుతూ ఆప్ అవినీతి ప్రభుత్వానికి ఢిల్లీ ప్రజలు సరైన గుణపాఠం చెప్పారన్నారు. దేశ రాజధాని ప్రజలు ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంపై మరోసారి విశ్వాసాన్ని వ్యక్తం చేశారన్నారు. ఈ కార్యక్రమం లో బిజెపి రాష్ట్ర గిరిజన మోర్చా ప్రధాన కార్యదర్శి రవి నాయక్ గారు, జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు మల్లెల నర్సింగ్ రావు, రాగిరి మోహన్ రెడ్డి, బిజెపి నాచారం మాజీ అధ్యక్షులు ప్రకాష్,మహిళా కన్వినర్ అనితా రెడ్డి, చిల్లా అశోక్, అంజి, పాదం వెంకటేష్,ఉదయ్,బాలు అమర్,రాజి రెడ్డి, శేఖర్ రెడ్డి, కృష్ణ శేఖర్, ప్రతాప్ రెడ్డి, శ్రీమూర్తి నాగరాజు,రమేష్, సురేందర్, వెంకటేష్, వరలక్ష్మి, జ్యోతి, వెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

## రీ సర్వే నిర్వహించి పద్మశాలిల లెక్కలను పక్కాగా తేల్చండి – రాష్ట్ర పద్మశాలి సంఘం డిమాండ్

హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:రాష్ట్రవ్యాప్తంగా రీ సర్వే నిర్వహించి పద్మశాలిల లెక్కలను పక్కాగా తేల్చాలని తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అధ్యక్షులు వీ రాజకుమార్ మాట్లాడారు. ప్రభుత్వం చూపిన తమ సామాజిక వర్గ లెక్కలు వాస్తవానికి విరుద్ధంగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర మొత్తం పద్మశాలీలు కేవలం 11 లక్షల మాత్రమే ఉన్నారని చెప్పడం విడ్డూరం అని మండిపడ్డారు. సుమారు 30 లక్షల పైచిలుకు పద్మశాలీల జనాభా ఉంటుందని అన్నారు. జీవనోపాధి కోసం ఇతర ప్రాంతాలకు తరలిపోయిన వారిని కూడా లెక్కిస్తే మరింత పెరుగుతుందన్నారు. వీటిని ప్రాతిపదికగా తీసుకుంటే రాబోవు 10 సంవత్సరాలు తమ సామాజిక వర్గానికి విద్య ఉద్యోగ ఉపాధి రాజకీయ రంగాలలో తీరని అన్యాయం జరుగుతుందని విచారం వ్యక్తం చేశారు. తప్పుల తడకగా ఉన్న కులగలను సరి చేయాల్సిన బాధ్యత ప్రభుత్వాన్ని దేనిని అన్నారు. ప్రభుత్వం స్పందించకుంటే తమ సామాజిక వర్గ ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు.

## బీజేపీని గెలిపించిన రాహుల్...



హైదరాబాద్ప్రజాబలం ప్రతినిధి: ఫిబ్రవరి 8, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ సోషల్ మీడియా ఎక్స్ వేదికగా ఆసక్తికర పోస్ట్ చేశారు. ‘బీజేపీని మరోసారి గెలిపించిన రాహుల్ గాంధీకి కంగ్రాట్స్’ అంటూ పోస్ట్ పెట్టారు. దీనికి రాహుల్ గాంధీ గురించి ఆయన గతంలో మాట్లాడిన ఓ వీడియోను ట్యాగ్ చేశారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయం దిశగా దూసుకుపోతున్న నేపథ్యంలోనే కేటీఆర్ ఈ పోస్ట్ పెట్టినట్లు తెలుస్తోంది.మరోసారి బీజేపీని గెలిపించిన రాహుల్ గాంధీకి కంగ్రాట్స్ అంటూ కేటీఆర్ ఎద్దేవా చేశారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన పోస్ట్ ఎక్స్లో ట్రెండ్ అవుతోంది. ఈ పోస్టుకు గతంలో తాను ఇండియా టుడేకు ఇచ్చిన ఇంటర్వ్యూను కేటీఆర్ జతచేశారు. ఆ వీడియోలో ఆయన మాట్లాడుతూ.. బీజేపీకి అతిపెద్ద కార్యకర్త ఎవరైనా ఉంటే అది రాహుల్ గాంధీనే అని ఎద్దేవా చేశారుఆ వీడియోలో కేటీఆర్ మాట్లాడుతూ.. ‘రాహుల్ గాంధీకి బీజేపీని నిలువరించే సత్తా లేదు. ఒకవేళ ఆయనకు ఆ దమ్ము ఉంటే వెళ్లి ఉత్తర్రప్రదేశ్లో, గుజరాత్లో, బిహార్లో ఆ పార్టీతో కొట్లాడాలి. కానీ అలా చేయకుండా తెలంగాణకు వచ్చి బీజేపీని నిలువరించే సత్తా ఉన్న నేతలతో పోరాడతానంటారు. దేశంలో మోదీకి ఉన్న అతి పెద్ద కార్యకర్త రాహుల్ గాంధీనే. ఆయన లాంటి వ్యక్తి ఉన్నంతకాలం నరేంద్ర మోదీ ఏమైనా చేయలరు. ఎంతకాలమైనా దేశాన్ని పాలించగరు’ అని అన్నారు.

అస్త్రసన్యాసం చేసే రాహుల్ గాంధీ అసలు నాయకుడేనా?

ప్రస్తుతం దేశంలో బీజేపీని నిలువరించేవి అవి కేవలం రీజినల్ పార్టీలు, స్ట్రాంగ్ లీడర్లైన కేసీఆర్, కేజ్రీవాల్, మమతా బెనర్జీ స్టాలిన్ లాంటి వారు మాత్రమేనన్నారు. దేశమంతా భారత్ జోడో యాత్ర చేపట్టిన రాహుల్ గాంధీ గుజరాత్లో ఎందుకు చేయలేదని అడిగారు. మ్యాచ్ ఫిక్సింగా లేక మోదీ అంటే రాహుల్కు భయమా అని ప్రశ్నించారు. ఎన్నికల ముందు అస్త్రసన్యాసం చేసే రాహుల్ గాంధీ అసలు నాయకుడేనా అని ఎద్దేవా చేశారు. ఇలాంటి నేత ముందుండి నడిపిస్తున్న కాంగ్రెస్ పార్టీ మోదీని ఏం ఎదుర్కొంటుంది, బీజేపీని ఎలా ఓడిస్తుందని ప్రశ్నించారు. ఢిల్లీ ఎన్నికల్లో బీజేపీ విజయం దిశగా పయనిస్తున్న నేపథ్యంలో కేటీఆర్ చేసిన ఈ పోస్ట్ వైరల్ అవుతోంది.ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్ కొనసాగుతోంది. మధ్యాహ్నం 12 గంటల సమయానికి బీజేపీ 45 స్థానాల్లో ఆధిక్యంతో దూసుకుపోతోంది. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి అవసరమైన 36 స్థానాల మ్యాజిక్ ఫిగర్ను దాటేసింది. బీజేపీ 45 స్థానాల్లో లీడింగ్లో ఉంటే ఆమ్ ఆద్మీ పార్టీ 25 స్థానాల్లో మాత్రమే ముందంజలో

# కెమెరా మాంత్రికుడు రాజన్ బాబు

అద్భుతమైన జ్ఞాపకాలు, తియ్యటి అనుభూతులు, మధుర ఘట్టాలు, గొప్ప సన్నివేశాలు, అపురూప సంఘటనలు, మనసు దోచే దృశ్యా లు, ఆలోచింప జేసే రూపాలు... అరుదైన చిత్రాలు...వెరసి ఫొటోగ్రఫీ. వెలకట్టలేని దృశ్యాలను పదికాలాల పాటు పదిలంగా మన కళ్ల ముందు ఉంచేది ఫొటో. వంద మాటలతో చెప్పలేనిది ఒక్క ఫొటోతో చెప్పడం సాధ్యం. అంతటి శక్తి వంతమైనది ఫొటోగ్రఫీ. అలాంటి శక్తిని వశం చేసుకుని ఫోటోతో అద్భుతాలు సృష్టించిన కెమెరా మాంత్రికుడు బండి రాజన్ బాబు. కెమెరాకే ట్రిక్కులు నేర్పిన నేర్పరి రాజన్ బాబు. అంతర్జాతీయ ఖ్యాతి గడించిన రాజన్ బాబు తెలంగాణకు చెందిన వారు కావడం గర్వకారణం. బండి రాజన్ బాబు (ఫిబ్రవరి 9, 1939 – ఆగస్టు 24, 2011) ప్రఖ్యాత ఛాయా చిత్రకారులు. దృశ్య ప్రధానమైన ఛాయా గ్రహణం లో పేరు తెచ్చుకొన్న బండి రాజన్ బాబు 1939, ఫిబ్రవరి 9 న అవిభక్త కరీంనగర్, నేటి జగిత్యాల జిల్లా కోరుట్లలో జన్మించారు. రాజన్ బాబంటే తొలుత గుర్తుకు వచ్చేవి అరకు లోయల్లో తీసిన బొండా గిరిజన మహిళల అగణిత ఛాయా చిత్రాలు. బాల్యంలో రంగులు వేయ డం, చిత్రాలను గీయడం పట్ల ఆసక్తిని కనబరిచిన రాజన్ బాబు, మంచి చిత్రకారుడు కావల్సి ఉండ గా, కుంచె నుండి కెమెరాకు మార డం యాదృచ్ఛికం. బాల్యం నుంచి చిత్రకళ పై మక్కువ ఉన్న రాజన్, 7వ తరగతి చదువు తున్నప్పుడు తన కజిన్ బహుకరించిన సాధారణ కొడాక్ 620 కెమెరాతో తీసిన చిత్రా లు పెక్కుమంది ప్రశంసలు అందు కొని రాజన్ లోని ఛాయాగ్రాహ కుడిని వెలికి తీసింది. హైదరా బాదులోని జేఎన్టీయూ ఫైన్ ఆర్ట్స్ కళాశాలలో కమర్షియల్ ఆర్ట్ (వ్యాపార చిత్రకళ) లో డిప్లొమా కోర్స్ లో చేరిన సమయంలో, రాజన్ బాబు ప్రఖ్యాత ఛాయాగ్రహ కుడు దివంగత రాజా త్రయంబక్ రాజా బహదూర్ ను కలవటం జరిగింది. రాజా త్రయంబక్ రాజా, రాజన్ బాబును కుంచె స్థానంలో కెమెరా పట్టుకోమన్న సలహా రాజన్ జీవితాన్ని మలుపు తిప్పింది. 5 సంవత్సరాల డిప్లొమా చేసి, కళాశాలలో డిస్టింక్షన్ లో ఉత్తీర్ణుడై, కళాశాల యాజమాన్యం మెప్పు పొంది అదే కళాశాలలో అధ్యాపకుడిగా చేరారు. తరువాత ఇక్రిశాట్ లో సైంటిఫిక్ ఫొటోగ్రాఫర్ గా పనిచేశారు. 1978 లో తన ఫొటో స్టుడియో స్థాపించి, రాజన్ స్కూల్ ఆఫ్ ఫోటోగ్రఫీ ప్రారంభించి ఎందరో విద్యార్థులను నిపుణులైన ఛాయా గ్రహకులుగా తీర్చిదిద్దారు. ఛాయాగ్రహణంలో రాజన్ తొక్కిన కొత్త పుంతలు తనకు దేశీయ, అంతర్జాతీయ గుర్తింపు తెచ్చింది. 1987లో నగ్న చిత్రాలపై ఛాయా చిత్ర కళాకృతులను సమర్పించి రాయల్ ఫోటోగ్రఫీ సొసైటీ ఫెలోషిప్ పొందారు. ఆంధ్రప్రదేశ్ స్టేట్ అకాడెమీ ఆఫ్ ఫోటోగ్రఫీ కార్యదర్శిగా ఉంటూ, భగవాన్ దాస్ తర్వాత లెన్స్ లైట్ అనే ఛాయా గ్రాహక పత్రికకు సంపాదకత్వం వహించారు. డిజిటల్ ఛాయా గ్రహణానికి ముందు ఛాయాచిత్రాలు డార్క్ రూం (చీకటి గది) లోనే స్థిర రూపం దాల్చేవి. నెగటివ్ లు వృద్ధి చేయ టానికి, స్థిరపరచడానికై రాజన్ తానే రూపొందించుకొన్న రసాయ నిక సూత్రం పై ద్రవణాలు కలిపి డెవలపర్ తయారు చేసి, నెగటివ్ లను స్థిరపరిచేవారు. ఈ విధానంలో...చిత్రంలో, నలుపు, తెలుపులను ప్రస్ఫుటంగా చూపే హైడ్రోక్వినాన్ లేకుండా కేవలం మెటల్ తోనే ఫిల్మ్ ను వృద్ధిపరచి, స్థిరపరచి, నలుపు తెలుపులో ఎన్నో కళాఖండాలు సృష్టించారు. ఇది రాజన్ ప్రతిభకు నిదర్శనం. ఫొటోషాప్ లాంటి సాఫ్ట్వేర్లు లేని సమయంలో కూడా రాజన్ అద్భుతాలు చేశారు. తన కళా నైపుణ్యం తో తన ఛాయా చిత్రాలను పలు మార్లు వన్ మాన్ షో లో ప్రదర్శిం చి, పలువురి ప్రశంసలందు కున్నారు. రాజన్ తీసిన నగ్న చిత్రా లలో రసికత ఉంటుంది కాని అసభ్యతకు చోటు ఉండదు. అందుకే అవి రసజ్ఞుల ప్రశంసలు పొందాయి. కొడాక్ 620 తో మొదలుపెట్టిన రాజన్, తన విద్యార్థులకు ఛాయా గ్రహణ పాఠా లలో భాగంగా బోధించ టానికై, చాలా కెమెరాలు సేకరించారు. వాటిలో ఛాయాచిత్ర కారులలో హోదాకు చిహ్నమైన ఝుంవశ్రీఎశ్రీఖుం-ఎవఎఱఅఎ-టశీఱఫ్ ఝుఎవఱీఱ కూడా ఉంది. ఫిల్మ్ కెమెరా"ాయిష్ట్రఱ గ్రావఖ్తుఱ" నుంచి, ఛాయాగ్రహణం డిజిటల్ దిశగా సాగిన పయనంలో రాజన్ ఝుఅశీఱ 400ఱ వాడే వాతు. ఛాయాగ్రహణ శాఖలలో ఒకటైన ఇండస్ట్రియల్ ఫోటోగ్రఫీలో కూడా రాజన్ తన సత్తా చూపారు. నగ్న చిత్రాలకు, అసభ్య చిత్రాలకు మధ్య ఒక గీత ఉంటుంది అనేవారు రాజన్ బాబు. ఛాయాగ్రహణం ఒక భాషైతే, అందు లోని వ్యాకరణమే జశీఎజుశీంఱ్ఱశీఱ, జశీశ్రీశీ, గాఱఝుఎవ, ఖీశీతీఎ, ాతీశీజూవతీ ఱజుఱజూశీంబతీవ, "ాఅస్త్రశ్రీవ ఖఱం ాఱప్రష్ట్ర అని వివరించే వారు. ఈ మెళకువ గ్రహించిన వాడు మంచి ఛాయా గ్రాహకు డవుతాడని రాజన్ అంటుండే వారు. పిక్టోరియల్ ఫొటోగ్రఫీలో తనదైన ముద్ర వేసిన రాజన్ బాబు 2011, ఆగష్టు 24 న తన 73వ ఏట, అనారోగ్యంతో, హైదరాబాదులో మరణించారు. రాష్ట్ర, జాతీయ అంతర్జాతీయ వేదికలపై ఫోటో ప్రదర్శనలు ఏర్పాటు చేసి, లెక్కకు మించిన అవార్డులు, బహుమతులు సొంతం చేసుకున్న రాజన్ బాబు ఫొటోగ్రఫీ కళా కారునిగా చిరకాలం గుర్తుండి పోతారు.

# వైణిక శిఖామణి చిట్టిబాబు

చిట్టి బాబు (అక్టోబరు 13, 1936 – ఫిబ్రవరి 9, 1996) ప్రసిద్ధ సంగీత కళాకారుడు. కర్ణాటక సంగీతంలో పేరెన్నిక గన్న ప్రముఖ వైణికులలో ఒకరు. సరస్వతి ముద్దు బిడ్డ యైన ఆయన వీణా పాణిగా గుర్తింపు పొంది వీణ చిట్టిబాబుగా పేరెన్నిక గాన్నారు. చల్లపల్లి చిట్టిబాబు 1936 అక్టోబరు 13 న కాకినాడలో సంగీతాభిమానుల ఇంటచల్లపల్లి రంగారావు, చల్లపల్లి సుందరమ్మలకు జన్మించారు. ఆయనకు హనుమానులు అని పేరు పెట్టుకుని, ముద్దుగా చిట్టిబాబు అని పిలిచేవారు. తరువాతి కాలంలో ముద్దుపేరే అసలు పేరయింది. 5 యేళ్ళ వయసులోనే వీణను వాయించడం మొదలుపెట్టిన అసమాన ప్రతిభాశాలి. కొన్ని సందర్భాలలో తండ్రి వాయించే తప్పుడు శృతులను సరిచేయటం చూసి, తండ్రి చిట్టిబాబును మరింత సాధన చేసేలా చేసారు. మొదటి ప్రదర్శన 12వ యేటనే ఇచ్చారు. మొదట్లో శ్రీ ఎయ్యుని అప్పలాచార్యులు, పండ్రవడ వద్ద శిష్యరికం చేసారు. తరువాత మహామహోపాధ్యాయ ఈమని శంకరశాస్త్రికి ముఖ్య శిష్యుడయ్యారు.ప్రముఖ వీణాకచేరీ విద్వాంసుడిగా చిట్టిబాబు సంగీత కళాజగతిలో సుస్థిరస్థానాన్ని పొందారు. ఆయన 'కోయిలా గీతావిన్యాసం' తప్పక పేర్కొన దగినది. ఆయన వీణా వాదన విన్యాస కళపై లఘుచిత్రం 'కళాకోయిలా'' కూడా మరువలేని సంగీత సృష్టి. కొన్ని చిత్రాలకు చిట్టిబాబు సంగీత దర్శకత్వం కూడా వహించడం విశేషం. ప్రముఖ నిష్ణాత సభ్యుల సంఘం – శ్రీ త్యాగబ్రహ్మ మహోత్సవ సభ, తిరువాయూర్ లో సభ్యత్వం, శ్రీ కంచి కామకోటి పీఠానికి ఆస్థాన విద్వాంసకత్వం, చిట్టిబాబు ప్రతిభకు నిదర్శనాలు. చిట్టిబాబును వారించిన అగణిత పురస్కారాల్లో భాగంగా, తిరుమల తిరుపతి దేవస్థానానికి ఆస్థాన విద్వాంసుడిగా, తమిళనాడు ప్రభుత్వం (1981–87) కలికి తురాయి, ఆంధ్ర విశ్వవిద్యాలయం వారి కళాప్రపూర్ణ (1984), సంగీత నాటక అకాడమీ పురస్కారం (1990) పొందారు. 1948లో చిట్టిబాబును సినిమాలలో నటింప చేయాలని, కుటుంబం మద్రాసుకు వలస పోయారు. లైలా మజ్నూ చిత్రంలో బాల నటుడిగా వేశం వేసారు కూడా. మరో చిత్రంలో చిన్న పాత్ర వేసారు. అయితే, చిట్టిబాబుకు సంగీతం మీదే మక్కువ ఎక్కువ. ఆ కారణం చేత, అలనాటి మేటి విద్వాంసులు ఈమని శంకర శాస్త్రి వద్ద సంగీత సాధన మొదలుపెట్టి, ఎన్నో మెళకువలు, పద్ధతులు, సూక్ష్మ భేదాలు నేర్చుకున్నారు. సినిమా కళాకారుడిగా, రచయితగా, సంగీత దర్శకుడిగా పని చేశారు. ఆ రోజుల్లోని అందరు యువ కళాకారుల లాగానే చిట్టిబాబు కూడా చాలా కష్టాలు ఎదుర్కోవలసి వచ్చింది. అయినా వీణా వాద్య పరిపూర్ణునిగా అవకాశాలను అందుపుచ్చు కున్నారు. 1948 నుండి 1962 వరకూ దక్షిణ భారత సినిమాలలో రికార్డింగ్ ఆర్టిస్ట్ గా పనిచేసారు. సాలూరి రాజేశ్వర రావు, పెండ్యాల నాగేశ్వర రావు, విశ్వనాథన్ – రామమూర్తిల జోడీతో పని చేసే అవకాశం కలిగింది. ఆ కాలంలో వచ్చిన అన్ని ప్రముఖ పాటలనూ సూపర్ హిట్ చేయటంలో చిట్టిబాబు వీణ పాత్ర ఎంతో ఉంది. చాలా కాలం సినిమాసంగీతం, శాస్త్రీయ సంగీతం రెంటిలోనూ ప్రతిభ చాటుకున్నారు.
తమిళ సినిమా కలై కోవిల్కి సౌండ్?ట్రాక్ అందించారు. ఈ సినిమా నాయకుడి పాత్ర కూడా వైణికునిదే, సినిమా అంతటా నేపథ్య సంగీతం చిట్టిబాబు అందించారు. ఈ సినిమా ఎందరి మన్నంలో పొందింది. తెలుగు సినిమా సంపూర్ణ రామాయణంకు టైటిల్ సౌండ్?ట్రాక్?గా రఘువంశ సుధాంబుధి అన్న కృతిని వీణాలాపన ద్వారా సమకూర్చారు. సింగీతం శ్రీనివాస రావు దర్శకత్వం వహించిన దిక్కట్ర పార్వతికి సంగీత దర్శకునిగా వ్యవహరించారు. 1979లో కన్నడ చిత్రం శ్రీ రాఘవేంద్ర మహిమెకి సంగీతం అందించారు. ఇది తరువాత తెలుగులోకి డబ్ అయింది. మైసూర్ మహారాజా వారిచే 1967లో ప్రదానం వైణిక శిఖామణి, తిరుమల తిరుపతి దేవస్థానం వారిచే సప్తగిరి సంగీత విద్వన్మణి కృష్ణగాన సభ, మద్రాసు వారిచే సంగీత చూడామణి, ఆంధ్ర విశ్వవిద్యాలయం వారిచే కళాప్రపూర్ణ – 1984లో , కేంద్ర సంగీత నాటక అకాడమీ ఆవార్డు, ఆస్థాన విద్వాంసుడు – కంచి కామకోటి పీఠం, కలైమామణి – తమిళనాడు ప్రభుత్వం, వైణిక సార్వభౌమ, వీణాగాన ప్రవీణ, గంధర్వ కళానిధి, వైణిక సమ్రాట్, వైణికరత్న, తంత్రీ విలాస్, కళారత్న మొదలైన బిరుదులు, అవార్డులు, పురస్కారాలు అందుకున్నారు.

# దేశభక్తులు నోరుమెదపరేం

భారతదేశానికి మళ్లించిన 104 మంది భారతీయ వలసదారులను అమెరికా సైనిక విమానంలో గొలుసులతో బంధించబడిన పరిస్థితిలో అమృత్సర్కు చేరుకున్న ఘటన భారతీయుల్లో తీవ్ర ఆగ్రహాన్ని, ఆవేదనకు, ఆందోళనకు దారి తీసింది. వివిధ రాష్ట్రాలకు చెందిన ఈ భారతీయ హిందూ యువకులు అక్కడ విద్యార్థులుగా, చిన్న చిన్న ఉపాధి అవకాశాల కోసం వెళ్లినవారే. వీరిని నేరస్థుల్లా నిర్బంధించి, అమెరికా సైనిక విమానంలో శృంఖలాలతో పంపడం అమెరికా నిర్దయత, ట్రంప్ నిర్భాగ్య పాలనకు నిదర్శనంగా మారింది. అయితే అతి ముఖ్యమైన ప్రశ్న ఏమిటంటే, భారతదేశ పరువు ప్రతిష్ఠ, పరపతి ప్రపంచ వేదికపై తక్కువ చేయబడుతున్నప్పుడు మోడీ ప్రభుత్వం ఎందుకు మౌనం పాటిస్తుంది? అమెరికాలోని భారతీయ వలసదారులపై ట్రంప్ ప్రభుత్వం తీసుకున్న కఠిన చర్యలు అవమానకరమైనవి. కానీ దీనికి ముందు అమెరికా సంస్థలు ఆ వలసదారుల శ్రమను, నైపుణ్యాన్ని వాడుకున్నాయి. అమెరికాలో చట్టబద్ధంగా కాకుండా నివసిస్తున్న భారతీయుల సంఖ్య 7.25 లక్షలకు పైగా ఉందని ప్యూ రీసెర్చ్ సెంటర్ అంచనా వేసింది. ఈ సంఖ్య మెక్సికన్లు, ఎల్సాల్వడోరియన్ల తరువాత మూడోస్థానంలో ఉంది. ట్రంప్ ప్రభుత్వం కఠినమైన వలస విధానాలను అనుసరించి భారతీయులను టార్గెట్ చేయడం మన దేశానికి పెద్ద అవమానం. మన దేశం ప్రపంచంలో అత్యధిక జనాభా కలిగిన దేశంగా, మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ప్రఖ్యాతి ఉంది. ఇంతటి దేశానికి చెందిన ప్రజలను శృంఖలాలతో అవమానించి పంపించడం భారత పరపతిని తక్కువ చేయడమే. అంతేకాదు, ప్రధాని మోడీ ట్రంప్కు అత్యంత సన్నిహితుడిగా గొప్పలు చెప్పుకుంటారు. పైగా ట్రంప్ విజయం కోసం అమెరికాలో భారతీయ ఓటర్లకు సూచనలు, సలహాలు ఇచ్చారు. తన వ్యక్తిగత గొప్ప కోసం ట్రంప్ను కౌగలించుకొని మీడియాకు ఫోజులిచ్చారు. పైగా ట్రంప్ను ఇండియాకు ఆహ్వానించి భారత్లో పేదరికం లేదు అని చాటడానికి మురికివాడలకు పరదాలు అడ్డంగా కట్టించారు. అయినా విదేశీ మీడియా మోడీ అగచాట్లు చూసి ముసిముసి నవ్వులు నవ్వుకుంటూ మోడీ ఏది ట్రంప్ కంటికి కనిపించకూడదు అనుకున్నారో దానిని తమ కెమెరాలలో బంధించి ప్రపంచానికి చాటింపు వేసింది. మోడీ పిచ్చిగాని భారతదేశ పేదరికం పరదాలు కడితే దాగుతుందా!. ఇప్పుడు భారతీయ వలసదారులపై ట్రంప్ తీసుకున్న దారుణ నిర్ణయంపై మోడీ ఏమీ మాట్లాడకపోవడం ఆశ్చర్యకరం. భారత దేశంలో ఉపాధి అవకాశాలు లేక యువత విదేశాలకు వలస వెళ్తున్నారు. ఈ సమస్యను స్థానికంగా పరిష్కరించాల్సిన మోడీ ప్రభుత్వం గత పదేళ్లుగా ఎలాంటి చర్యలు తీసుకోలేదు. దేశంలో ఉద్యోగ అవకాశాలు సృష్టించేందుకు దీర్ఘకాలిక ప్రణాళికలు అవసరం. కానీ దీని బదులు మోడీ ప్రభుతం ఆచరణలో కానరాని, ఆడంబర డంబాచారాల 'మేడ్ ఇన్ ఇండియా' వంటి మౌఖిక నినాదాలకు, ప్రచారాలకు, ఊకదంపుడు ఉపన్యాసాలకే పరిమితమైంది. ఈ ఘటనలో అత్యధికంగా హిందువులే ఉన్నారని తెలిసిన తర్వాత, మోడీ ప్రభుత్వ 'హిందుత్వ' సిద్ధాంతంపై అనేక ప్రశ్నలు తలెత్తాయి. హిందువుల సంక్షేమాన్ని కాంక్షిస్తున్నట్టు చెప్పుకునే మోడీ ప్రభుత్వం, ఇక్కడ హిందువుల హక్కులను రక్షించలేకపోయింది. ఈ ప్రభుత్వం నిజంగా హిందువుల కోసం పని చేస్తుందా? లేక అంబానీ, అదానీ వంటి బడా కార్పొరేట్ల కోసం మాత్రమే పనిచేస్తుందా? ఈ ఘటనకు సంబంధించి కొలంబియా ప్రభుత్వం ట్రంప్ ప్రభుత్వానికి తమ భూమిపై ఈ విమానం దిగేందుకు అనుమతి ఇవ్వలేమని స్పష్టం చేసింది. కానీ ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా, 1.4 బిలియన్ జనాభా కలిగిన భారత్ మాత్రం మౌనం పాటించింది? మోడీ ప్రభుత్వం ఎందుకు నిర్బంధిత భారతీయులను రక్షించేందుకు అమెరికా ప్రభుత్వాన్ని నిలదీయలేదు? ట్రంప్ ప్రభుత్వం భారతీయులను అవమానిస్తుంటే, మోడీ ప్రభుత్వం వాటిని నిరసించలేకపోతోంది. ఇది ప్రజలకు దేశభక్తి పట్ల నిజమైన అవగాహన కలిగించే అవకాశం. మోడీ హిందుత్వ ప్రభుత్వం కేవలం రాజకీయ లాభం కోసమే హిందువుల్ని ఉపయోగించుకుంటోంది. హిందువుల సంక్షేమం కోసం కాకుండా, కార్పొరేట్ల ప్రయోజనాల కోసమే పనిచేస్తోంది. భారత విద్యార్థులను, వలసదారులను ఊహాలోకాలనుంచి వాస్తవ ప్రపంచంలోకి తీసుకురావాల్సిన అవసరం ఉంది. అమెరికా ప్రభుత్వం భారతీయులను శృంఖలాలతో పంపించిన తీరును ప్రపంచమంతా చూసింది. మోడీ ప్రభుత్వం తన మౌనంతో ఈ అవమానాన్ని అంగీకరించింది.

# జగన్ 2.0 ఎలా ఉండబోతోంది....

విజయవాడ, ఫిబ్రవరి 8, వైఎస్ జగన్ జనవరి 11న లండన్ వెళ్లి ఫారిన్లో లాంగ్ బ్రేక్ తీసుకున్న తర్వాత యాక్టివ్ అయ్యేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇండియా వస్తూనే డైరెక్ట్ హైదరాబాద్ లేదంటే విజయవాడ కాదు.. బెంగళూరులో ల్యాండ్ అయ్యారు. యలహంక ప్యాలెస్ వెళ్లారు. తాజాగా అమరావతి వచ్చారు. సో ఇప్పుడు మ్యాటర్ జగన్ లండన్ టూర్ కాదు. తాడేపల్లి క్యాంప్ ఆఫీస్ లో విజయవాడ నగరపాలక సంస్థ వైసీపీ కార్పొరేటర్లతో పాటు ముఖ్య నేతలతో భేటీ నిర్వహించడం, అందులో చెప్పిన మాటల చుట్టూ ఇప్పుడు రాజకీయం గరంగరంగా మారింది.ఈసారి వచ్చే జగన్ 2.0 వేరుగా ఉంటుందన్నారు. కార్యకర్తల కోసం జగన్ ఏం చేస్తాడో చూపిస్తానన్నారు. గతంలో పార్టీ శ్రేణులకు ఎక్కువ ఇంపార్టెన్స్ ఇవ్వ లేకపోయానన్నారు. జగన్ 1.0లో కార్యకర్తలకు గొప్పగా చేయలేకపోయా. మొదటే ప్రజలే గుర్తొచ్చారు.. వారికోసమే తాపత్రయపడ్డానన్నారు. ఇప్పుడు కార్యకర్తల్ని చంద్రబాబు సర్కార్ పెడుతున్న ఇబ్బందులు చూస్తున్నానని, వారికి అండగా ఉంటానన్నారు. ఇప్పుడు వస్తున్న క్వశ్చన్ ఏంటంటే ఇన్నాళ్లూ కార్యకర్తల్ని ఎందుకు పట్టించుకోలేదు? విపక్షంలో ఉన్నప్పుడే గుర్తొచ్చారా అన్న పాయింట్స్ తెరపైకి వస్తున్నాయి. అంతే కాదు.. మాజీ సీఎం జగన్ మళ్లీ కలల్లో తేలిపోతున్నారా అన్నది కూడా చర్చనీయాంశమైంది. మనిషి మారలేదా అన్నది పొలిటికల్ సర్కిల్స్ లో చర్చ జరుగుతోంది. ఎందుకంటే ఏపీని వైసీపీ 30 ఏళ్ల పాటు పాలిస్తుందని, కథ మార్చేస్తామని అంటున్నారు.ఇప్పుడు జగన్ పార్టీ కార్యకర్తలకు ఇచ్చిన క్లియర్ కట్ సందేశం ఏంటంటే.. కేసులకు భయపడొద్దు, జైల్లో పెట్టినా తగ్గొద్దు.. రెట్టించిన ఉత్సాహంతో పార్టీకోసం పని చేయాలంటున్నారు. నిజానికి ఇదే కార్యకర్తల కోసం తన తొలి టర్మ్ పాలనలో ఏమీ చేయలేదని జగన్ ఒప్పుకున్నా.. మనస్ఫూర్తిగా చెప్పలేని విషయాలు చాలానే ఉన్నాయన్న టాక్ వినిపిస్తోంది. నిజానికి పవర్ లో ఉన్నప్పుడు తాడేపల్లి ప్యాలెస్ లోకి ఎవరినీ పెద్దగా అనుమతించలేకపోయారు.నిజానికి ఏ లీడరైనా గెలవాలంటే ముఖ్య కారణం గ్రౌండ్ లెవెల్లో పని చేసే కార్యకర్తలే. కానీ వైసీపీలో మాత్రం గత ఐదేళ్లు పూర్తిగా రివర్స్. రావాలి జగన్.. మమ్మల్ని కలవాలి జగన్ అంటూ ఒక దశలో కార్యకర్తలు తాడేపల్లి ప్యాలెస్ ముందు నినాదాలు కూడా చేశారు. వైసీపీ ఓడిన తర్వాత కూడా వెళ్లి కలుద్దామన్న వారికి చుక్కెదురు తప్పలేదు. ఇంకా చెప్పాలంటే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక.. తాడేపల్లి ప్యాలెస్ ముందున్న రోడ్లలో ఆంక్షలు తొలగిపోయి సామాన్య జనం రాకపోకలకు వీలు కల్పించారు. గతంలో ఫోటోలు, గుర్తింపు కార్డులు చూపించిన తర్వాతే జనాన్ని రోడ్డుపైకి పోలీసులు అనుమతించే వారు. అదీ పరిస్థితి. నిజానికి జగన్ అసెంబ్లీకి వెళ్లడం లేదు. అక్కడ ప్రజా సమస్యలను ప్రస్తావించడం లేదు. కావాల్సినంత నెంబర్ లేకపోయినా ప్రతిపక్ష హోదా కావాలంటున్నారు. ప్రస్తుతం 11 సీట్లే వైసీపీకి ఉన్నాయి.ఇలాగే చేస్తే ఆ 11 మందిలో కూడా ఉండేదెవరో.. ఊడేదెవరో అన్న డౌట్లు పెరుగుతున్నాయి. ఎందుకంటే సభలో విపక్షం ఉండాలి. అప్పుడే ప్రజా సమస్యలపై చర్చ జరుగుతుంది. కానీ తాను మీడియా ముందే అధికార పక్షాన్ని నిలదీస్తానని జగన్ పట్టుబట్టుక్కూర్చున్నారు. లేటెస్ట్ గా సభలో సీఎం మాట్లాడినంత టైం ఇస్తారా అని క్వశ్చన్ చేస్తున్నారు జగన్. సభలో ఎదురెదురుగా కూర్చుని ఫైటింగ్ చేసుకోవాల్సిన పని లేదని కొత్త ఫార్ములా వినిపిస్తున్నారు. జగన్ 2.0 అంటే ఉన్న 11 సీట్లు కూడా ఖతమే అని టీడీపీ నేతలు కౌంటర్లు వేస్తున్నారుప్రతిపక్షంలో ఉంటే కేసులు మీద పడుతాయి.. అధికారంలోకి వస్తే పోతాయి ఇదే ఫార్ములాతో మాజీ సీఎం జగన్ ఉంటున్నారు. వైనాట్ 175 అన్నారు. తీరా 11కు పరిమితం అయ్యారు. దారి కనిపించడం లేదు. అందుకే కార్యకర్తల రాగం అందుకున్నారా అన్న డౌట్లు పెరుగుతున్నాయి. మరోవైపు జగన్ ప్రతిపక్షంలోకి షిఫ్ట్ అయ్యాక.. మాటి మాటికి బెంగళూర్ టూర్ పెట్టుకుంటున్నారు. అక్కడ ఏం చేస్తున్నారో తెలియదు. ఎవరెవరితో భేటీలు జరుపుతున్నారో తెలియదు. అంతా సీక్రెట్. ఒకప్పుడు చంద్రబాబు, పవన్ మాటి మాటికి పక్క రాష్ట్రాలకు వెళ్తున్నారంటూ విమర్శలు చేసిన జగన్.. ఇప్పుడు అదే రూట్ లో వెళ్తున్నారు. యలహంక ప్యాలెస్లో మకాం వేస్తున్నారు. దీనిపైనా అధికార కూటమి పార్టీ నుంచి విమర్శలు ఎదుర్కోవాల్సి వస్తోంది.ఐదేళ్ల అధికారంలో ఉన్నప్పుడు జరిగిన పనులు, అక్రమాలపై వరుసగా కేసులు నమోదవుతున్నాయి. కూటమి ప్రభుత్వం విచారణలకు ఆదేశిస్తోంది. లేటెస్ట్గా లిక్కర్ కేసులో అక్రమాలు వెలుగులోకి తెచ్చేందుకు విజయవాడ సీపీ రాజశేఖర్బాబు నేతృత్వంలో సిట్ ఏర్పాటు చేశారు. 2019 అక్టోబరు నుంచి 2024 మార్చి వరకూ మద్యం విధానం ముసుగులో ఏం జరిగింది. ఎవరెవరు ఎంత నొక్కారన్న విషయాలపై సిట్ తేల్చబోతోంది. ఇదే కేసుపై గతేడాది సెప్టెంబర్ 23న ఏపీ సీఐడీ కేసు నమోదు చేసింది. నాటి ప్రభుత్వ పెద్దలకు సన్నిహితులు, బినామీలకు నిర్దేశిత కమీషన్లు చెల్లించిన మద్యం సరఫరా కంపెనీలకే అత్యధిక శాతం కొనుగోలు ఆర్డర్లు ఇచ్చారన్న ఆరోపణలు ఉన్నాయి. సో దీనిపై పాలకు పాలు నీళ్లకు నీళ్ల తేల్చేయబోతున్నారు. దీనిపైనా జగన్ గరం గరం అవుతున్నారు. మద్యం లింకులకు తమ పార్టీ వాళ్లకు ఏం సంబంధం అంటున్నారు.ఇప్పటికే వైసీపీలో చాలా మందికి కేసుల భయం పట్టుకుంది. నందిగం సురేశ్, కుక్కల విద్యాసాగర్, బోరుగడ్డ అనిల్ లాంటి వారు జైలుకెళ్లారు. సజ్జల విచారణ ఎదుర్కొన్నారు. కేసులు.. కోర్టులు విచారణలంటూ తిరుగుతున్నారు. ఇంకొందరైతే రాష్ట్రం వదిలేసి తమ సొంత పనులు చూసుకునేందుకు వెళ్లిపోతున్నారంటున్నారు. సిచ్యువేషన్ ఇలాగే ఉంటే పార్టీ సంగతేంటన్న ప్రశ్నలూ వస్తున్నాయి. మరోవైపు గత ప్రభుత్వ హయాంలో ఎంతమందిపై అక్రమ కేసులు పెట్టారో గుర్తు చేసుకోవాలని మంత్రి లోకేష్ కౌంటర్ ఇచ్చారు.నాయకుడు ఒకటి చెప్పారంటే దాన్ని కచ్చితంగా ఫాలో అయి అందరికీ ఆదర్శంగా ఉండాలి. కానీ జగన్ విషయంలో అలా జరగడం లేదు. ప్రభుత్వాన్ని నిలదీస్తానంటున్న మాజీ సీఎం అసెంబ్లీకి మాత్రం వెళ్లడానికి ఇష్టం చూపడం లేదు. భారత రాజ్యాంగంలో ఆర్టికల్ 190 ప్రకారం 60 రోజుల పాటు ఒక ఎమ్మెల్యే సభ అనుమతి లేకుండా అన్ని సమావేశాలకు గైర్హాజరైతే, సభ అతని స్థానాన్ని ఖాళీగా ప్రకటించవచ్చని చెబుతోంది. అయితే 60 రోజుల వ్యవధిని లెక్కించడంలో, సభను ప్రోరోగ్ చేసిన లేదా వరుసగా నాలుగు రోజుల కంటే ఎక్కువ కాలం వాయిదా వేసిన కాలానికి లెక్కలోకి తీసుకోవద్దన్న నిబంధన ఉంది. సో వేటు పడకుండా

# అమరావతిలో అమ్మేవారు ఏరి

గుంటూరు, ఫిబ్రవరి 8, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాజకీయంగా అనుభవమున్న నేత. ఆర్థికంగా స్థిరపడిన లీడర్. ఆయన ప్రస్తుతం కీర్తి కోసం ప్రయత్నిస్తున్నారు. హైదరాబాద్ లో ఐటీని అభివృద్ధి చేయడం, హైటెక్ సిటీని ఏర్పాటు చేయడంతో పాటు పలు ప్రతిష్టాత్మకమైన సంస్థలను తేవడానికి చంద్రబాబు కారణమని ఎవరైనా ఒప్పుకోక తప్పదు. అదే ఆయనకు ప్రజల్లో ఒకరకమైన ఇమేజ్ తెచ్చిపెట్టింది. చంద్రబాబు పై ప్రజల్లో భరోసా ఏర్పడింది. హైదరాబాద్ నగరం లా మార్చాలన్న తాపత్రయమే ఇప్పుడు కూడా అమరావతి విషయంలో కనపడుతుంది. అయితే హైదరాబాద్ కు, అమరావతికి మధ్య చాలా తేడా ఉందన్న కామెంట్స్ వినపడుతున్నాయి. . అమరావతి ప్రాంతంలో రైతులు ఎవరూ తమ భూములను విక్రయించేందుకు సిద్ధంగా లేరన్నది వాస్తవం. ఎందుకంటే మూడు పంటలు పండే భూములు కావడంతో వారు అప్పటికే జీవితంలో స్థిరపడ్డారు. ఇక్కడి నుంచి ప్రతి రైతు కుటుంబం నుంచి ఒకరు విదేశాల్లో ఉంటున్నారు. ఆర్థికంగా వారికి ఎలాంటి ఇబ్బందులు లేవు. పైగా భూములపై వారికి మక్కువ ఎక్కువ. తాతల నుంచి తమకు సంక్రమించిన భూమిని కోట్ల రూపాయలు వచ్చినా విక్రయించేందుకు సిద్ధంగా లేకపోవడం వల్లనే క్రయవిక్రయాలు జరగడం లేదు. రాష్ట్రమొత్తంగా ఫిబ్రవరి ఒకటో తేదీ నుంచి భూముల విలువల ధరలను పెంచిన ప్రభుత్వం అమరావతి ప్రాంతంలో వారికి మాత్రం మినహాయింపు ఇచ్చింది. అయితే ఇక్కడ క్రయ విక్రయాలు జరగకపోవడానికి రైతులు తమ భూములను విక్రయించడానికి సిద్ధంగా లేకపోవడమే. తాము అమ్మి వచ్చిన డబ్బును భద్రపర్చుకోవాలన్నా లేక బ్యాంకుల్లో జమ చేయాలన్నా వారు ఇష్టపడటం లేదు. తమ తర్వాత తరాల వారికి వారసత్వంగా ఇవ్వాలన్న ఏకైక కోరిక వారిని అమ్మకుండా నిరోధిస్తుందని చెబుతున్నారు. అమరావతిలో భూములను కొనుగోలు చేసేందుకు అనేక మంది రియల్టర్లు ప్రయత్నిస్తున్నప్పటికీ ఎక్కువ మంది నిరాశతోనే వెనుదిరిగి వెళుతున్నారని చెబుతున్నారు. ఇందుకు ప్రధాన కారణం రైతులు భూముల విక్రయానికి అనాసక్తి కనపర్చడమేనని చెబుతున్నారు. రైతులు తమ భూములను అమ్మకుండా అలాగే ఉంచితే ఈ ప్రాంతం ఎలా అభివృద్ధి అవుతుందన్న ప్రశ్న కూడా సహజంగా తలెత్తుంది... కొత్త నగరం ఆవిర్భవించాలంటే పాత వాసనలు పోవాల్సిందే. కొత్త నీరు రావాలంటే పాత నీరు పోయిన మాదిరిగానే అక్కడ రూపు రేఖలు మారాల్సి ఉంటుంది. కానీ చంద్రబాబు ప్రయత్నాలకు రైతుల నుంచి పెద్దగా సహకారం అందడం లేదు. అయితే ఇది అమరావతి ప్రాంత రైతుల తప్పు కాదన్న వాదనల్లో కూడా నిజముంది. వారు అంత సులువుగా భూములను విక్రయించేందుకు, డబ్బులకు ఆశపడి అమ్మేందుకు ముందుకు రారు. అందుకే అమరావతి ప్రాంతంలో ఇటీవల కాలంలో రిజిస్ట్రేషన్లు కూడా లేవని చెబుతున్నారు. ఒకసారి అమ్ముడు పోయిన భూములు మాత్రమే తిరిగి అమ్ముడవుతున్నాయి తప్పించి కొత్తగా అమ్మేవారు ఇక్కడ లేకపోవడంతో ప్రభుత్వం కూడా ఏం చేయాలో అర్థం కావడం లేదంటున్నారు. ఎత ధర పలికినా రైతుల అనాసక్తి కనపరుస్తుండటంతో భూముల క్రయవిక్రయాలు తగ్గాయని అంటున్నారు. మరి చంద్రబాబు ఈ సమస్యను ఎలా పరిష్కరిస్తారో చూడాలి.

# మంత్రి సుభాష్ కు డేంజర్ బెల్స్

విజయవాడ, ఫిబ్రవరి 8, ఆంధ్రప్రదేశ్‌లో సాధారణ ఎన్నికలు పూర్తయ్యి ఫలితాలు వెలువడ్డాక అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో ఒకటే టాపిక్ నడిచింది.. అదృష్టం ఆయనదే అంటూ కేవలం పొలిటికల్ సర్కిల్స్‌లో మాత్రమే కాదు అన్ని వర్గాల్లోనూ ఈ మాట వినిపించింది. ఇక కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక మంత్రివర్గ ఏర్పాటులో మంత్రులు పేర్ల జాబితాలో అనూహ్యంగా ఆయనపేరు రావడం అదృష్టం అంటే మాములు అదృష్టం కాదు. మొత్తం మీద నక్కతోక తొక్కాడురా... అంటూ అన్ని వర్గాల ప్రజలు తెగ చర్చించుకున్నారు.

పార్టీలోకి వచ్చి నెలరోజులు గడవకుండానే ఎమ్మెల్యే టిక్కెట్టు దక్కించుకుని, ఆపై ఎమ్మెల్యేగా గెలిచి, ఏకంగా మంత్రి పదవినే కొట్టేశారంటూ వస్తోన్న న్యూస్ నెట్టింట తెగ చక్కర్లు కొట్టాయి. ఎప్పటి నుంచో పార్టీలో సీనియర్లుగా ఉన్నవారికి సైతం దక్కని అవకాశం దక్కిన ఆయనే రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్. అందుకే సుభాష్‌కు మంత్రి పదవి దక్కడం చాలా మందికి మింగుడుపడని అంశంగా మారింది. ఇదిలా ఉంటే సుభాష్‌పై పలు ఆరోపణలు ఇటీవల కాలంలో వెల్లువెత్తుతున్నాయి. పార్టీ సభ్యత్వాలు, పట్టభద్రుల ఓటు నమోదు విషయంలో స్వయంగా చంద్రబాబు నుంచే అక్షింతలు పడటం తెలిసిందే. ఇప్పుడు అనుచరుల తీరు మంత్రి సుభాష్‌కు తలనొప్పిగా మారుతోంది. శెట్టిబలిజ సామాజిక వర్గానికి చెందిన మంత్రి వాసంశెట్టి సుభాష్ స్వస్థలం అమలాపురం. ఆయన టీడీపీలోకి రాకముందు వైసీపీలో ఉన్నారు. ఆయన సామాజిక వర్గానికి చెందిన కొందరు యువకులు మంత్రి పేరు చెప్పుకుని దందాలు చేస్తున్నారు. పి.గన్నవరం మండల పరిధిలో ఇటీవల ఇసుక తవ్వకాలకు సంబందించి ఓ వివాదంలో ఇదే జరిగింది. తాము మంత్రి సుభాష్ మనుషులమని ఏం చేసుకుంటారో చేసుకోండని డైరెక్ట్‌గా తహసీల్దార్‌నే బెదిరించారట. అసలు విషయం ఏంటంటే... పి.గన్నవరంలో గోదావరి చెంతన ఇసుక తవ్వుతున్న జేసీబీని తహసీల్దార్ పల్లవి సీజ్ చేయించారు. వెంటనే అక్కడకు చేరుకున్న కొందరు యువకులు వారిపై విరుచుకుపడ్డారు. మంత్రి మనుషులమని దుర్భాషలాడారని అక్కడి అధికారులు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. అంబాజీపేటకు చెందిన ఓదళిత యువకుడిని సుభాష్ అనుచరులమని కొందరు అమలాపురంలో చావబాదారు.. దీనిపై మాజీ ఎంపీ జీవీ హర్షకుమార్ సైతం ఆగ్రహం వ్యక్తం చేసి సుభాష్ నీ ప్రవర్తన మార్చుకోవాలంటూ హెచ్చరించారు. ఇలా అనేక ఘటనలో మంత్రి సుభాష్ పేరుతో ముడిపడి ఉండడం ప్రజల్లో చులకన అవుతున్నారనే విమర్శలు ఉన్నాయి. కార్మిక శాఖ మంత్రి సుభాష్ ప్రాతినిధ్యం వహిస్తున్న రామచంద్రపురం నియోజకవర్గంలోనూ అనుచరుల వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రచారం జరుగుతోంది.. ఓ భూమిని కబ్జా విషయంలో సుభాష్ అనుచరులు కీలకంగా ఉన్నారన్నది ఓ కుటుంబం తీవ్రంగా ఆరోపించింది. ఉద్యోగాలు ఇప్పిస్తామని వసూళ్లపర్వం మొదలుపెట్టినట్లు మంత్రి ముఖ్య అనుచరుడిపై ఆరోపణలు వెల్లువెత్తాయి. పలు నియోజకవర్గాల్లో ఇసుక రీచ్‌లకు సంబందించి మంత్రి సుభాష్ అనుచరులు దందా చేస్తున్నారని పలువురు ఎమ్మెల్యేలు కూడా అధిష్టానానికి ఫిర్యాదు చేయించినట్లు సమాచారం.

వీటన్నింటికి తోడు శాఖాపరంగా కూడా సుభాష్‌పై చంద్రబాబు సానుకూలంగా లేరని చెబుతున్నారు. మంత్రిమండలి సమావేశంలో విడుదల చేసిన ర్యాంకుల్లో ఆయన ఆఖరి స్థానంలో ఉండటం దీనికి నిదర్శనం అంటున్నారు. ఇలా ఇంటా బయట తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్నారు సుభాష్

# ఆ ముగ్గురిలో ఎవరికి...
# ఉత్తరాంధ్ర పీఠంపై ఆశలు

విశాఖపట్టణం, ఫిబ్రవరి 8, వైసీపీ సభ్యత్వానికి, ఎంపీ పదవికి రాజీనామా చేశారు విజయసాయిరెడ్డి. దీంతో ఫ్యాన్ పార్టీలో ఆయన శకం ముగిసింది. ఆయన రాజీనామాతో ఉత్తరాంధ్ర నేతలు సంబరాలు చేసుకున్నారు. స్థానికేతర నాయకుడ్ని తమ నెత్తిన రుద్దుతున్నారంటూ కొందరు గుర్రుగా ఉన్నారు. సాయిరెడ్డి వెళ్లిపోవడంతో నేతలు రిలీఫ్‌గా ఫీలవుతున్నారు. ఈసారి ఉత్తరాంధ్ర కో–ఆర్డినేటర్ పదవి తమ ప్రాంతం వారికి దక్కుతుందనే ఆలోచనలో ఉన్నారు విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల నేతలు.ఈ పదవికి ఉత్తరాంధ్ర నుంచి ముగ్గురు నేతలు పోటీపడుతున్నారట. తొలుత ఈ పదవి వైవీ సుబ్బారెడ్డి అప్పగించాలని ప్లాన్ చేసిందట వైసీపీ హైకమాండ్. కాకపోతే ఉత్తరాంధ్ర నేతల నుంచి తీవ్ర అభ్యంతరం వ్యక్తమైనట్టు సమాచారం. వైవీ హయాంలో కేవలం రెండు సీట్లకు పార్టీ పరిమితమైందని, ఆయనకు ఇస్తే కేడర్ చెదిరిపోయే ప్రమాదముందని నేతలు అధిష్టానం వద్ద ప్రస్తావించారట. ఆ పదవికి ఉత్తరాంధ్ర నేతలను నియమించాలనే ఆలోచన చేస్తోంది.ఉత్తరాంధ్ర రీజినల్ కో–ఆర్డినేటర్ పదవికి ముగ్గురు నేతలు రేసులో ఉన్నట్లు తెలుస్తోంది. వారంతా మాజీ మంత్రులే కావడం గమనార్హం. ఒకరు ధర్మాన ప్రసాదరావు, మరొకరు బొత్స సత్యనారాయణ, ఇంకొకరు గుడివాడ అమర్నాథ్. తొలుత ఈ పదవిని ధర్మాన ప్రసాదరావు లేదా కృష్ణదాస్‌కు ఇవ్వాలని భావించిందట. తర్వాత ఏమైందోగానీ వెనక్కి తగ్గిందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

ఓటమి తర్వాత ప్రసాదరావు పార్టీలో యాక్టివ్‌గా లేరు. కేడర్‌ను పలకరించిన పాపాన పోలేదు. జగన్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశాలకు, ఆందోళన కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు. ఒకవేళ ఆ పదవి ఇచ్చినా న్యాయం చేస్తారన్న నమ్మకం నేతల్లో కనిపించలేదు.మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ పేరు వెలుగులోకి వచ్చింది. తొలుత ఆయనను ఆ పదవి ఇవ్వాలని భావించినా, ఎందుకోగానీ ఆ పార్టీ వెనక్కి తగ్గిందని సమాచారం. కేవలం ప్రత్యర్థులపై విమర్శలు తప్పితే.. నేతలు, కేడర్‌తో ఆయనకు అంతగా సంబంధాలు లేవన్నది వైసీపీ అంతర్గత రిపోర్టులో తేలిందట. దీంతో ఆయన్ని పక్కన పెట్టేసినట్టు తెలుస్తోంది.ఇక మూడో వ్యక్తి మాజీ మంత్రి, మండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ రేసులో ఉన్నట్లు వార్తలొస్తున్నాయి. ఈ పదవి ఆయనకు దక్కే అవకాశమున్నట్లు తెలుస్తోంది. మొన్నటి ఎన్నికల్లో ఓటమి తర్వాత స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆ తర్వాత మండలిలో అడుగుపెట్టడం, ప్రతిపక్ష నేతగా కేబినెట్ ర్యాంకు సొంతం చేసుకున్నారు. ఆ తరహా హోదా వైసీపీలో కేవలం బొత్సకు మాత్రమే ఉంది.

బొత్స సామాజిక వర్గం విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లో బలంగా ఉంది. నేతలను సమన్వయం చేసి కలిసి పని చేసిన నేతగా ముద్ర ఉంది. ఆయనకు ధీటైన నేత లేకపోవడంతో కలిసి రావడం ఖాయమని అంటున్నారు. రేపో మాపో ఉత్తర్వులు రావచ్చన్నది బొత్స మద్దతుదారుల మాట. మరి హైకమాండ్ బొత్సకు ప్రయార్టీ ఇస్తుందా?ఎలాగూ ప్రతిపక్ష నేతగా ఉండడంతో మరొకరికి ఆ పదవి ఇవ్వాలనే ఆలోచనలో ఉందా? ఇలాంటి ప్రశ్నలు ఉత్తరాంధ్ర నేతలను వెంటాడుతున్నాయి. కాకపోతే కడప ఎంపీ అవినాష్ రెడ్డికి ఇచ్చినా ఆశ్చర్యపోనకర్లేదని అంటున్నారు. గడిచిన పదేళ్లు ఉత్తరాంధ్ర కో–ఆర్డినేటర్ పదవిని దగ్గరవాళ్లుకు మాత్రమే ఇచ్చారు జగన్. ఇప్పుడు అవినాష్ రెడ్డికి ఇచ్చినా ఆశ్యర్యపోనకర్లేదని అంటున్నారు. మొత్తానికి ఈ గాసిప్స్‌కు తెరపడాలంటే కొద్దిరోజులు వెయిట్ చేయక తప్పదు మరీ

# టీడీపీలో జగన్ పై చర్చోపచర్చలు

కాకినాడ, ఫిబ్రవరి 8, సీపీ అధినేత వైఎస్ జగన్ ను తక్కువగా అంచనా వేయడం ఎంత మాత్రం తగదని టీడీపీ సీనియర్ నేతలు సూచిస్తున్నారు. జగన్ మీద కేవలం విమర్శలు చేస్తే సరిపోదని తాము చేసిన అభివృద్ధి పనులతో పాటు సంక్షేమ పథకాలను అమలు చేయాలని కూడా చెబుతున్నారు. జగన్ అండర్ ఎస్టిమేట్ వేస్తే రాజకీయంగా ఇబ్బందులు తప్పవని కూడా హెచ్చరిస్తున్నారు. ఈ విషయం చంద్రబాబుకు కూడా తెలియంది కాదు. జగన్ ను సాదాసీదాగా వదిలేసే నేత మాత్రం కాదు. జగన్ అన్ని రకాలుగా బలంగానే ఉన్నారు. గత ఎన్నికల్లో మూడు పార్టీలు కలిసినా నలభై శాతం ఓట్లు వైసీపీకి వచ్చాయంటే ఎంత స్ట్రాంగ్ గా నియోజకవర్గాల్లో పాతుకు పోయారో వేరే చెప్పాల్సిన పనిలేదు.నిజానికి జగన్ బలం లీడర్లు కాదు. క్యాడర్. ఓటు బ్యాంకు. జగన్ కు ఇప్పటికీ తనకంటూ ఒక ప్రత్యేక మైన ఓటు బ్యాంకును క్రియేట్ చేసుకున్నారు. 2014 నుంచి ఆ ఓటు బ్యాంకు చెక్కు చెదరడం లేదు. పైగా పెరగడమే తప్పించి తగ్గడం అనేది జరగదన్నది కూటమి నేతలకు తెలియంది కాదు. నియోజకవర్గాల్లో బలమైన క్యాడర్ ఉండటంతో పాటు నేతలు కూడా ఉన్నారు. ద్వితీయ శ్రేణి నేతలు కూడా బలవంతులైన వారు న్నారు. సామాజికవర్గం పరంగానూ, ఆర్థికంగానూ బలమైన నేతలుండటం ఫ్యాన్ పార్టీకి ప్లస్ పాయింట్ అని చెప్పాలి. అంతే తప్ప అలా గాలికి వచ్చి ఇలా వెళ్లిపోయే నేత కాదన్నది చంద్రబాబుకు కూడా తెలుసు. అందుకే జగన్ విషయంలో ఆచితూచి వ్యవహరించాలి.. తమ పార్టీలకు చెందిన ఓటు బ్యాంకు ప్రతి ఎన్నికల్లో మారుతుంటుంది తప్పించి జగన్ ది స్ట్రాంగ్ అయిన ఓటు బ్యాంకు. రాజశేఖర్ రెడ్డి ఏర్పరచిని ఓటు బ్యాంకును కొల్లగొట్టడమంటే అంత ఈజీ కాదన్న విషయం అందరికీ తెలుసు. అదే సమయంలో బేస్ లెవెల్లో కరుడు కట్టిన కార్యకర్తల బలం కూడా అదనం కావడంతో పాటు జగన్ ఆర్థికంగా బలవంతుడు కావడంతో ఏ ఎన్నికల్లోనైనా ఎదుర్కొనడం అంత సులువు కాదు. అందులోనూ ఒంటరిగా పోటీ చేసి గెలుపొందడం సాధ్యం కాదన్నది ఇటు చంద్రబాబుకు, అటు పవన్ కల్యాణ్ కు తెలియంది కాదు. జగన్ అధికారంలోకి రానివ్వకుండా అడ్డుకోవడానికి కూటమి ని కంటిన్యూ చేయడం తప్ప మరోదారి వారికి లేదు. అందుకే జగన్ విషయంలో ఏ మాత్రం నిర్లక్ష్యం వహించకూడదని సీనియర్ నేతలు పదే పదే చెబుతున్నారు. జగన్ కు ఉన్న ఇమేజ్ ను కూడా తగ్గించాలనుకోవడం వృధా ప్రయాసే అవుతుందని, అందువల్ల మొన్నటి ఎన్నికల్లో పోలయిన ఓట్లు పక్కకు పోకుండా చూసుకోవడం, కూటమి పార్టీ క్యాడర్ ను కలసికట్టుగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవడం వంటివి చేయాల్సి ఉంటుందన్నది ఎక్కువ మంది అభిప్రాయంగా వినిపిస్తుంది. అందుకే జగన్ పై చేసే వ్యతిరేక ప్రచారంతో పాటు ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి మరింతగా తీసుకెళ్లాలని సీనియర్ నేతలు స్పష్టంగా చెబుతున్నారు. సోషల్ మీడియా ను కూడా మరింత బలోపేతం చేయలేకపోతే అభాసు పాలు కాకతప్పదన్న హెచ్చరికలు వినిపిస్తున్నాయి. అందుకే వరసగా గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలపై సిట్ లను ఈ ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందన్న విశ్లేషణలు వెలువడుతున్నాయి.

# వైసీపీ నుంచి మరో ఐదుగురు జంప్

విజయవాడ, ఫిబ్రవరి 8,వైసీపీకి షాక్ తప్పదా? ఆ పార్టీ నుంచి పెద్ద ఎత్తున నేతలు బయటకు వెళ్లనున్నారా? అన్నింటికీ మించి ఓ ఐదుగురు ఎమ్మెల్యేలు ఒకేసారి జంప్ చేయనున్నారా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. జరుగుతున్న పరిణామాలు కూడా అలానే ఉన్నాయి. ఈ ఎన్నికల్లో వైసీపీకి దారుణ పరాజయం ఎదురయింది. కనీసం ప్రతిపక్ష హోదా కూడా దక్కలేదు. వై నాట్ 175 అన్న నినాదంతో బరిలో దిగిన ఆ పార్టీకి దక్కింది కేవలం 11 స్థానాలే. ఓ ఐదు ఆరు జిల్లాల్లో అయితే కనీసం ఖాతా కూడా తెరవలేదు. అదే సమయంలో గెలిచిన 11 మందిలో జగన్మోహన్ రెడ్డి ఒకరు. పుంగనూరు నుంచి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, తంబళ్లపల్లె నుంచి ఆయన సోదరుడు ద్వారకానాథ్ రెడ్డి గెలిచారు. అలాగే మంత్రాలయం నుంచి బాలనాగిరెడ్డి, దర్శి నుంచి బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి గెలుపు పొందిన వారిలో ఉన్నారు. అయితే మిగతా ఆరుగురు మాత్రం రిజర్వుడ్ నియోజకవర్గాల నుంచి గెలిచిన వారే. అయితే అందులో ఐదుగురు వైసీపీకి గుడ్ బై చెబుతారని ప్రచారం నడుస్తోంది. దీనికి కారణం లేకపోలేదు.ప్రస్తుతం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శాసనసభను బహిష్కరించింది. కేవలం ఎన్నికల ఫలితాలు వచ్చిన తరువాత ఎమ్మెల్యేలుగా ప్రమాణస్వీకారం చేసేందుకే సభకు హాజరైంది. అక్కడ నుంచి వివిధ కారణాలు చెబుతూ శాసనసభ సమావేశాలకు హాజరు కావడం లేదు. అదే సమయంలో శాసనమండలిలో మాత్రం వైసిపి ఎమ్మెల్సీలు పాల్గొంటున్నారు. వైసిపి పక్ష నేత బొత్స సత్యనారాయణ నేతృత్వంలో కూటమి ప్రభుత్వంపై గళం ఎత్తుతున్నారు. కానీ ఆ ఛాన్స్ ఎమ్మెల్యేలకు లేకపోవడంతో వారిలో ఒక రకమైన అసంతృప్తి కనిపిస్తోంది. పైగా కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలు కూడా ఉన్నారు. శాసనసభకు హాజరై ప్రజా సమస్యల పరిష్కారంలో తమ వంతు పాత్ర పోషించాలనుకుంటున్నారు కొంతమంది వైసీపీ ఎమ్మెల్యేలు. కానీ అధినేత రాజకీయ కారణాలు చెబుతూ అడ్డుకోవడంతో వారిలో ఒక రకమైన అసంతృప్తి ఉంది.మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి గత కొద్దిరోజులుగా వైసీపీ కార్యకలాపాలకు దూరంగా ఉంటున్నట్లు ప్రచారం నడుస్తోంది. ఇటీవల కర్నూలు జిల్లా వైసీపీ సమావేశానికి కూడా ఆయన హాజరు కాలేదు. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి నేతృత్వంలో జిల్లా స్థాయి సమావేశం నిర్వహించిన ముఖం చాటేసినట్లు తెలుస్తోంది. పైగా ఆయన కూటమి ప్రభుత్వంపై సాఫ్ట్ కార్నర్ తో ఉన్నట్లు సమాచారం. ఇంకోవైపు విశాఖ జిల్లాకు చెందిన వైసీపీ ఎమ్మెల్యే ఒకరు కూటమి పార్టీల నేతలతో సఖ్యతగా ఉంటున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే ఓ అయిదుగురు వైసీపీ ఎమ్మెల్యేలు ఒకేసారి టిడిపిలోకి ఫిరాయించేందుకు సిద్ధంగా ఉన్నట్లు సమాచారం.అయితే కూటమిపటిష్టమైన స్థితిలో ఉంది. 164 అసెంబ్లీ సీట్లతో అంతులేని మెజారిటీతో ఉంది. తెలుగుదేశం పార్టీ 135 సీట్లతో తిరుగులేని ఆధిపత్యంతో ఉంది. అటువంటిది విపక్ష వైసిపి ఎమ్మెల్యేలు వస్తే తీసుకుంటుందా అన్న ప్రశ్న వినిపిస్తోంది. 2014లో టిడిపిలోకి 23 మంది వైసీపీ ఎమ్మెల్యేలు ఫిరాయించారు. అందులో కొందరు మంత్రి పదవులు దక్కించుకున్నారు. అయితే టిడిపికి అదో మాయని మచ్చగా మిగిలింది. 2019లో వైసీపీ అధికారంలోకి వచ్చింది. ఆ పార్టీలోకి సైతం ఓ నలుగురు టిడిపి ఎమ్మెల్యేలు ఫిరాయించారు. అది కూడా వైసీపీకి ప్రతికూల ప్రభావం చూపించింది. ఇటువంటి అనుభవాల దృష్ట్యా చంద్రబాబు ఇప్పుడు ఈ ఐదుగురు వైసీపీ ఎమ్మెల్యేలు వస్తామంటే తీసుకుంటారా? ఆ పరిస్థితి ఉందా? అంటే మాత్రం సమాధానం దొరకడం లేదు. అయితే రాజకీయ వ్యూహంలో భాగంగా వైసీపీకి వారి గుడ్ బై చెప్పవచ్చు కానీ.. న్యూట్రల్ గా ఉంటూ వైసీపీ అధినేతను ఇబ్బంది పెట్టవచ్చు. చూడాలి మరి ఏం జరుగుతుందో?

# భారత్ మాలలోకి.. బెజవాడ బైపాస్

విజయవాడ, ఫిబ్రవరి 8,విజయవాడ వాసుల దశాబ్దాల కల సాకారం కాబోతోంది. ట్రాఫిక్ వల్ల ఎన్నో ఏళ్లుగా పడుతున్న నరకయాతన నుంచి విముక్తి లభించనుంది. ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న విజయవాడ పశ్చిమ బైపాస్ దాదాపు పూర్తి కావొచ్చింది. ఈ రోడ్డును ప్రజలకు అందుబాటులోకి తెచ్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది.కోల్‌కత్తా– చెన్నై ఎన్‌హెచ్ 16 జాతీయ రహదారి నిత్యం రద్దీగా ఉంటుంది. ముఖ్యంగా విజయవాడలో మరీ ఎక్కువ. ఈ పరిస్థితి చెక్ పెట్టాలని ప్రభుత్వం చర్యలు చేపట్టింది. దీంట్లో భాగంగా.. జాతీయ రహదారిపై రద్దీని తగ్గించడానికి బైపాస్ రోడ్డును నిర్మించాలని సంకల్పించింది. దీని ద్వారా విజయవాడ నగరంలోకి వెళ్లకుండానే హైదరాబాద్, విశాఖపట్నం, చెన్నై వెళ్లేలా నిర్మాణం చేపట్టారు.అమరావతికి కనెక్టివిటీ పెంచడం కోసం 20017లో అప్పటిలో ప్రభుత్వం పక్కా ప్రణాళిక రూపొందించింది. గన్నవరం సమీపంలోని చిన్న అవుటుపల్లి నుంచి.. మంగళగిరి సమీపంలోని కాజా టోల్‌గేట్ వరకు బైపాస్ రోడ్డు నిర్మాణాన్ని ప్రతిపాదించింది. 47 కిలోమీటర్ల మేర దీన్ని నిర్మించాలని ప్లాన్ చేశారు. దీనికోసం భూసేకరణ చేసి.. ఆరు వరుసల నిర్మాణానికి సంబంధించి డీపీఆర్ సిద్ధం చేసి.. అప్పటి కేంద్ర ప్రభుత్వానికి పంపింది.కేంద్రం ఈ ప్రాజెక్టును భారత్ మాలలో చేర్చి.. నిర్మాణ బాధ్యతలను జాతీయ రహదారుల విభాగానికి అప్పగించింది. దీన్ని పలు ప్యాకేజీలుగా విభజించి నిర్మాణ పనులు చేపట్టారు. చిన్నఅవుటుపల్లి నుంచి గొల్లపూడి వరకు ప్యాకేజీ 3గా ప్రకటించి.. నిర్మాణ బాధ్యతలను మేఘా సంస్థకు అప్పగించారు. గొల్లపూడి నుంచి కాజా టోల్‌గేట్ వరకు ప్యాకేజీ 4గా విభజించి.. నవయుగ, ఆదానీ గ్రూప్ సంస్థలకు నిర్మాణ బాధ్యతలు ఇచ్చారు.

2021లో నిర్మాణ సంస్థలు పనులు ప్రారంభించి.. శరవేగంగా చేశాయి. చిన్నఅవుటుపల్లి నుంచి గొల్లపూడి మార్గంలో దాదాపు 95 శాతం పనులు పూర్తయ్యాయి. విజయవాడ పశ్చిమ బైపాస్ రోడ్డు పనులను రూ.11,048 కోట్లతో చేపట్టారు. తాజాగా నిర్మించే రోడ్డు నిర్మాణంలో ప్రమాదాలకు తావు లేకుండా భద్రతా చర్యలు తీసుకున్నారు. ఈ బైపాస్ నిర్మాణంతో.. విజయవాడ శివారు ప్రాంతాలు వేగంగా అభివృద్ధి చెందున్నాయి. గతంలో విజయవాడ నుంచి నున్న వైపు వెళ్లేందుకు సరైన రోడ్డు మార్గాం లేదు. దీంతో ఆవైపు ప్రాంతాలు అభివృద్ధికి నోచుకోలేదు. ఇప్పుడు ఈ బైపాస్ నిర్మాణంతో.. ఆ ప్రాంత రూపురేఖలు మారిపోయాయి.ఈ రోడ్డును అత్యాధునిక సాంకేతికతను ఉపయోగించి నిర్మించారు. 100 కిలోమీటర్ల వేగంతో వెళ్లేలా దీన్ని నిర్మించారు. పరిమిత వేగం దాటితే గుర్తించేలా.. స్పీడ్ గన్స్, సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. అటు సోలార్ సిస్టమ్ లైటింగ్ ఏర్పాటు చేశారు. రోడ్డు మొత్తం వీటిని అమర్చారు. ఎక్కడా చీకటి ఉండకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. ఇక ప్రమాదాలు జరగకుండా.. అవసరమైన ప్రతిచోటా సైన్ బోర్డులు ఏర్పాటు చేశారు. స్పీడ్ తగ్గించాల్సిన ప్రాంతాల్లో ఇండికేషన్స్ పెట్టారు.పశ్చిమ బైపాస్ నిర్మాణంతో.. దీనివెంట రియల్ ఎస్టేట్ వెంచర్లు వెలిశాయి. రియల్ ఎస్టేట్ వ్యాపారులు, పారిశ్రామికవేత్తలు భూములు కొనుగోలు చేయడంతో.. ధరలు బాగా పెరిగాయని అక్కడి ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. పొలాల ధరలు కూడా పెరిగాయని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఎకరాకు రూ.2 కోట్లు ఉండగా.. ఈ రోడ్డు నిర్మాణంతో ప్రస్తుతం రూ.6 నుంచి 7 కోట్లు ఉందని స్థానికులు చెబుతున్నారు. రోడ్డు మొత్తం పూర్తయితే.. ఈ ప్రాంతం ఇంకా అభివృద్ధి చెందుతుందని భావిస్తున్నారు.

## బస్సు బోల్తాప్రయాణికులకు గాయాలు

పిడుగురాళ్లపల్నాడు పిడుగురాళ్ల మండలం జానపాడు గ్రామం శివారులో రోడ్డు ప్రమాదం జరిగింది. హైదరాబాద్ నుంచి పిడుగురాళ్ల వైపు వస్తున్న ప్రైవేట్ ట్రావెల్స్ అదుపుతప్పి బోల్తా పడింది. బస్సులో 40 మంది ప్రయాణికులు ఉన్నారు. ఈ ఘటనలో పలువురికి స్వల్ప గాయాలయ్యాయి. ఎలాంటి ప్రాణ నష్టం లేకపోవడంతో స్థానికులు ఊపిరిపీల్చుకున్నారు.

## ప్రభుత్వ పాఠశాల లో స్కూల్ బ్యాగులు పంపిణీ

**సికింద్రాబాద్ ప్రజాబలం ప్రతినిధి:**విర్ధుస ఫౌండేషన్ అధ్వర్యంలో బేగంపేట్ లోని పాటిగడ్డ ప్రభుత్వ పాఠశాల లో అమీర్పేట డివిజన్ కార్పొరేటర్ కేతినేని సరళ గారి సహకారముతో 500 విద్యార్థులకి స్కూల్ బ్యాగులు పంపిణీ చేయడం జెరిగింది ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ సిహెచ్ ప్రభాకర్ డివిజన్ అధ్యక్షులు ఎం.మహేష్ కుమార్ ,టి.వెంకటేష్ యాదవ్,లోహిత్ తదితరులు పాల్గొనడం జెరిగింది

## అభరణాల షాపును ప్రారంభించిన నటి మీనాక్షి


తిరుపతి నగరంలో ఓ జువెలరీ షాపును సినీ నటి మీనాక్షి చౌదరి ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గోయాజ్ జువెలరీ షాప్ తో నాకు చాలా దగ్గర అనుబంధం ఉందని అత్యాధునికమైన వివిధ రకాల డిజైన్లతో నూతనంగా తిరుపతిలో బ్రాంచ్ ప్రారంభించడం సంతోషంగా ఉందని తెలియజేశారు. తిరుపతి అంటేనే ఆ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు ఉంటాయని అన్నారు. సెల్ఫీలు దిగడానికి అభిమానులు ఎగబడ్డారు. అనంతరం అభిమానుల కోసం స్టేజిపై స్టెప్పులు వేశారు.

## నిండా ముంచిన నకిలీ విత్తనాలు

**నల్గొండ ప్రజాబలం ప్రతినిధి:**సూర్యాపేట జిల్లాలో నకిలీ వరి విత్తనాలు కొని సాగుచేసిన రైతులు నిలువునా మోసపోయారు. వరి నాట్లు వేసిన రెండు నెలలోపే వరి కంకులు బయటికి వస్తున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు, ప్రభుత్వం తమకు న్యాయం చేయాలని అన్నదాతలు కన్నీటి పర్యంతమయ్యారు. సూర్యాపేట జిల్లా పరిధిలోని చివ్వెంల, పెన్ పహాడ్, సూర్యాపేట, మోతే మాండలాల్లో పెద్ద ఎత్తున రైతులు మోసపోయారు. గ్రామాల్లో తిరిగి దిగుబడి ఎక్కువగా వస్తుందని, నకిలీ వరి విత్తనాలను రైతులకు ప్రైవేట్ కంపెనీల ఏజెంట్లు అంట కట్టినట్లు రైతులు వాపోతున్నారు.

# దీన జన బాంధవుడు బాబా ఆమ్టే -నేడు ఆయన వర్ధంతి

## దీన జన బాంధవుడు బాబా ఆమ్టే



అతని అసలు పేరు మురళీధర్ దేవదాస్ ఆమ్టే. ప్రముఖ సంఘసేవకుడిగా ప్రసిద్ధిగాంచిన బాబా ఆమ్టే ముఖ్యంగా కుష్టు రోగుల పాలిట దేవుడిగా మారినాడు.

డిసెంబర్ 26, 1914లో మహారాష్ట్రలోని వార్ధా జిల్లా హింగన్‌ఘాట్‌లో ఒక ఉన్నత దేశస్థ బ్రాహ్మణ జాగిర్దార్ కుటుంబంలో జన్మించాడు. అతని అసలు పేరు మురళీధర్ దేవదాస్ అమ్టే కాగా చిన్నతనంలోనే అతన్ని బాబా అని పిలిచేవారు. బాబా అనేది ఎవరో ప్రధానం చేసిన బిరుదు కాదు అది తల్లిదండ్రులు పెట్టిన ముద్దుపేరు. న్యాయశాస్త్రంలో శిక్షణ పొందిన తరువాత వార్ధాలో న్యాయ అభ్యాసం ప్రారంభించాడు. అదే సమయంలో భారత జాతీయోద్యమ పోరాటం జరుగుతుండేది. క్విట్ ఇండియా ఉద్యమ సమయంలో అరెస్ట్ కాబడిన జాతీయ నేతల తరఫున కోర్టులలో వాదించేవాడు. క్రమక్రమంగా మహాత్మా గాంధీ వైపు ఆకర్షితుడైనాడు. గాంధీజీతో పాటు కొంత కాలం సేవాగ్రం ఆశ్రమంలో గడిపినాడు. ఆ తరువాత జీవితాంతం వరకు గాంధీజీ సిద్ధాంతాలకే కట్టుబడినాడు. వేషధారణలో కూడా గాంధీజీ వలె ఖద్దరు దుస్తులనే వాడేవాడు. గాంధీజీ వలె జీవితాంతం అణగారిన వర్గాల కృషికై పాటుపడ్డాడు.సమాజంలోని రుగ్మతలు, పేదల దీన స్థితికి చలించే ఆయన తన జీవితాన్ని కుష్టు రోగుల సేవలకు, వారి పునరావాసానికి కృషి చేశారు. పర్యావర్ణ పరిరక్షణకూ, అడవులు పెంపకానికి ఆయన కృషి చేశారు.

కుష్టురోగుల సేవలకై చంద్రాపూర్ జిల్లాలో ఆనంద్‌వన్ ఆశ్రమాన్ని స్థాపించి అతను కూడా వారితోపాటే అక్కడే జీవితాన్ని గడిపి 2008, ఫిబ్రవరి 9న తన ఆశ్రమంలోనే మృతి చెందిన మహనీయుడు. ఉన్నత కుటుంబంలో జన్మించి భోగభాగ్యాలను వదిలి అణగారిన వర్గాల మేలు కొరకై జీవితాంతం కృషిసల్పిన అతని కృషి మరవలేనిది.బాబా ఆమ్టే సేవలకు గుర్తింపుగా అనేక అంతర్జాతీయ, జాతీయ అవార్డులు వచ్చాయి. రామన్ మెగసేసే అవార్డు, జాతీయ పద్మ అవార్డులు ఆయనను వరించాయి.

# ప్రపంచాన్ని కుదిపేస్తున్న డీప్ సీక్

డీప్ సీక్ మార్కెట్ లోకి రావడంతోనే సంచలనం రేపింది. వస్తూనే అమెరికా స్టాక్ మార్కెట్ ను గడగడలాడించింది. దీంతో యూఎస్ టెక్ స్టాక్ లను భారీగా అమ్ముకోవాల్సి వచ్చింది. డీప్ సీక్ దెబ్బకు ఎన్విడియా, ఒరాకిల్ తో సహా అనేక మంది బిలియనీర్లు భారీ నష్టాల భారిన పడ్డారు. ఒక రకంగా చెప్పాలంటే చైనా కు చెందిన డీప్ సీక్ ఏఐని చూసి అమెరికా కూడా భయపడింది. చైనాకు చెందిన లియాంగ్ వెన్ ఫెంగ్ అనే వ్యాపారవేత్త ఏఐ కంపెనీ డీప్ సీక్ ఏర్పాటు చేశారు. చైనా తక్కువ ఖర్చుతో డీప్ సీక్ ఏఐని తయారు చేసి ఉచితంగా అందించింది. దీంతో ప్రపంచంలోని టాప్ టెక్ కంపెనీల స్టాక్ పతనమయ్యాయి. ఇంతటి సంచలనం రేపిన డీప్ సీక్ ఏఐ వాడకాన్ని పలు దేశాలు నిషేధించాయి. చైనా తీసుకువచ్చిన డీప్ సీక్ ఏఐ ప్రపంచ వ్యాప్తంగా ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ పరిశ్రమను కుదిపేసింది. చాట్ జీటీపీకి ప్రధాన ప్రత్యామ్నాయంగా తెరపైకి వచ్చింది. కానీ కొద్ది రోజుల్లోనే ఈ చైనీస్ స్టార్టప్ అనేక నియంత్రణ సంస్థల నుంచి వ్యతిరేకతను ఎదుర్కొంది. మన దేశంలో ఆర్థిక మంత్రిత్వ శాఖ తన ఉద్యోగులను డీప్ సీక్ వాడవద్దని హెచ్చరించింది. దీని వల్ల సమాచార గోప్యతకు ప్రమాదం ఏర్పడవచ్చని హెచ్చరించింది. ఈ టూల్ వినియోగించడం వల్ల డేటా లీక్ అవుతుందని భావిస్తోంది. మనతో మరికొన్ని దేశాలు కూడా డీప్ సీక్ ఏఐని నిషేధిస్తూ చర్యలు తీసుకున్నాయి. దానిపై పూర్తిస్థాయిలో లేదా ప్రభుత్వ వినియోగ నిషేధం ఉన్న దేశాలు వివరాలు ఇలా ఉన్నాయి.అమెరికాకు ధీటుగా చైనాను నిలిపేందుకే కొత్త చాట్ బాట్ రూపొందించినట్టు చెప్పాడు. డీప్ సీక్ ఉత్పాదక ఏఐ మోడల్ రిలీజ్ వల్ల అమెరికాలోని టెక్ స్టాక్ లలో భారీ అమ్మకాలు జరిగాయి. ప్రముఖ చిప్ కంపెనీ అయిన ఎన్విడియా దాదాపు 600 బిలియన్లు నష్టపోయింది. ఒరాకిల్ చైరమ్ లారీ ఎల్లిసన్ కు 27.6 డాలర్లు, ఎన్విడియా సీఈవో జెన్సన్ హువాంగ్ కు 20.8 బిలియన్ డాలర్ల నష్టం కలిగిందిఇప్పటికే చైనా ఏఐపై అనేక విమర్శలు వచ్చాయి. దాని వల్ల దేశ భద్రతకు ప్రమాదం కలుగుతుందంటూ పలు దేశాలు నిషేధం విధించాయి. ఇప్పుడు మరో కొత్త విషయం ప్రపంచాన్ని షాక్ కు గురి చేస్తోంది. డీప్ సీక్ ఏఐని వాడుకుని హ్యాకర్లు అనేక దారుణాలకు పాల్పడే అవకాశం ఉందని చెబుతున్నారు. తాజా చెక్ పాయింట్ నివేదికలో ఈ విషయాన్ని వెల్లడించారు. డీప్ సీక్ తన కొత్త ఆర్ఐ ఏఐ మోడల్ ను ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేసింది. దీన్ని అనేక మంది యూజర్లు ఇన్ స్టాల్ చేసుకున్నారు. డీప్ సీక్ ఏఐ సేవలను ప్రశంసించారు. ఇదే సమయంలో హ్యాకర్ల కన్ను డీప్ సీక్ ఏఐపై పడింది. వారు దాని సేవలను పూర్తిగా దుర్వినియోగం చేసే అవకాశం ఉందని సమాచారం. ఎందుకంటే హ్యాకర్ కమ్యూనిటీ ప్రస్తుతం డీప్ సీక్, క్వెన్ ద్వారా హానికరమైన కంటెంట్ ను డెవలప్ చేయడానికి ఏఐ సాధనాలను ఉపయోగిస్తున్నారు.ఏఐ టెక్నాలజీ కారణంగా అన్ని రంగాలలో పనులు మరింత సులభమయ్యాయి. ఏ సమస్యకైనా చిటికెలో పరిష్కారం చూపుతున్నాయి. దీనితో అనేక కంపెనీలు ఏఐ సేవలపై ఆధారపడుతున్నాయి. మనుషులకంటే వేగంగా, తప్పులు లేకుండా సమస్యలను పరిష్కరించడం దీని ప్రత్యేకత. అయితే కొత్త ఏఐ మోడళ్లపై అప్రమత్తంగా ఉండాలని భద్రతా నిపుణులు చెబుతున్నారు. చెక్ పాయింట్ సాఫ్ట్ వేర్ టెక్నాలజీస్ లిమిటెడ్ విడుదల చేసే వార్షిక నివేదికను చెక్ పాయింట్ నివేదిక అంటారు. సైబర్ సెక్యూరిటీకి సంబంధించిన అనేక విషయాలను దీనిలో ఉంటాయి. డీప్సీక్ ఏఐ మోడల్ని డీప్సీక్ ఆర్1 అని పిలుస్తున్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, క్వాంటిటేటివ్ ఫైనాన్స్లో స్పెషలైజేషన్ చేసిన ఇంజినీర్, ఎంటర్‌ప్రెన్యూర్ లియాంగ్ వెన్ఫెంగ్ 2023లో ఈ డీప్సీక్ని స్థాపించారు. డీప్సీక్ సృష్టించడానికి ముందు, ఆయన ఆర్థిక డేటాను విశ్లేషించడానికి ఏఐని ఉపయోగించే హెడ్జ్ ఫండ్కు నాయకత్వం వహించారు.ఇప్పుడు లియాంగ్ బృందంలో అగ్రశ్రేణి చైనా విశ్వవిద్యాలయాలకు చెందిన గ్రాడ్యుయేట్లు ఉన్నారు. ఈ కంపెనీ ఓపెన్సోర్స్ ఏఐ మోడల్ని డెవలప్ చేసింది. వాటిని ప్రపంచవ్యాప్తంగా ఉన్న డెవలపర్స్కి ఇచ్చింది. వారు తమ టెక్నాలజీని మెరుగుపరుచుకునేందుకు డీప్సీక్ ఆర్ని వాడుకుంటున్నారు.డీప్సీక్ సంచలనంగా మారడంతో దానిని ఇప్పుడు ఓపెన్ఏఐకి చెందిన చాట్జీపీటీతో పాటు ఇతర ఏఐ మోడల్స్తో పోల్చుతున్నారు. ప్రాంప్ట్కి సమాధానం ఇచ్చే ముందు రీజనింగ్ కూడా ఇస్తుండటం.. ఇతర మోడల్స్కి డీప్సీక్ ఆర్1కి మధ్య ఉన్న ప్రధాన వ్యత్యాసం. సక్సెస్ఫుల్ ఓపెన్ఏఐ టెక్నాలజీతో ఇది సమానంగా పనిచేస్తుందని సంస్థ చెబుతోంది.ఇక్కడ అసలు విషయం ఏంటంటే.. మోస్ట్ సక్సెస్ఫుల్ ఏఐ మోడల్స్ని రన్ చేసేందుకు సంస్థలు బిలియన్ డాలర్లు ఖర్చు చేస్తుంటే, వాటిల్లో సగం కూడా ఖర్చు చేయకుండానే ఏఐ మోడల్ని తీసుకొచ్చింది డీప్సీక్.అంతేకాదు, ప్రత్యర్థి మోడల్స్తో పోల్చితే తన ఆర్ఐ.. మాథ్స్, జీకే, క్వశ్చన్ అండ్ ఆన్సర్ పర్ఫార్మెన్స్లో చాలా బెటర్ అని డీప్సీక్ చెబుతోంది.ప్రపంచ వ్యాప్తంగా సైబర్ దాడులలో 44 శాతం పెరుగుదల నమోదైందని తాజా నివేదికలో తెలిసింది.పంచంలోనే డీప్ సీక్ ఏఐని నిషేధించిన మొదటి దేశం ఇటలీ. గత నెలలోనే ఈ మేరకు చర్యలు తీసుకుంది. దేశంలోని యాప్ స్టోర్ల నుంచి యాప్ ను తొలగించింది. ఆ స్టార్టప్ యూజర్ డేటాను ఎలా నిర్వహిస్తారనే దానిపై ఇటలీ గోప్యతా వాచ్ డాగ్, ఇటాలియన్ డేటా ప్రొటెక్షన్ అథారిటీ (డీపీఏ) సమాచారం కోరిన తర్వాత ఈ నిషేధం అమల్లోకి వచ్చిందితైవాన్ తన ప్రైవేటు పౌరులను డీప్ సీక్ ఏఐ చాట్ బాట్ ను ఉపయోగించకుండా ఇంకా నిషేధం విధించలేదు. కానీ దాని నిబంధనలు చాలా కఠినంగా ఉన్నాయి. ఆ దేశ ప్రభుత్వ రంగ సంస్థల్లో మాత్రం చైనీస్ ఏఐపై నిషేధం ఉంది. తైవాన్, చైనా మధ్య చాలా కాలంగా వివాదం కొనసాగుతోంది. తైవాన్ తమ భూభాగమని చైనా వాదిస్తోంది. డీప్ సీక్ ఏఐ వల్ల తమ రహస్య సమాచారానికి ప్రమాదం కలుగుతుందని తైవాన్ భావిస్తోంది.చైనా డీప్ సీక్ ఏఐపై ఆస్ట్రేలియా ప్రభుత్వం కూడా నిషేధం విధించింది. ప్రభుత్వ ఉద్యోగులు డీప్ సీక్ ఏఐ చాట్ బాట్ ను ఉపయోగించకూడదని ఆదేశాలు జారీ చేసింది. దాని వల్ల తమ దేశ భద్రతకు ప్రమాదం కలుగుతుందని భయపడుతోంది.

అయితే వ్యక్తిగతంగా పౌరులకు మాత్రం నిషేధం లేదు. అయితే చైనా చాట్ బాట్ తో జాగ్రత్తగా ఉండాలని వారిని హెచ్చరించింది.

# భారత్ మాలలోకి.. బెజవాడ బైపాస్

విజయవాడ, ఫిబ్రవరి 8, విజయవాడ వాసుల దశాబ్దాల కల సాకారం కాబోతోంది. ట్రాఫిక్ వల్ల ఎన్నో ఏళ్లుగా పడుతున్న నరకయాతన నుంచి విముక్తి లభించనుంది. ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న విజయవాడ పశ్చిమ బైపాస్ దాదాపు పూర్తి కావొచ్చింది. ఈ రోడ్డును ప్రజలకు అందుబాటులోకి తెచ్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది.కోల్‌కత్తా- చెన్నై ఎన్‌హెచ్ 16 జాతీయ రహదారి నిత్యం రద్దీగా ఉంటుంది. ముఖ్యంగా విజయవాడలో మరీ ఎక్కువ. ఈ పరిస్థితి చెక్ పెట్టాలని ప్రభుత్వం చర్యలు చేపట్టింది. దీంట్లో భాగంగా.. జాతీయ రహదారిపై రద్దీని తగ్గించడానికి బైపాస్ రోడ్డును నిర్మించాలని సంకల్పించింది. దీని ద్వారా విజయవాడ నగరంలోకి వెళ్లకుండానే హైదరాబాద్, విశాఖపట్నం, చెన్నై వెళ్లేలా నిర్మాణం చేపట్టారు.అమరావతికి కనెక్టివిటీ పెంచడం కోసం 20017లో అప్పటిలో ప్రభుత్వం పక్కా ప్రణాళిక రూపొందించింది. గన్నవరం సమీపంలోని చిన్న అవుటుపల్లి నుంచి.. మంగళగిరి సమీపంలోని కాజా టోల్‌గేట్ వరకు బైపాస్ రోడ్డు నిర్మాణాన్ని ప్రతిపాదించింది. 47 కిలోమీటర్ల మేర దీన్ని నిర్మించాలని ప్లాన్ చేశారు. దీనికోసం భూసేకరణ చేసి.. ఆరు వరుసల నిర్మాణానికి సంబంధించి డీపీఆర్ సిద్ధం చేసి.. అప్పటి కేంద్ర ప్రభుత్వానికి పంపింది.కేంద్రం ఈ ప్రాజెక్టును భారత్ మాలలో చేర్చి.. నిర్మాణ బాధ్యతలను జాతీయ రహదారుల విభాగానికి అప్పగించింది. దీన్ని పలు ప్యాకేజీలుగా విభజించి నిర్మాణ పనులు చేపట్టారు. చిన్నఅవుటుపల్లి నుంచి గొల్లపూడి వరకు ప్యాకేజీ 3గా ప్రకటించి.. నిర్మాణ బాధ్యతలను మేఘా సంస్థకు అప్పగించారు. గొల్లపూడి నుంచి కాజా టోల్‌గేట్ వరకు ప్యాకేజీ 4గా విభజించి.. నవయుగ, ఆదానీ గ్రూప్ సంస్థలకు నిర్మాణ బాధ్యతలు ఇచ్చారు.

2021లో నిర్మాణ సంస్థలు పనులు ప్రారంభించి.. శరవేగంగా చేశాయి. చిన్నఅవుటుపల్లి నుంచి గొల్లపూడి మార్గంలో దాదాపు 95 శాతం పనులు పూర్తయ్యాయి. విజయవాడ పశ్చిమ బైపాస్ రోడ్డు పనులను రూ.11,048 కోట్లతో చేపట్టారు. తాజాగా నిర్మించే రోడ్డు నిర్మాణంలో ప్రమాదాలకు తావు లేకుండా భద్రతా చర్యలు తీసుకున్నారు. ఈ బైపాస్ నిర్మాణంతో.. విజయవాడ శివారు ప్రాంతాలు వేగంగా అభివృద్ధి చెందున్నాయి. గతంలో విజయవాడ నుంచి నున్న వైపు వెళ్లేందుకు సరైన రోడ్డు మార్గాం లేదు. దీంతో ఆవైపు ప్రాంతాలు అభివృద్ధికి నోచుకోలేదు. ఇప్పుడు ఈ బైపాస్ నిర్మాణంతో.. ఆ ప్రాంత రూపురేఖలు మారిపోయాయి.ఈ రోడ్డును అత్యాధునిక సాంకేతికతను ఉపయోగించి నిర్మించారు. 100 కిలోమీటర్ల వేగంతో వెళ్లేలా దీన్ని నిర్మించారు. పరిమిత వేగం దాటితే గుర్తించేలా.. స్పీడ్ గన్స్, సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. అటు సోలార్ సిస్టమ్ లైటింగ్ ఏర్పాటు చేశారు. రోడ్డు మొత్తం వీటిని అమర్చారు. ఎక్కడా చీకటి ఉండకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. ఇక ప్రమాదాలు జరగకుండా.. అవసరమైన ప్రతిచోటా సైన్ బోర్డులు ఏర్పాటు చేశారు. స్పీడ్ తగ్గించాల్సిన ప్రాంతాల్లో ఇండికేషన్స్ పెట్టారు.పశ్చిమ బైపాస్ నిర్మాణంతో.. దీనివెంట రియల్ ఎస్టేట్ వెంచర్లు వెలిశాయి. రియల్ ఎస్టేట్ వ్యాపారులు, పారిశ్రామికవేత్తలు భూములు కొనుగోలు చేయడంతో.. ధరలు బాగా పెరిగాయని అక్కడి ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. పొలాల ధరలు కూడా పెరిగాయని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఎకరాకు రూ.2 కోట్లు ఉండగా.. ఈ రోడ్డు నిర్మాణంతో ప్రస్తుతం రూ.6 నుంచి 7 కోట్లు ఉందని స్థానికులు చెబుతున్నారు. రోడ్డు మొత్తం పూర్తయితే.. ఈ ప్రాంతం ఇంకా అభివృద్ధి చెందుతుందని భావిస్తున్నారు.

# చైనా ఛాంగే మిషన్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8, చంద్రునిపై అన్వేషణకు సంబంధించి చైనా మరింత ముందుకు దూసుకెళుతోంది. ముఖ్యంగా చంద్రుడి దక్షిణ ధ్రువంపై నీటి నిల్వల కోసం స్మార్ట్ రోబోటిక్ 'ఫ్లయర్ డిటెక్టర్'ను పంపేందుకు ఏర్పాట్లు పూర్తి చేస్తోంది. ఈ విషయాన్ని సౌత్ చైనా మార్నింగ్ పోస్ట్ తన కథనంలో వెల్లడించింది. భవిష్యత్తులో చంద్రునిపై శాస్త్రీయ పరిశోధనలు, మానవ స్థావరాల ఏర్పాటు కోసం చైనా ఇప్పటికే అనేక మిషన్లను ప్రణాళికాబద్ధంగా అమలు చేస్తోంది.చైనా 2026లో చేపట్టనున్న ఛాంగే-7 మిషన్‌లో భాగంగా ఈ ఫ్లయింగ్ రోబో డిటెక్టర్‌ను చంద్రునిపైకి పంపనుంది. దీనితో పాటు ఒక ఆర్బిటర్, ల్యాండర్, రోవర్ కూడా ఈ మిషన్‌లో ఉండనున్నాయి. చంద్రుడి దక్షిణ ధ్రువంపై గడ్డకట్టిన మంచు (ఫ్రోజెన్ వాటర్) ఉన్న ప్రాంతాలను కనుగొనడం, ఆ నీటి ప్రయాణ మార్గాలను విశ్లేషించడం ఈ మిషన్ ప్రధాన లక్ష్యం.ఈ మిషన్ ద్వారా చంద్రునిపై నీరు ఉన్న ప్రదేశాలను ఖచ్చితంగా గుర్తిస్తే, భూమి నుంచి నీటిని అక్కడికి తరలించాల్సిన అవసరం తగ్గిపోతుంది. దీని వల్ల వ్యయ భారం గణనీయంగా తగ్గుతుందని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. అంతేకాదు, భవిష్యత్తులో చంద్రునిపై మానవ నివాసాల ఏర్పాటుకు ఇది కీలక ముందడుగు కానుంది. అంతర్జాతీయంగా చంద్ర, అంగారక అన్వేషణల్లో చైనా అత్యంత శక్తివంతమైన పోటీదారుగా ఎదుగుతున్న సూచనలు కనిపిస్తున్నాయి.ఈ రోబో అత్యంత ఆధునిక సాంకేతికతను ఉపయోగించి రూపొందించబడింది. ఇది గాల్లోకి ఎగిరిన తర్వాత డజన్ల కొద్దీ మైళ్లు ప్రయాణించగలదు. ఎగువ-దిగువ ప్రాంతాల్లో కూడా ఇది సులువుగా ల్యాండ్ అవ్వగలదు.ఎగుడుదిగుడు ప్రాంతాలపై సాఫీగా ప్రయాణించేందుకు ప్రత్యేకమైన కాళ్లు అమర్చారు. నాలుగు ఇంధన ట్యాంకులు, చిన్న థ్రస్టర్లు అమర్చారు. దీని టేకాఫ్, ల్యాండింగ్ అత్యంత సులభతరం చేశారు. మైనస్ 100 డిగ్రీల ఉష్ణోగ్రతలను తట్టుకునేలా రూపొందించారు.ఈ రోబో ఎలా పనిచేస్తుందో వివరిస్తూ ప్రాజెక్ట్ డిప్యూటీ చీఫ్ డిజైనర్ టాంగ్ యూహువా మాట్లాడుతూ, "మనిషి ఎత్తైన ప్రదేశం నుంచి దూకినప్పుడు కాళ్లను కొంచెం మడతపెట్టుకుంటాడే, ఇదీ అలాగే కదలుతుంది. కఠినమైన భౌగోళిక ప్రాంతాల్లో కూడా ఇది స్వేచ్ఛగా తిరగగలదు" అని తెలిపారు.భవిష్యత్తులో చంద్రునిపై శాస్త్రీయ పరిశోధనలతో పాటు మానవ స్థావరాల ఏర్పాటు చేయాలని చైనా భావిస్తోంది. ఇందుకోసం మూల??త సేవలు, నీటి వనరులు, నివాస ఏర్పాటుకు అవసరమైన క్షేత్రస్థాయి పరిశోధనలు ఇప్పటికే చేపట్టింది. 2026లో ఛాంగే-7 మిషన్ విజయవంతమైతే, చంద్రునిపై స్థిరమైన మానవ నివాసాలకు మార్గం సుగమమవుతుంది.చంద్రునిపై నీటి వనరుల గురించి ఖచ్చితమైన సమాచారం లభిస్తే, భవిష్యత్తులో అంగారక అన్వేషణను కూడా మరింత వేగంగా కొనసాగించవచ్చు. అందుకే, చంద్రునిపై స్థిరమైన స్థావరం ఏర్పాటు చేయడం ద్వారా అంగారక యాత్రల వ్యయాన్ని తగ్గించుకోవాలని చైనా ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ప్రాజెక్ట్ చీఫ్ డిజైనర్ వూ వెరెన్ మాట్లాడుతూ, "ఛాంగే-7 మిషన్ భారీ సవాళ్లను ఎదుర్కొంటోంది. దీన్ని మైనస్ 100 డిగ్రీల ఉష్ణోగ్రతలను తట్టుకునేలా రూపొందించాం. ఇది భవిష్యత్తు చంద్ర అన్వేషణకు అత్యంత ముఖ్యమైన మిషన్" అని వ్యాఖ్యానించారు.చైనా ఇప్పటికే తన సొంత తియాన్‌గాంగ్ అంతరిక్ష కేంద్రాన్ని నిర్మించింది. అంతేకాకుండా, అక్కడ వ్యోమగాములను పంపించి ప్రయోగాలను కూడా విజయవంతంగా నిర్వహించింది. ఇప్పుడు చంద్రుడిపై మరింత విస్తృతంగా పరిశోధనలు చేయాలని చూస్తోంది.

# వైసీపీ నుంచి మరో ఐదుగురు జంప్

విజయవాడ, ఫిబ్రవరి 8,వైసీపీకి షాక్ తప్పదా? ఆ పార్టీ నుంచి పెద్ద ఎత్తున నేతలు బయటకు వెళ్ళనున్నారా? అన్నింటికీ మించి ఓ ఐదుగురు ఎమ్మెల్యేలు ఒకేసారి జంప్ చేయనున్నారా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. జరుగుతున్న పరిణామాలు కూడా అలానే ఉన్నాయి. ఈ ఎన్నికల్లో వైసీపీకి దారుణ పరాజయం ఎదురయింది. కనీసం ప్రతిపక్ష హోదా కూడా దక్కలేదు. వై నాట్ 175 అన్న నినాదంతో బరిలో దిగిన ఆ పార్టీకి దక్కింది కేవలం 11 స్థానాలే. ఓ ఐదు ఆరు జిల్లాల్లో అయితే కనీసం ఖాతా కూడా తెరవలేదు. అదే సమయంలో గెలిచిన 11 మందిలో జగన్మోహన్ రెడ్డి ఒకరు. పుంగనూరు నుంచి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, తంబళ్లపల్లె నుంచి ఆయన సోదరుడు ద్వారకానాథ్ రెడ్డి గెలిచారు. అలాగే మంత్రాలయం నుంచి బాలనాగిరెడ్డి, దర్శి నుంచి బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి గెలుపు పొందిన వారిలో ఉన్నారు. అయితే మిగతా ఆరుగురు మాత్రం రిజర్వుడ్ నియోజకవర్గాల నుంచి గెలిచిన వారే. అయితే అందులో ఐదుగురు వైసీపీకి గుడ్ బై చెబుతారని ప్రచారం నడుస్తోంది. దీనికి కారణం లేకపోలేదు.ప్రస్తుతం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శాసనసభను బహిష్కరించింది. కేవలం ఎన్నికల ఫలితాలు వచ్చిన తరువాత ఎమ్మెల్యేలుగా ప్రమాణస్వీకారం చేసేందుకే సభకు హాజరైంది. అక్కడ నుంచి వివిధ కారణాలు చెబుతూ శాసనసభ సమావేశాలకు హాజరు కావడం లేదు. అదే సమయంలో శాసనమండలిలో మాత్రం వైసిపి ఎమ్మెల్సీలు పాల్గొంటున్నారు. వైసిపి పక్ష నేత బొత్స సత్యనారాయణ నేతృత్వంలో కూటమి ప్రభుత్వంపై గళం ఎత్తుతున్నారు. కానీ ఆ ఛాన్స్ ఎమ్మెల్యేలకు లేకపోవడంతో వారిలో ఒక రకమైన అసంతృప్తి కనిపిస్తోంది. పైగా కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలు కూడా ఉన్నారు. శాసనసభకు హాజరై ప్రజా సమస్యల పరిష్కారంలో తమ వంతు పాత్ర పోషించాలనుకుంటున్నారు కొంతమంది వైసీపీ ఎమ్మెల్యేలు. కానీ అధినేత రాజకీయ కారణాలు చెబుతూ అడ్డుకోవడంతో వారిలో ఒక రకమైన అసంతృప్తి ఉంది.మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి గత కొద్దిరోజులుగా వైసీపీ కార్యకలాపాలకు దూరంగా ఉంటున్నట్లు ప్రచారం నడుస్తోంది. ఇటీవల కర్నూలు జిల్లా వైసీపీ సమావేశానికి కూడా ఆయన హాజరు కాలేదు. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి నేతృత్వంలో జిల్లా స్థాయి సమావేశం నిర్వహించిన ముఖం చాటేసినట్లు తెలుస్తోంది. పైగా ఆయన కూటమి ప్రభుత్వంపై సాఫ్ట్ కార్నర్ తో ఉన్నట్లు సమాచారం. ఇంకోవైపు విశాఖ జిల్లాకు చెందిన వైసీపీ ఎమ్మెల్యే ఒకరు కూటమి పార్టీల నేతలతో సఖ్యతగా ఉంటున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే ఓ అయిదుగురు వైసీపీ ఎమ్మెల్యేలు ఒకేసారి టిడిపిలోకి ఫిరాయించేందుకు సిద్ధంగా ఉన్నట్లు సమాచారం.అయితే కూటమిపటిష్టమైన స్థితిలో ఉంది. 164 అసెంబ్లీ సీట్లతో అంతులేని మెజారిటీతో ఉంది. తెలుగుదేశం పార్టీ 135 సీట్లతో తిరుగులేని ఆధిపత్యంతో ఉంది. అటువంటిది విపక్ష వైసిపి ఎమ్మెల్యేలు వస్తే తీసుకుంటుందా అన్న ప్రశ్న వినిపిస్తోంది. 2014లో టిడిపిలోకి 23 మంది వైసీపీ ఎమ్మెల్యేలు ఫిరాయించారు. అందులో కొందరు మంత్రి పదవులు దక్కించుకున్నారు. అయితే టిడిపికి అదో మాయని మచ్చగా మిగిలింది. 2019లో వైసీపీ అధికారంలోకి వచ్చింది. ఆ పార్టీలోకి సైతం ఓ నలుగురు టిడిపి ఎమ్మెల్యేలు ఫిరాయించారు. అది కూడా వైసీపీకి ప్రతికూల ప్రభావం చూపించింది. ఇటువంటి అనుభవాల దృష్ట్యా చంద్రబాబు ఇప్పుడు ఈ ఐదుగురు వైసీపీ ఎమ్మెల్యేలు వస్తామంటే తీసుకుంటారా? ఆ పరిస్థితి ఉందా? అంటే మాత్రం సమాధానం దొరకడం లేదు. అయితే రాజకీయ వ్యూహంలో భాగంగా వైసీపీకి వారి గుడ్ బై చెప్పవచ్చు కానీ.. న్యూట్రల్ గా ఉంటూ వైసీపీ అధినేతను ఇబ్బంది పెట్టవచ్చు. చూడాలి మరి ఏం జరుగుతుందో?

## ఆపరేషన్ అరణ్య,,,,

విజయవాడ, ఫిబ్రవరి 8, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా, పంచాయితీ శాఖ మంత్రిగా పవన్ కళ్యాణ్ పంచాయితీలలో ఎలాంటి సంస్కరణలు తీసుకొచ్చాడో మనమంతా చూస్తూనే ఉన్నాం. కేవలం ఆరు నెలల కాలం లో పల్లెల్లో ఉండే సమస్యలన్నిటినీ గ్రామసభలు ద్వారా తెలుసుకొని, వాటిని పరిష్కరించి, ప్రతీ పల్లెలోనూ రోడ్లను వేయించి చరిత్ర సృష్టించాడు. దేశం మొత్తం ఈ విషయం లో మన ఆంధ్ర ప్రదేశ్ వైపు చూసేలా చేసాడు. రెండవ విడత గ్రామసభలు ఏర్పాటు చేసేలోపు, పవన్ కళ్యాణ్ తాను తీసుకున్న శాఖలలో ఒకటైన అటవీ శాఖపై ఇప్పుడు దృష్టి పెట్టాడు. అడవులను కేంద్రంగా చేసుకొని ఎన్ని అక్రమాలు జరుగుతున్నాయో మనమంతా చూస్తూనే ఉన్నాం, ముఖ్యంగా శేషాచలం అడవుల్లో దొరికే ఎర్ర చందనాన్ని దోచుకుంటూ విదేశాలకు అక్రమ రవాణా చేయడం ఎన్నో దశాబ్దాల నుండి మనం చూస్తూనే ఉన్నాం. దురదృష్టం ఏమిటంటే అప్పట్లో పోలీసులే స్మగ్లర్లకు దారి చూపించేవారు. పవన్ కళ్యాణ్ 'ఆపరేషన్ అరణ్య' పేరుతో మన రాష్ట్రంలో ఉన్న అధ్వనులను ద్వంసం చేస్తున్న వాళ్లపై కఠిన చర్యలు తీసుకునేందుకు సిద్దమయ్యాడు. ఈ 'ఆపరేషన్ అరణ్య' ద్వారా ముఖ్యంగా ఆయన ఎర్రచందనం అక్రమ రవాణా చేసేవారిపై ఉక్కుపాదం మోపనున్నాడు. అందుకు సంబంధించి అటవీ శాఖ అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేసాడు. అంతే కాకుండా అటవీ భూములను ఆక్రమించిన వారిపై కూడా ఆయన చర్యలు తీసుకునేందుకు కార్యాచరణ మొదలు పెట్టాడు. ఈ రెండు అంశాలలో ఇప్పటి వరకు చిన్నవాళ్లను టార్గెట్ చేసింది చాలు, ఇక నుండి పెద్దవాళ్ళను టార్గెట్ చేయాలనీ ఈ సందర్భంగా పోలీసులకు ఆదేశాలు జారీ చేశాడు. ఈ ఆపరేషన్ ద్వారా ఆయన వన్య ప్రాణుల సంరక్షణ వైపు కూడా ప్రత్యేక దృష్టి సారించాడు. అనేక ప్రాంతాల్లో ఏనుగులు అడవుల నుండి తప్పి పోయి జన సంచారం ఉన్న చోటుకి వచ్చి విద్వంసం సృష్టించడం వంటివి మనం చాలానే చూసాము. అలాంటి పరిస్థితులను రాకుండా చేయడానికి ఆయన చర్యలు చేపట్టబోతున్నాడు.అంతే కాకుండా అటవీ భూములను విస్తరింపజేసి పచ్చదనం ఉట్టిపడేలా ఆయన పలు జాగ్రత్తలు తీసుకుంటున్నాడు. ఓవరాల్ గా ఆయన పంచాయితీ శాఖలో ఎలాంటి విప్లవత్వమక మార్పులు తీసుకొచ్చాడో, అలాంటి మార్పులు అటవీ శాఖలో కూడా తీసుకొచ్చేందుకు ఫుల్ ఫోకస్ పెట్టాడు. ఇందులో ఆయన ఎంత వరకు సక్సెస్ అవుతాడో చూడాలి. అటవీ భూములను ఆక్రమించుకున్న వారిలో కేవలం వైసీపీ నాయకులు మాత్రమే కాదు, కూటమి నాయకులు కూడా ఉండొచ్చు. మరి వాళ్లపై కూడా పవన్ కళ్యాణ్ చర్యలు తీసుకుంటాడా లేదా అనేది ఇప్పుడు పెద్ద ప్రశ్న. రాయలసీమ ప్రాంతం లో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి దందా ఎలాంటిదో ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. మరి ఆయనకీ ఎదురుగ నిలబడి పవన్ కళ్యాణ్ అతన్ని ఆటలను అరికట్టగలడా లేదా అనేది చూడాలి. ఒకవేళ అరికట్టగలిగితే పవన్ కళ్యాణ్ హిస్టరీ క్రియేట్ చేసిన వాడు అవుతాడు.

# తండేల్ కు సిక్కోలుతో సంబంధం ఏంటి?

శ్రీకాకుళం, ఫిబ్రవరి 8, మత్స్యకారుల జీవన విధానాన్ని కళ్లకు కట్టినట్లు చూపించిన సినిమా 'తండేల్'. నాగచైతన్య, సాయి పల్లవి జంటగా నటించిన ఈ చిత్రానికి దర్శకుడు చందు మొండేటి. శ్రీకాకుళం జిల్లాలో మత్స్యకార గ్రామంలో జరిగిన యదార్థ ఘటనను ఇతివృత్తంగా తీసుకొని ఈ సినిమాను చిత్రీకరించారు. వాస్తవ ఘటనల ఆధారంగా అల్లిన ఫిక్షనల్ లవ్ స్టోరీ ఇది. హీరోయిన్ శ్రీకాకుళంలో ఉంటే.. హీరో పాకిస్తాన్ లో ఉంటాడు. తండేల్ అంటే గుజరాతీ పదం. గుజరాత్ లోని మత్స్యకారులు ఈ పదాన్ని ఎక్కువగా ఉపయోగిస్తారు. తండేల్ అంటే లీడర్. కెప్టెన్ ఆఫ్ ద బోట్ అని అర్థం. వేటకు వెళ్లే సమయంలో ప్రతి బోటులోను పదిమందికి పైగా జాలర్లు ఉంటారు. ఒకేసారి బోట్లలో వేటకు బయలుదేరుతారు. జాలర్ల సమూహానికి లీడర్ గా ఉండే వ్యక్తిని తండ్రి అని పిలుస్తుంటారు. శ్రీకాకుళం జిల్లాలోని మత్స్యకారులు జీవనాధారం కోసం ఏడాదిలో తొమ్మిది నెలల పాటు వేటకు వెళ్తారు. స్థానికంగా వేట గిట్టుబాటు కాక ఎక్కువమంది గుజరాత్ వెళ్తుంటారు. అక్కడ ప్రాచుర్యంలో ఉన్న తండేల్ పదం.. శ్రీకాకుళం జిల్లా మత్స్యకారులకు కూడా వాడుకగా మారింది.తాజాగా విడుదలైన తండేల్ చిత్రం శ్రీకాకుళం జిల్లాల వెలుగు చూసిన ఒక వాస్తవిక కథ. 2018 నవంబర్ 31న శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలకు చెందిన 22 మంది మత్స్యకారులు అరేబియా సముద్రంలో చేపల వేటకు వెళ్లారు. వీరంతా గుజరాత్ లోని వీరావల్ ప్రాంతంలో చేపల వేటకు సంబంధించి పనికి కుదిరారు. యాట జూలై, ఆగస్టు సమయాల్లో గుజరాత్ వెళుతుంటారు. తిరిగి ఫిబ్రవరి, మార్చి నెలలో స్వస్థలాలకు చేరుకుంటారు. జిల్లా వ్యాప్తంగా మత్స్యకారులు దీనినే అనుసరిస్తుంటారు.అయితే ఇలా వెళ్లిన శ్రీకాకుళం జిల్లా డి.మత్స్యలేశం గ్రామానికి చెందిన మత్స్యకారులు 2018 నవంబర్ 31న చేపల వేటకు వెళ్లారు. అరేబియా మహాసముద్రంలో పాకిస్తాన్ జలాల్లోకి ప్రవేశించారు. పాకిస్తాన్ పోస్ట్ గార్డులకు పట్టుబడ్డారు. మొత్తం నాలుగు బోట్లలో 22 మంది మత్స్యకారులు వేటకు వెళ్ళగా.. అందులో మూడు బోట్లు పాకిస్తాన్ జలాల్లోకి వెళ్లిపోయాయి. ఆ బోట్ల లో ఉన్న మత్స్యకారులు పాకిస్తాన్ బందీలుగా మారిపోయారు. ఈ విషయాన్ని మిగతా ఒక బోటులో ఉన్న మత్స్యకారులు కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. అప్పట్లో ఉన్న రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో సంప్రదించింది. అప్పటి కేంద్ర మంత్రి సుష్మా స్వరాజ్ పాకిస్తాన్ ప్రభుత్వంతో పలుమార్లు సంప్రదింపులు జరిపారు. అనేక చర్చలు జరిపిన తర్వాత చివరకు 2020 జనవరి 6న పాకిస్తాన్ చెర నుంచి మత్స్యకారులు విముక్తి అయ్యారు.

అయితే ఈ చిత్రం శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ మండలం డి. మత్స్యలేసం గ్రామంతో ప్రారంభం అవుతుంది. ఒక విధంగా చెప్పాలంటే ఈ గ్రామానికి చెందిన మత్స్యకారుల జీవనాన్ని, విదేశీ జలాల్లో చిక్కుకోవడాన్ని ఇతివృత్తంగా తీసుకొని దర్శకుడు చందు మండేటి ఒక పర్ఫెక్ట్ లవ్ స్టోరీని క్రియేట్ చేయగలిగారు. ఎందుకుగాను చాలాసార్లు ఆ చిత్ర యూనిట్ శ్రీకాకుళం జిల్లా మత్స్యలేశంలో పర్యటించింది. జిల్లాలోని మత్స్యకార ప్రాంతాల్లో స్థితిగతులను కూడా తెలుసుకుంది. పూర్తిస్థాయిలో శ్రీకాకుళం జిల్లా యాసను గ్రహించింది. అయితే ఈ చిత్రానికి మొత్తం మూల కథ శ్రీకాకుళం జిల్లా కావడం విశేషం. ఈ సినిమా టిక్ టాక్ సొంతం చేసుకోవడంతో జిల్లా మత్స్యకారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. తమ జీవితాల్లో వ్యథను కళ్ళకు కట్టినట్టు చూపించారని చిత్ర యూనిట్కు అభినందనలు తెలుపుతున్నారు.

# అరవింద్ కు కవిత షాక్....

**హైదరాబాద్(ప్రజాబలం ప్రతినిధి: ఫిబ్రవరి 8**, నిజామాబద్ ఎంపీ... తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ కూతురు కవితను 2019 లోక్‌సభ ఎన్నికల్లో ఓడించి సంచలన సృష్టించారు ధర్మపురి అరవింద్. రాజకీయాల్లోకి వచ్చిన కొద్ది రోజుల్లోనే బీజేపీ తరఫున ఎంపీ టికెట్ తెచ్చుకున్నారు. వంద రోజుల్లో పసుపు బోర్డు తెస్తారని రైతులకు బాండ్ రాసి ఇచ్చి ఎన్నికల బరిలో దిగారు. దీంతో రైతులంతా అరవింద్‌కు మద్దతుగా నిలిచి గెలిపించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పీపీసీ అధ్యక్షుడిగా పనిచేస డి.శ్రీనివాస్ తనయుడు ధర్మపురి అరవింద్ . 2018 రాజీకీయాల్లో అడుగు పెట్టారు. బీజేపీ ద్వారా రాజకీయ ప్రస్థానం ప్రారంభించారు. 2019 లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ తరఫున నిజామాబాద్ ఎంపిగా బరిలో దిగారు. అక్కడ సిట్టింగ్ ఎంపీగా ఉన్న అప్పటి సీఎం కేసీఆర్ తనయ, కల్వకుంట్ల కవితను ఢీకొట్టారు. కవితను ఓడించేందుకు తనను గెలిపిస్తే వంద రోజుల్లో పసుపు బోర్డు తెస్తానని హామీ ఇచ్చారు. ఈమేరకు రైతులకు బాండ్ పేపర్ కూడా రాసి ఇచ్చారు. దీంతో పసుపు రైతుల మద్దతుతోపాటు మోదీ మేనియాతో ఆ ఎన్నికల్లో అర్వింద్ ఘన విజయం సాధించారు. అప్పటి నుంచి ఎంపీ అరవింద్.. కల్వకుంట్ల కవితమై విమర్శలు చేయడం ప్రారంభించారు. మరోవైపు కవిత కూడా పసుపు బోర్డుపై అరవింద్‌ను నిలదీయడంతో ఇద్దరి మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే పరిస్థితి నెలకొందిఇదిలా ఉంటే.. అరవింద్ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉంటారు. ఆయన గెలుపులో సోషల్ మీడియా పాత్ర కూడా ఉంది. సోషల్ మీడియా వేదికగానే అప?పటి బీఆర్‌ఎస్ ప్రభుత్వం, తనపై పోటీచేసి ఓడిపోయిన కవిత, అప్పటి మంత్రి కేటీఆర్‌పైనా విమర్శలు చేసేవారు. ఇప్పటికీ సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటారు. ఎక్స్, ఫేస్‌బుక్‌లో తరచూ మోదీ, కేంద్ర ప్రభుత్వ పథకాలు, నిజామాబాద్‌కు సంబంధించిన విషయాలను పంచుకుంటుంటారు. ఈ క్రమంలోనే అర్వింద్ ఆర్మీ పేరుతోనూ సోషల్ మీడియా ఖాతా ఎక్స్‌లో ఉంది.ఇటీవల అర్వింద్ ఆర్మీ ఖాతాలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కవిత మీద అసభ్యకరమైన మార్ఫెడ్ ఫొటోలు, వీడియోలు పోస్టు చేస్తున్నారు. దీనిని గుర్తించిన ట్విటర్.. ఈ ఖాతాను నిలపివేసింది. ఈమేరు అధికారికంగా ట్వీట్ చేసిషాక్ ఇచ్చింది. అరవింద్ టీం నడిపించే అకౌంట్‌ను సస్పెండ్ చేసినట్లు పేర్కొంది. మహిళలను అవమానించేలా అసభ్యకరమైన ఫొటో, వీడియోలు పోస్ట్ చేసినందుకు ఖాతా నిలిపివేస్తున్నట్లు ఎక్స్ అధికారికంగా ప్రకటించింది.

# ఉత్తమ్ తో వేణుగోపాల్ రహస్య చర్చలు

హైదరాబాద్ ఫిబ్రవరి 8, తెలంగాణ కాంగ్రెస్‌లో ఇటీవల పది మంది ఎమ్మెల్యేలు రసహ్యంగా భేటీ అయ్యారు. ఇది పార్టీలో సంచలనం రేపింది. వారం రోజులుగా దీనిపై రాష్ట్రవ్యాప్తంగా చర్చ జరుగుతోంది. దీనికి సీఎం రేవంత్‌రెడ్డి సీఎలీ?ప సమావేశంలో చెక్ పెట్టే ప్రయత్నం చేశారు. ఇక ఆ పార్టీ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న తీరు కూడా హస్తం పార్టీకి తలనొపి?పగా మారింది. దీనిపైనా టీపీససీ సీరియస్‌గా స్పందించింది. ఇలాంటి తరుణంలో ఢిలీ?లలోనూ ఓ రహస్య భేటీ జరిగినట్లు తెలుస్తోంది.తెలంగాణలో మంత్రివర్గ విస్తరణతోపాటు టీపీసీసీ పదవల భర్తీ విషయమై అధిష్టానంతో చర్చించేందుకు సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడి?డ, పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్ ఫిబ్రవరి 6న ఢిల్లీ వెళ్లారు. ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గేతో సమావేశమయ్యారు. తెలంగాణలో కుల గణన, ఎస్సీ వర్గీకరణ అంశాలపై వివరించారు. తర్వాత కేసీ వేణుగోపాల్‌తో సమావేశమయ్యారు. మంత్రివర్గ విస్తరణ, పార్టీ పదవులపై చర్చించారు. ఈ సందర్భంగా పార్టీ తెలంగాణ ఇన్‌చార్జి ఇటీల జరిగిన ఎమ్మెల్యే రహస్య భేటీ, ఎమ్మెల్సీ తీనా?మర్ మల్లన్న వ్యవహారం అధిష్టానం దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిసింది.ఇదిలా ఉంటే.. సీఎం, డిప్యూటీ సీఎం, పీసీసీ చీఫ్ ఢిల్లీలో ఉండగానే కేసీ.వేణుగోపాల్ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో రహస్యంగా భేటీ అయినట్లు తెలిసింది. రేవంత్‌రెడ్డి పాలన, ప్రజల్లో పారీ?టపై పెరుగుతున్న వ్యతిరేకత, పథకాల అమలు తీరు, సీఎం వైఫల్యాలపై చర్చించారని సమాచారం. ఇప్పుడు ఈ భేటీ విషయం బయటకు రావడంతో తెలంగాణ కాంగ్రెస్‌లో మరోసారి చర్చ మొదలైంది. ఇప్పటికే ఉత్తమ్ సీఎం పదవి కోసం ప్రయత్నించారు. అయితే అధిష్టానం రేవంత్‌రెడ్డివైపే మొగ్గ చూపింది. అయితే కాంగ్రెస్ వీర విదేయుడు అయిన ఉత్తమ్ ద్వారా రేవంత్‌రెడ్డి పనితీరుపై తరచూ ఆరా తీస్తున్నట్లు సమాచారం. ఇందులో భాగంగానే తాజాగా కేసీ.వేణుగోపాల్ రహస్య భేటీ జరిపనట్లు తెలిసింది.

# రోజుకు 300 మందికి కుక్కకాటు...

హైదరాబాద్, ఫిబ్రవరి 8, గ్రేటర్ హైద్రాబాద్‌లోనే కాదు.. తెలంగాణ అంతటా గ్రామ సింహాలు గర్జిస్తున్నాయి. వీధికుక్కల దాడుల్లో, గత మూడేళ్లలో తెలంగాణలో 36 మంది మృత్యువాత పడ్డారు. ఇక 3 లక్షలమందికి పైగా కుక్క కాటుకు ఆస్పత్రుల పాలయ్యారు. ఒక్క హైదరాబాద్ మహానగరంలోనే లక్ష మందికి పైగా కుక్కకాటు బాధితులు హాస్పిటల్స్‌కి క్యూ కట్టారు. తెలంగాణ హైకోర్టు సుమోటోగా ఈ కేసు తీసుకోవడంతో ఈ లెక్కలన్నీ అధికారికంగా బయటపడ్డాయి. హైదరాబాద్‌లో ఇంత ప్రమాదకర స్థాయిలో వీధి కుక్కల దాడులు పెరిగిపోవడానికి కారణం ఏంటి? ఇంతకీ అధికారులు ఏం చేస్తున్నారు. ఇక గత మూడేళ్లలో హైదరాబాద్‌లో వీధికుక్కల దాడులు ఏ మేరకు పెరిగాయో చూడండి.తెలంగాణలో కుక్కల బెడద ఆందోళనకర స్థాయికి చేరుకుందని గణాంకాలు చూపిస్తున్నాయి.. రాష్ట్రవ్యాప్తంగా రోజుకు 300 కి పైగా కుక్క కాటు సంఘటనలు నమోదవుతున్నాయని.. వీటిలో గ్రేటర్ హైదరాబాద్‌లోనే 100 కేసులు ఉన్నట్లు నివేదికలు తెలిపాయి..

హైదరాబాద్‌ని వణికిస్తున్న వీధికుక్కల దాడులు

హైదరాబాద్‌లో 2022లో 31,141 కుక్క కాటు కేసులు నమోదు

2023లో 36,849 కేసులు నమోదు

2024లో 42,067కి పెరిగిన సంఖ్య

మొత్తం 1,10,057 కుక్కకాటు కేసులు నమోదు

మూడేళ్లలో 35 శాతం పెరిగిన వీధికుక్కల దాడులు

తెలంగాణలో నమోదైన కేసులు 3,33,935

వీధికుక్కల దాడుల్లో 2022లో 8మంది, 2023లో 15మంది, 2024లో 13మంది ప్రాణాలు కోల్పోయారు

గత ఏడాది మేడ్చల్-మల్కాజిగిరిలో అత్యధికంగా 14,686 కేసులు నమోదు

ఈ మొత్తం వ్యవహారాన్ని సీరియస్‌గా తీసుకున్న తెలంగాణ హైకోర్టు.. సుమోటోగా కేసును స్వీకరించింది. హైకోర్టు ఆదేశాలతో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్? వీధి కుక్కల నియంత్రణకు, వాటి సంతతి పెరగకుండా కుటుంబ నియంత్రణకు తీసుకుంటున్న చర్యలపై నివేదికను తయారుచేసి హైకోర్టుకు నివేదించింది. ఆ నివేదికలో వీధి కుక్కలను నియంత్రించడానికి హైదరాబాద్‌లో 5 డాగ్ షెల్టర్స్‌ని ఏర్పాటు చేశామని పేర్కొంది. ఆ షెల్టర్లలో వీధి కుక్కలకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేసి, కొద్ది రోజుల తర్వాత వాటి టెరిటరీలో వదిలేస్తారు. రేబిస్ రాకుండా వాటికి వ్యాక్సిన్లు వేస్తామని ఆ నివేదికలో తెలిపింది.గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని ఆరు జోన్లలో వెటర్నరీ అధికారులు? వీధి కుక్కల దాడులను నియంత్రించడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని చెబుతున్నారు.వీధి కుక్కల దాడులు రోజురోజుకు పెరిగిపోతుండడంతో?నగరంలో ప్రజలు వణికిపోతున్నారు. వీధికుక్కలు ఎండాకాలంలో ఎక్కువగా దాడులు చేస్తాయని, తమ దగ్గరకు రోజుకు 300మంది కుక్క కాటు బాధితులు వస్తారని నారాయణ గూడ ఐపీఎం సెంటర్ డైరెక్టర్ శివలీల చెబుతున్నారు.ఇక నిజామాబాద్ జిల్లా ఆర్మూర్‌లో పిచ్చి కుక్కల దాడిలో పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. వారిని స్థానిక ఆసుపత్రికి తరలించారు. ఆర్మూర్‌లో కుక్కల బెడద ఎక్కువగా ఉందని స్థానికులు వాపోతున్నారు

# పిల్లి.. తెచ్చిన లొల్లి

**నల్లగొండ ప్రజాబలం ప్రతినిధి:** జిల్లా కేంద్రంలో ఒక పిల్లి కేసు పోలీసులకు తలనొప్పులు తేస్తోంది. స్థానికంగా వుంటున్న పుష్పలత తన కూతురి కోసం మూడేళ్ల కిందట చిన్న పిల్లి కూనను కొని తెచ్చి పెంచుకుంది. కొద్ది రోజుల కిందట ఆ పిల్లి ఇంటి నుంచి తప్పిపోయింది. కూతురు కి ఎంతో ఇష్టమైన పిల్లి కోసం ఆ కుటుంబం చుట్టుపక్కల వెతకని చోటే లేదు. ఈ క్రమంలో.. తెలిసినవాళ్లు పిల్లి పలానా వీధిలో కనిపించింది అని సమాచారం ఇచ్చారు. అయినప్పటికీ ఆ పిల్లి కోసం వెతికిన శ్రమ అంతా వృధా అయిపోయింది. హఠాత్తుగా వారం కిందట ఇంటి గేటు ముందు ఆ పిల్లి ప్రత్యక్షం అయింది. ఆ పిల్లి దిన పరిస్థితి చూసి శుభ్రంగా పిల్లికి స్నానం చేయించి.ముస్తాబు చేశారట. ఆ పిల్లి మెడలో ఉన్న ట్యాగ్ కు ఫోన్ నెంబర్ చూసి అవాక్కయ్యారు. "మా పిల్లి మెడలో ట్యాగ్ కట్టి ఫోన్ నెంబర్ రాశారు. . ఆ ఫోన్ నెంబర్ కు ఫోన్ చేసి.. ఇంతకీ ఎవరు మీరు..? మా పిల్లి మీ దగ్గర ఎందుకు ఉంది..?"అంటూ ప్రశ్నించారు. అవతలి వ్యక్తులు.. "మీ పిల్లి తెల్లరంగు ఉన్నది కదా.. మాది బ్రౌన్ కలర్ పిల్లి కదా..!" అని సమాధానం ఇచ్చారు. తమ పిల్లి ఇలా తప్పిపోయిందని, తమ ఇంటికి అవతల మూడో ఇల్లు సంబంధించిన వ్యక్తులు తమ పిల్లిని ఇంట్లో నుంచి బయటికి బంధించారంటూ పోలీస్ స్టేషన్ లో పుష్పలత ఫిర్యాదు చేపింది. మొదట పోలీసులు ఈ కేసును లైట్గా తీసుకున్నారు. కానీ ఆ మహిళ విషయాన్ని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ దృష్టికి తీసుకెళ్లడంతో.. పోలీసులు అలర్ట్ అయ్యారట. వెటర్నరీ డాక్టర్ను పిలిపించి.. పిల్లికి డిఎన్ఏ టెస్ట్ కోసం శాంపిల్స్ స్వీకరించి.. ఫోరెన్సిక్ ల్యాబ్ కు పంపించారు. రిపోర్ట్ అందిన తర్వాత సదరు పిల్లి ఓనర్ ఎవరు అనేది తేల్చే పనిలో స్థానిక పోలీసులు పడ్డారు.

# గురుకుల పాఠశాల ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి ఆనం

నెల్లూరు ఆత్మకూరు పాలిటెక్నిక్ కళాశాల వద్ద ఏర్పాటు చేస్తున్న మహాత్మా జ్యోతిరావు పులే వెనుకబడిన తరగతుల సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల ఏర్పాట్లు మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పరిశీలించారు. అనంతరం టిడ్కో గృహాల వద్ద రామాలయం శంకుస్థాపన ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. అధికారులతో మాట్లాడారు.బాలికల గురుకుల పాఠశాల్లో అన్నీ రకాల వసతులను కల్పించాలని సూచించారు.

# గులాబీ బాస్‌కు ఓటమి భయం..!

**హైదరాబాద్(ప్రజాబలం ప్రతినిధి: ఫిబ్రవరి 8,** తెలంగాణలో ఎమ్మెల్సీ ఎన్నికల వేడి రాజుకుంటున్నా రెండు సార్లు అధికారం చెలాయించిన బీఆర్ఎస్‌లో మాత్రం చలనం కనిపించడం లేదు. తమకు అంతో ఇంతో పట్టున్న కరీంనగర్ నుంచి తాము పోటి చేస్తామని పలువురు ఆశావహులు ముందుకొస్తున్నా.. గులాబి బాస్ మాత్రం పోటీకి ససేమిరా అంటున్నారంట. ఏ ఎన్నికలు అయినా ఉప ఎన్నికలు అయినా సై అంటూ గేరు మార్చి స్పీడ్ పెంచే కారు పార్టీలో ఈ సారి మాత్రం అసలు కదలికే కనిపించడం లేదు. ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్ల పర్వం కొనసాగుతున్నా.. ఆ పార్టీ ప్రెసిడెంట్, వైస్ ప్రెసిడెంట్ ఇప్పటికీ ఇంకా సైలెంట్‌గా ఉండడానికి కారణం ఏంటి?తెలంగాణ రాష్ట్రం లో ఖాళీ అయిన రెండు ఉపాధ్యాయ, ఒక గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాలకి నోటిఫికేషన్ విడుదల అయ్యింది. నామినేషన్ల పర్వం కొనసాగుతుంది.. అయితే ఆ ఎన్నికలతో తమకేం సంబంధం లేనట్టు వ్యవహరిస్తున్నారు గులాబీ పార్టీ పెద్దలు.. లోక్‌సభ ఎన్నికల ఫలితాల ఎఫెక్ట్‌తో.. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ అంటే భయపడి పోతున్నట్లు కనిపిస్తున్నారు. నామినేషన్ల పర్వం కొనసాగుతున్న ఇప్పటికి పోటీ చేసే విషయంలో స్పష్టత ఇవ్వడం లేదు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా పరాజయం పాలైతే ఆ ప్రభావం స్థానిక సంస్థల ఎన్నికలపై మరింత రిఫ్లెక్ట్ అవుతుందన్న ఆందోళనతో ఈ ఎన్నికలకు దూరంగా ఉండాలని భావిస్తున్నారంట.వాస్తవానికి పట్టభద్రులు, ఉపాధ్యాయులకి పదేళ్లలో బిఆర్ఎస్ పార్టీ చేసిందేమి లేదు. ముఖ్యంగా ఉద్యోగాల భర్తీ, నిరుద్యోగుల సమస్యల పరిష్కారం విషయంలో పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరించింది. రెండు సార్లు అధికారంలో ఉన్న పట్టభద్రుల సమస్యలు తీర్చడంలో బిఆర్ఎస్ పూర్తిగా విఫలం అయ్యిందన్నది కాదనలేని వాస్తవం.. ఇది గత ఎమ్మెల్సీ ఎన్నికలలోనే రుజువు అయ్యింది. శాసనమండలిలో ప్రశ్నించే గొంతుక ఉండాలని అధికారం లో ఉన్న బీఆర్ఎస్‌ని కాదని పెద్దాయన జీవన్ రెడ్డి కి పట్టం కట్టారు కరీంనగర్, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాల పట్టభద్రుల ఓటర్లు.అధికారం లో ఉన్నప్పుడే పట్టభద్రులు తిరస్కరించడంతో.. ఈసారి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో పోటీ చేయాలంటేనే ఆమడ దూరంలో ఉంటుంది బీఆర్ఎస్.. అసెంబ్లీ ఎన్నికలలో పరాజయంతోనే కుంగి పోయిన కారు పార్టీకి పార్లమెంటు ఎన్నికలలో కోలుకోలేని దెబ్బ తగిలింది. ఒక్క ఎంపీ సీటు కూడా గెలుచుకోలేక గుండుసున్నాకే పరిమితం అయ్యింది. రెండు సార్లు అధికారం వెలగపెట్టిన ఆ పార్టీకి సగం లోక్‌సభ స్థానాల్లో డిపాజిట్లు కూడా దక్కలేదంటే.. ప్రజలు ఆ పార్టీని ఏ స్థాయిలో తిరస్కరించారో అర్థమవుతుంది.ఆ దెబ్బతో పార్లమెంటు ఎన్నికల తరువాత గులాబాస్ కెసిఆర్ పూర్తిగా ఫాంహౌస్ కే పరిమితం అయ్యారు. ఆయన అధికారం లో ఉన్నప్పుడు ఏనాడు కూడా బీఆర్ఎస్ సంస్థాగత నిర్మాణం పై దృష్టి పెట్టలేదు. ఎవరిని నిలబెట్టినా తన ముఖం చూసి ఓటేస్తారన్న ఓవర్ కాన్ఫిడెన్స్‌తో సంస్థాగతం పార్టీని బలోపేతం చేయాలన్న అంశాన్నే పట్టించుకోలేదు. ఆ ప్రభావం ఎన్నికల్లో స్పష్టంగా కనిపించింది. గతంలో బీఆర్ఎస్‌లో చేరడానికి నేనంటే నేనని పోటీ పడి వచ్చిన నాయకులు ఇప్పుడు నిరాశ, నిస్పృహలతో కొట్టుమిట్టాడుతున్నారు. ఉద్యమం సమయం నుంచి ఆ పార్టీతో ఉన్న వారు తప్ప అధికారాన్ని చూసి వచ్చి చేరిన వారంతా కారు దిగేసి ఎవరి దారి వారు చూసుకుంటున్నారు.పార్లమెంటు ఎన్నికల తరువాత కేసీఆర్ ప్రజలకు దూరమవ్వడంతో.. బీఆర్ఎస్ పార్టీ జవసత్వాలు లేకుండా తయారైంది. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ హోదాలో కేటీఆర్, మాజీ మంత్రి హరీష్‌రావులు ఎంత బూస్టప్ ఇవ్వడానికి ట్రై చేస్తున్నా.. వలసలు మాత్రం ఆగడం లేదు. ఉన్న నాయకులు, కేడర్ కూడా పార్టీ పిలుపు ఇస్తే తూతు మంత్రంగా కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. ఇంత జరుగుతున్నా బీఆర్ఎస్ సంస్థాగత నిర్మాణం కోసం ఒక్కటంటే ఒక్క మీటింగ్ కూడా అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల ఓటమి తరువాత నిర్వహించలేకపోయారు.అటు చూస్తే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ నెలాఖరులో భారీ బహిరంగసభ అంటున్నారు. ఫిబ్రవరి 27న ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగుతాయి. అదే రోజు ఫలితాలు వెలువడతాయి. అంటే 28 రోజులు మాత్రమే ఉండే ఫిబ్రవరి నెల ఆఖరులో ఎన్నికల కోడ్ అమలులో ఉంటుంది. మరి అటువంటప్పుడు కేసీఆర్ భారీ బహిరంగ సభ ఎలా పెడతారో? అన్న డౌట్లు గులాబీ శ్రేణుల్లోనే వ్యక్తమవుతున్నాయి.ఏడాది నుంచి కేసీఆర్ ఫాం హౌస్‌కే పరిమితమై .. అప్పుడప్పుడు స్టేట్‌మెంట్లకు పరిమితమవుతుండటంతో గులాబీ కేడార్ ఆయన్ని నమ్మే పరిస్థితి లేకుండా పోయింది. అది గ్రహించే అసలు ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగుతున్న సంగతే మర్చిపోయినట్లు కేసీఆర్ వ్యవహరిస్తున్నారంట. స్థానిక సంస్థలు సమీపించడానికి ముందు ఎమ్మెల్సీ పోరులో నిలబడి అంతో ఇంతో సత్తా చాటుకుంటే పార్టీకి జవసత్వాలు వచ్చేవని.. అయితే ఆయన అసలుకే కాడె వదిలేయడం కేడర్‌కు మింగుడు పడటం లేదంట. దాంతో క్యాడర్ కూడా అధిష్టానం లేని పట్టింపు మాకేం అనుకుంటున్నారో ఏమో అసలా ఎన్నికల గురించి ఆలోచించడమే మానేశారు.తెలంగాణలో బీఆర్ఎస్ గ్రౌండ్ లెవల్ నుండి బలంగా ఉండేది. ఉద్యమ పార్టీ నుంచి పొలిటికల్ పార్టీగా మారడంతో గట్టి క్యాడరే ఉంది. అయితే ఇప్పుడు కార్యకర్తలకి దిశానిర్దేశం చేసేవారే కరువయ్యారు. అటూ కేసీఆర్ పూర్తిగా రెస్ట్‌లో ఉండడం.. దిశానిర్దేశం చేయాల్సిన వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కి కేసులతో అవినీతి మరకలు అంటుకోవడం.. ఆయన పార్టీ బలోపేతం కంటే పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయించడానికే ప్రాధాన్యత ఇస్తుండటం.. కేసీఆర్ కూతురు కవిత లిక్కర్ స్కాం కేసులో ఇరుక్కుని జైలుకి వెళ్ళిరావడం ఇప్పుడు బీఆర్ఎస్ ని పూర్తిగా డిఫెన్స్‌లో పడేసిందని చెప్పవచ్చు..ఇలాంటి పరిస్థితుల్లో కేడర్‌ని యాక్టివ్‌గా ఉంచాలంటే ఏదో ఒక యాక్టివిటీ కావాలి. ఎమ్మెల్సీ ఎన్నికలలో గెలుపోటములు ఎలా ఉన్నా పోటీ చేస్తే పార్టీకి పునరుజ్జీవం వస్తుందని పార్టీ శ్రేణులు భావించాయి. అయితే ఎలాగూ పట్టభద్రులు గత ఎన్నికలలో కొర్రు కాల్చి వాతలు పెట్టారు. వారికి ఇస్తాన్న నిరుద్యోగ భృతి ఎలాగూ ఇవ్వలేదు. ఉద్యోగాల నోటిఫికేషన్ లు వేయలేదు. ఇంకా పట్టభద్రులు మనకేం అండగా ఉంటారనుకున్నారేమో గులాబీ బాస్ ఎప్పటిలాగే తన నిర్ణయం తాను తీసేసుకోవడంతో కేడర్ తీవ్ర అసంతృప్తితో రగిలిపోతుంది.కరీంనగర్ మాజీ మేయర్, సివిల్ సప్లై కార్పోరేషన్ మాజీ ఛైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్ తాను పోటీ చేస్తానని ముందుకు వచ్చినా కేసీఆర్ గ్రీన్ సిగ్నెల్ ఇవ్వడం లేదంట. ప్రసన్న హరికృష్ణ కాంగ్రెస్ టికెట్ ఆశించి భంగపడ్డారు. హరికృష్ణ తన అసిస్టెంట్ ప్రొఫెసర్ ఉద్యోగానికి రాజీనామా చేసి ఎమ్మెల్సీ గా పోటీ చేయడానికి ముందుకు వచ్చి నాలుగు నెలల ముందు నుండే పట్టభద్రుల ఓటర్లను కలుస్తున్నారు. పట్టభద్రుల్లో హరికృష్ణకి పాజిటివ్ నెస్ ఉండడంతో బీఆర్ఎస్ నేతలు తమ పార్టీ తరుపున హరికృష్ణ బరిలో ఉంటే గెలిచే అవకాశం ఉందని కెటీఆర్, హరీష్‌రావుల దృష్టికి తీసుకెళ్లారంట. వారు ఆ విషయాన్ని కేసీఆర్ దృష్టికి తీసుకెళ్తే.. ఎమ్మెల్సీ ఎన్నికలలో ఎట్టి పరిస్థితుల్లో పోటీ చేసే అవకాశం లేదని ఆయన కుండబద్దలు కొట్టినట్లు చెప్పేశారంట. కేసీఆర్ దానికే ఫిక్స్ అయితే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ భవిష్యత్తు ఎలా ఉండబోతుందో? ఇప్పటి నుంచే పార్టీ కేడర్

## గజ్వేల్ లో ఎవరి బలం ఎంత

**మెదక్(ప్రజాబలం ప్రతినిధి: ఫిబ్రవరి 8** ఫిబ్రవరిలో భారీ బహిరంగసభ పెట్టుకుందాం అని కేసీఆర్ ఇటీవల తన ను కలిసిన పార్టీ నేతలకు చెప్పారు. ఆ బహిరంగసభ గజ్వేల్‌లోనే అని బీఆర్ఎస్ వర్గాలు చెబుతున్నాయి. ఇంకా తేదీ ఖరారు చేయలేదు. కాంగ్రెస్ కూడా గజ్వేల్ లోనే బహిరంగసభకు ప్లాన్ చేస్తోంది. కులగణనను సక్సెస్ చేసినందుకు ఈ సభను నిర్వహించాలని అనుకుంటున్నారు. దీంతో గజ్వేల్ వేదికగా రెండు పార్టీలు రాజకీయంగా యుద్ధానికి దిగడం ఖాయంగా కనిపిస్తోంది. తెలంగాణలో రాజకీయ పోరాటం ఓ రేంజ్ కు చేరే సూచనలు కనిపిస్తున్నాయి. తాను గొప్పగా పరిపాలిస్తున్నారని చరిత్రలో మిగిలిపోయే నిర్ణయాలను ఎస్సీ వర్గీకరణ, కులగణన ద్వారా తీసుకున్నామని నమ్ముతున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఆ పేరుతో రెండు బహిరంగసభలకు ప్లాన్ చేసింది. గజ్వేల్, సూర్యాపేటలో కాంగ్రెస్ బహిరంగ సభలు ప్లన్ చేస్తోంది. సభలకు ముఖ్య అతిథులుగా రాహుల్, ప్రియాంక , ఖర్గే వస్తారని.. గజ్వేల్ లో ఎస్సీ వర్గీకరణ సభ, సూర్యాపేటలో బీసీ కులగణన బహిరంగ సభలు పెడతామని మీడియాకు లీకులు ఇచ్చారు. గజ్వేల్ లో సభ పెట్టాలనే ప్రతిపాదన మాత్రం ఆసక్తికరం అనుకోవచ్చు. అదే సమయంలో కాంగ్రెస్ అగ్రనేతలందరూ వస్తారని చెబుతున్నారు. ఇటీవల ఎర్రవెల్లి ఫామ్ హౌస్‌కు జనగామకు చెందిన బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు వచ్చారు. వారితో కేసీఆర్ సమావేశమయ్యారు. ఫిబ్రవరి చివరలో బహిరంగ సభ ఏర్పాటు చేద్దామని వెల్లడించారు. తెలంగాణ శక్తి ఏంటో చూపిద్దామని కేడర్ కు చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికలు వస్తూండటంతో పార్టీని యాక్టివ్ చేయడానికి కేసీఆర్ బహిరంగసభకు ప్లాన్ చేశారు. ఇటీవల తనను కలిసిన క్యాడర్ కు అదే చెప్పారు. కేటీఆర్, కవిత, హరీష్‌రావు ప్రజల్లో ఉన్నా కేసీఆర్ తెరపైకి వస్తే వచ్చే ఊపు వేరు. ఇప్పుడున్న పరిస్థితుల్లో రంగంలోకి దిగాల్సిన సమయం వచ్చిందని కేసీఆర్ భావిస్తున్నట్లుగా తెలుస్తోంది. దాదాపు 5 లక్షల మందితో బహిరంగ సభకు బీఆర్ఎస్ ప్లాన్ చేస్తోంది. కేసీఆర్-హరీష్‌రావు నియోజకవర్గాలు పక్కపక్కనే ఉండడంతో జనాన్ని భారీగా సమీకరించవచ్చని భావిస్తోంది. ఈ సభ సక్సెస్ అయితే స్థానిక సంస్థల ఎన్నికల్లో మంచి ఫలితాలు వస్తాయన్నది కారు పార్టీ కీలక నేతల అంచనా.రేవంత్ రెడ్డి సీఎంగా యాక్టివ్ గా ఉండగా.. కేసీఆర్ ప్రతిపక్ష నేతగా ఫామ్ హౌస్ కే పరిమితయ్యారు. ఇప్పటికి పదిహేను నెలలే రేయింది రేవంత్ అధికారంలోకి వచ్చి. అందుకే కొంత సమయం ఇద్దామని కేసీఆర్ సైలెంట్ గా ఉన్నారు.. ఇప్పుడు స్థానిక ఎన్నికలు కూడా రావడంతో ఇక రంగంలోకి దిగాల్సిన సమయం వచ్చిందని భావిస్తున్నారు. అంటే ఇరువురు ఇక తమ దంగల్ ను గజ్వేల్ నుంచి ప్రారంభిస్తారు. ఇక తెలంగాణ రాజకీయం ఈ స్థానిక ఎన్నికల నుంచే వేడి మీద సాగనుంది.

# కాంగ్రెస్ లో కులగణన చిచ్చు

హైదరాబాద్, ఫిబ్రవరి 8 తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన కులగణన ఆ పార్టీలో చిచ్చు పెట్టింది. దీనిపై ప్రతిపక్షాల కంటే ముందుగానే కాంగ్రెస్ నేతలే ఫైర్ అవుతున్నారు. బీసీల జనాభా తగ్గించేసి అగ్రకులాలకు పెద్ద పీట వేశారని ఆరోపిస్తున్నారు. అలా ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా గళం వినిపించిన మొదటి వ్యక్తి కాంగ్రెస్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న. ఆ కులగణన సర్వేను జానారెడ్డి లెక్కలతో ఆయన పోల్చి తగులబెట్టారు. దీంతో కాంగ్రెస్‌లో ఒక్కసారిగా రాజకీయం కాక రేపింది. దేశంలో బీసీ కులగణనపై కాంగ్రెస్ పార్టీ ఓ స్టాండ్ తీసుకొని పోరాటం చేస్తోంది. బీసీలకు రాజ్యాంగబద్ధమైన పదవుల్లో పెద్ద పీట వేసేలా వారి జనాభాపై గణన చేపట్టాలని కేంద్రాన్ని డిమాండ్ చేస్తోంది. ఆ పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో సర్వేలు చేస్తూ కేంద్రంపై ఒత్తిడి పెంచుతోంది. ఈ క్రమంలో కేంద్రంపై ఒత్తిడి పెంచడం పక్కన పెడితే సొంత పార్టీలో కుంట్లకు కారణమవుతోంది. కాంగ్రెస్ అధినాయకత్వం ఆలోచనకు అనుగుణంగా తెలంగాణలో ప్రభుత్వ నడుచుకుంది. తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల కంటే ముందు, ఎన్నికల సందర్భంలో, ఎన్నికల తర్వాత అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా బీసీ కులగణనపై ప్రకటనలు చేస్తూనే ఉన్నారు. ప్రత్యేకంగా బీసీ డిక్లరేషన్ చేశారు. ప్రచారంలో కూడా ఇదే అంశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లారు. అధికారంలోకి వచ్చిన ఏడాది తర్వాత బీసీ గణనపై కీలక నిర్ణయం తీసుకున్నారు. మొత్తానికి యాభై రోజుల్లోనే సర్వే పూర్తి చేసి బీసీ గణన పూర్తి చేశారు. ఇంత వరకు బాగానే ఉన్నా సర్వే ఫలితాల చాలా మందికి ఆగ్రహం తెప్పించాయి. గతంలో ప్రభుత్వం వద్ద ఉన్న లెక్కలకు ఇప్పుడు ప్రభుత్వం విడుదల చేసిన లెక్కలకు చాలా తేడాలు ఉన్నాయని ఫైర్ అవుతున్నారు.ఇదంతా ప్రతిపక్షాలు చేస్తే ఎలాంటి అధికార పార్టీ ఏదో ప్రతి విమర్శలతో సమాధానం చెప్పుకోగలుగుతుంది. కానీ సొంత పార్టీలో సర్వే వివాదం ఇప్పుడు కాంగ్రెస్‌లో కాకపుట్టిస్తోంది. సొంత పార్టీ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఈ సర్వేను పూర్తిగా తప్పుపట్టారు. సర్వే బయటకు వచ్చిన రోజే వాటిని మంటల్లో కాల్చి బూడిద చేశారు. అంతేకాకుండా సొంత పార్టీలోని ఓ వర్గం నేతలపై మండిపడ్డారు. వాళ్ల ప్రభావంతోనే తప్పుడు లెక్కలతో సర్వే అంటూ ప్రజల ముందు ఉంచారని విమర్శలు చేశారు. ఓ సామాజిక వర్గంపై చేసిన కామెంట్స్‌తోపాటు, ప్రభుత్వానికి వ్యతిరేకంగా తీసుకున్న స్టాండ్‌పై కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకత్వం తీన్మార్ మల్లన్నపై గుర్రుగా ఉంది. అన్నింటికీ సమాధానం చెప్పాలని ఆయనకు కాంగ్రెస్ పార్టీ షోకాజ్ నోటీసు జారీ చేసింది. ఇప్పుడు ఈ షోకాజ్ నోటీసుపై కూడా మల్లన్న మండిపడుతున్నారు. బీసీల కోసం మాట్లాడితే నోటీసులు ఇస్తారా అంటూ ఫైర్ అవుతున్నారు. ఈ కులగణనను తప్పుదారి పట్టించిన వారికే నోటీసులు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. రాష్ట్రంలో దాదాపు 40 లక్షల మంది బీసీల జనాభాను గల్లంతు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీని బీసీల నుంచి దూరం చేయాలని కొందరు చూస్తున్నారని మల్లన్న ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధినాయకత్వం స్టాండ్ క్లియర్‌గానే ఉందని కానీ రాష్ట్ర ప్రభుత్వం తీరే అభ్యంతరంకరంగా ఉందని కీలక వ్యాఖ్యలు చేశారు. అందుకే బీసీలకు షోకాజ్ నోటీసులు ఇచ్చేలా చేస్తున్నారని మండిపడ్డారు. తాను నమ్మే బీసీలు ఈ నోటీసులు సమాధానం ఇవ్వమంటే పన్నెండో తేదీలోపు ఆన్సర్ చేస్తానని అన్నారు.తీన్మార్ మల్లన్న ప్రభుత్వంపై తిరుగుబాటు జెండా ఎగరేస్తున్నారని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. తాను గత ప్రభుత్వ హయాంలో జరిగిన అక్రమాలపై పోరాడినప్పుడు ఇప్పుడు మాట్లాడుతున్న కాంగ్రెస్ నేతలు ఎక్కడ పడుకున్నారనే మాటలు అందులో భాగమేనంటున్నారు. తనపై విమర్శలు చేసే వారంతా రాజీనామా చేస్తే తానూ రాజీనామా చేస్తానని ఎవరిబలం ఎంతో తెలుస్తుందని సవాల్ చేశారు. కాంగ్రెస్ నాయకత్వంతో తాడోపేడో తేల్చుకునేందుకు మల్లన్న రెడీ అవుతున్నారని అందుకే ఈ నిర్ణయం తీసుకున్నారని చెబుతున్నారు.

# మళ్లీ విస్తరణకు బ్రేక్....

**హైదరాబాద్,ప్రజాబలం ప్రతినిధి: ఫిబ్రవరి 8,** తెలంగాణ కేబినెట్ విస్తరణ ఇప్పట్లో లేదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. మంత్రివర్గంలో తీసివేతలు, కూడికలపై అధిష్టానానిదే తుది నిర్ణయమని ఆయన స్పష్టం చేశారు. నేను ఎవర్నీ సిఫార్సు చేయలేదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడించారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న సిఎం రేవంత్ శుక్రవారం మీడియాతో చిట్‌చాట్ చేశారు. ఈ సందర్భంగా సిఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ తనకు రాహుల్‌ంధీకి మధ్య గ్యాప్ లేదని, మా ఇద్దరి మధ్య సాన్నిహిత్యం ఉందన్నారు. రాహుల్‌గాంధీ అపాయింట్‌మెంట్ కోరలేదని సిఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. రాహుల్‌తో తన అనుబంధంపై తెలియనివాళ్లు మాట్లాడితే తనకేంటి? అని, ప్రభుత్వం, పార్టీలో కీలక నిర్ణయాలు అధిష్టానం దృష్టిలో ఉంటాయని ఆయన అన్నారు. పార్టీ, పార్టీ నేతల మనోభావాలకు అనుగుణంగానే ఉంటానని, వ్యక్తిగత నిర్ణయాలు ఎప్పుడూ ఉండవని ఆయన తెలిపారు.పార్టీ ఇచ్చిన పని పూర్తి చేయడమే తన లక్ష్యమని, పని చేసుకుంటూ పోవడమే తనకు తెలుసనీ ఆయన పేర్కొన్నారు. ప్రతి ఒక్క విమర్శకు స్పందించాల్సిన అవసరం లేదని సిఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ప్రతిపక్ష నేతల కేసుల విషయంలో చట్ట ప్రకారం ముందుకు వెళతామన్నారు. త్వరగా అరెస్టు చేయించి జైలులో వేయాలన్న ఆలోచన తమకు లేదన్నారు. తనకు ఉన్న అవకాశం మేరకు అన్ని సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా పనిచేస్తున్నామని ఆయన చెప్పారు. కులగణన ఆషామాషీగా చేసింది కాదని, ఎంతో పకడ్బందీగా చేశామని సిఎం రేవంత్ తెలిపారు. అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకొని కులగణన సర్వే చేశామని ఆయన అన్నారు. కులగణనతో ముస్లిం రిజర్వేషన్‌లకు శాశ్వత పరిష్కారం లభించినట్లు అయ్యిందన్నారు. కులగణనతో బిసిలు ఐదున్నర శాతం పెరిగారని, బిసిలు పెరిగిన విషయాన్ని లెక్కలతో సహా చూశాక బిజెపి ఎమ్మెల్యే పాయల్ శంకర్ అసెంబ్లీలో అంగీకరించారని సిఎం వివరించారు. పిసిసి కార్యవర్గ కూర్పు కొలిక్కి వచ్చిందని, ఈ విషయంలో ఈ రోజు లేదా రేపు ప్రకటన ఉంటుందన్నారు.తనకు, రాహుల్ గాంధీకి మధ్య గ్యాప్ ఉందన్న ప్రచారంపై రేవంత్ రెడ్డి స్పందించారు. రాహుల్ గాంధీకి, తనకు మధ్య ఎలాంటి గ్యాప్ లేదని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఢిల్లీలో ఆయన మీడియాతో చిట్ చాట్ చేస్తూ తాను ఎప్పికప్పుడు రాహుల్ తో ఫోన్ లో మాట్లాడి రాష్ట్ర విషయాలు వివరిస్తున్నానని తెలిపారు. అది బీఆర్ఎస్ చేస్తున్న ప్రచారం మాత్రమేనని అన్న రేవంత్ తాము నిర్వహించని కులగణనపై పార్లమెంటులో రాహుల్ గాంధీ ప్రస్తావించడాన్నికూడా ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. రాహుల్ గాంధీ అపాయింట్ మెంట్ ను తాము కోరలేదని కూడా ఆయన తెలిపారు. మంత్రి వర్గ విస్తరణపై... ప్రచారంపై తాము ఫోకస్ చేయడం లేదని, ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంపైనే దృష్టి సారించామని రేవంత్ రెడ్డి తెలిపారు. కులగణన సర్వేను పక్కాగా చేశామన్న రేవంత్ రెడ్డి త్వరలో దీనిపై చట్టం కూడా తెస్తామని తెలిపారు. సర్వేలో ఐదు శాతం బీసీలు పెరిగారని ఆయన తెలిపారు. మంత్రివర్గ విస్తరణపై ఇంకాచర్చలు జరుగుతున్నాయన్న రేవంత్ అధినాయకత్వం ఎవరి పేరును నిర్ణయిస్తే వారే మంత్రులవుతారని అన్నారు. ఎమ్మెల్యేలు నలుగురు కూర్చుని మాట్లాడుకున్నంత మాత్రాన దానిని అసంతృప్తి అని ఎలా అంటారని ప్రశ్నించారు. . అర్జంటుగా అరెస్ట్ చేయించి జైల్లో వేయించాలన్న ఆలోచన తనకు లేదన్న ఆయన మంత్రి వర్గ విస్తరణ ఇప్పట్లో ఉండకపోవచ్చని అన్నారు

# చెరువుల ఆక్రమణ...తర్వాత కన్వర్షన్...

**నిజామాబాద్‌ప్రజాబలం ప్రతినిధి:** ఫిబ్రవరి 8, సాగునీటి వనరుల అభివృద్ధికై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పటిష్టమైన చర్యలు చేపడుతు వేలకోట్ల రూపాయలు సాగునీటి నిలువకు పంటలకు నీరు అందించేందుకు అనేక వయ ప్రయాసలు ఓర్చి వేల కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నాయి.కానీ ప్రయోజనం లేకుండా పోతుంది. నిజామాబాద్ జిల్లాలోని చెరువుల ఉనికికే ప్రమాదం ఏర్పడింది. ఇరిగేషన్ రెవెన్యూ శాఖలు వాటి పరిరక్షణకై ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టకపోవడమే ఎందుకు కారణం. శిఖం భూములు కబ్జాకు గురవుతున్న అధి కారులు పట్టించు కో కుండ కబ్జా చేస్తున్న వారికి సహకరించడం వల్ల జిల్లా మండల కేంద్రాల్లో ఉన్న చెరువులు కాలువలు వాగులు, కనుమరుగైపోతున్నాయి.జిల్లాలో 1,225 వరకు చెరువులు ఉన్నాయి. ఈ చెరువులు వాగుల ద్వారా సుమారు రెండు లక్షల 25 వేల ఎకరాలకు పైగా ఆయకట్టు ఈ చెరువు లపై ఆధారపడి ఉంది. నిజామాబాద్ శివారు డిచ్ పల్లి మండలం లోని ఘన్‌పూర్‌లో 102 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న శ్రీ రాజరాజేశ్వరి చెరువులో దాదాపు 15 ఎకరాలకు పైగా భూమి కబ్జాకు గురైంది.ఈ పరిధిలోనే గల 44 వ జాతీయ రహదారి పక్కనే గల ఏదుల చెరువు 39 ఎకరాలు ఉండగా ఇందులో దాదాపు 40 శాతానికి పైగా కబ్జాకు గురైంది. గత ప్రభుత్వం లో ఉన్న అధికార పార్టీ లీడర్లే సంబంధిత అధికారులతో చేతులు కలిపి చెరువులను కబ్జా చేసి అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్నారు. నిజామాబాద్ జిల్లా మధ్యలో నుండీ కొనసాగుతున్న నేషనల్ హైవే 44 పరిధిలో ఉన్న జక్రాన్ పల్లి ఆర్మూర్ బాల్కొండ డిష్పల్లి ఇందల్వాయి మండల కేంద్రాలు అభివృద్ధి లో దూసుకుపోతున్నాయి.స్థానికంగా ఉన్న భూముల పట్టాదారులు ఉండడంతో అత్యధిక ధరలు పలికే మండల కేంద్రాలలోని స్థలాలపై అధి కారుల కన్ను పడింది అక్కడ ఎకరాకు కోట్లపైనే రేటు పలుకుతోంది. ఇక్కడే రియా ల్టర్లకు అద్భుతమైన ఆలోచన తట్టింది అదే చెరువులను కబ్జా చేయడం బరంతీతో నింపడం నాలా కన్వర్షన్ చేయడం మున్సిపల్ పరిధిలో అయితే ముంతకల్ చేయడం వెనువెంటనే ప్లాట్లు చేసి అమ్మడం సొమ్ము చేసుకోవడం ఇక్కడి రాజకీయ నాయకులకు ఇది వెన్నతో పెట్టిన విద్య.చిన్న చితక ద్విచక్ర వాహనాలపై తిరిగే రియల్ ఎస్టేట్ వ్యాపారంతో అనుబంధం ఉన్న రాజకీయ నాయకులు నేడు ఖరీదైన కార్లలో విలాసవంతమైన జీవితాలను గడుపుతున్నారు. తిలాపాపం తలా పిడికెడు అన్న చందనంగా తమకు సహకరించిన వారికి సహకరించినంత స్థాయిలో వాటాలు వేసుకొని స్వపక్షం విప క్షం అని తేడా లేకుండా కలిసి పంచుకుం టున్నారు. ప్రజా ప్రతినిధుల అండదండ లతో కబ్జాలకు పాల్పడిన భూములు నాలా కన్వర్షన్ అయి మున్సిపాలిటీలో సైతం ముంతకిలై ఇంటి నెంబర్లు కేటాయించ బడ్డాయి. ఇలాంటి సంఘటనలు జిల్లా నలు మూలల నిత్యం జరుగుతూనే ఉన్నాయి. సంబంధిత అధికారులకు ఫిర్యాదులు అందినప్పటికీని అధికార ప్రజాప్రతినిధుల అండదండలతో ఈ తాతంగం అంతా కొన సాగుతుండడంతో చర్యలు తీసుకోవడానికి అధికారులు వెనుకడుగు వేస్తున్నారుమరికొందరు అవినీతి అధికారులు తమ స్వామి భక్తిని చాటుకొని ఇచ్చింది పుచ్చుకొని దొంగ చాటుగా వారికి సహకరిస్తూ సూచనలు ఇస్తూ పక్కాగా పని చేసి పెడుతు న్నారు.

జిల్లాలో ఉన్న మొత్తం చెరువులు ప్రస్తుతం మిగిలి ఉన్న చెరువులు1,225 ఉన్నాయి ఈ చెరువులలో దాదాపు ఒక 175 కు పైగా చెరువులు కబ్జాకు గురయ్యాయి ఇటీవల జరిపిన సర్వేలో ఇంచుమించుగా ఈ సంఖ్య స్పష్టమైంది జిల్లాలో చెరువుల కబ్జా పెరిగి నీటి సామర్థ్యం తగ్గితే ఈ ప్రభావం పంట సాగుపై కూడా పడుతుంది పంట సాగు తగ్గే అవకాశం ఉంది 1975 నుండి రికార్డుల తిరిగి సర్వే చేసి చెరువులను

# ముందుకు సాగని..భూ భారతి

**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** ఫిబ్రవరి 8,భూ భారతి చట్టానికి రూల్స్ మరింత ఆలస్యం అవుతున్నాయి. నెలన్నర గడుస్తున్నా ఇంతవరకు ఆ దిశగా అధికారులు కసరత్తు చేయడం లేదని తెలుస్తున్నది. భూ భారతి చట్టం అసెంబ్లీలో ఆమోదం సందర్భంగా 45 రోజుల్లోగా రూల్సీసుకొస్తామని ప్రభుత్వం ప్రకటించింది. పకడ్బందీగా ఉంటాయని తెలిపింది. పోర్టల్?లో కూడా 35 మాడ్యుల్స్?ను ఆరుకు కుదిస్తామని.. ఎలాంటి గందరగోళం లేకుండా రైతులకు యర్ఫ్రెండ్లీగా కొత్త పోర్టల్?ను అందుబాటులోకి తెస్తామని పేర్కొన్నారు. అయితే ఇప్పుడు అదే ధరణి పోర్టల్ భూ భారతి రూల్స్?ను ఆలస్యం చేస్తున్నట్లు తెలుస్తున్నది.ఇప్పటికిప్పుడు కొత్త పోర్టల్?ను రెడీ చేసే అవకాశం లేకపోవడంతో ఉన్న ధరణి పోర్టల్?లోనే మార్పులు చేయాలని నిర్ణయించారు. దీంతో సాఫ్టేర్?లో మార్పులు చేయడం ఇబ్బంది అవుతుందంటూ భూ భారతి రూల్స్?ను కూడా లేట్ చేస్తున్నట్లు చర్చ జరుగుతోంది. రూల్స్?ను తీసుకొస్తే వెంటనే అమల్లోకి తీసుకురావాల్సి ఉంటుందని అధికారులు చెబుతున్నారు. ధరణి పోర్టల్కు భూ భారతి రూల్కు సంబంధం ఉన్నందున రూల్స్ ఫ్రేమ్ చేశాక.. పోర్టల్లో మార్పులు చేయకపోతే ఉపయోగం ఉండదనే పేర్కొంటున్నారు.పోర్టల్కు సంబంధం లేకుండా కూడా కొన్ని మార్గదర్శకాలు అమలు చేయొచ్చని సమాచారం. అయితే అటు ధరణి సాఫ్ట్ వేర్లో మార్పులు చేస్తూ ఇటు భూభారతి చట్టానికి రూల్స్ తీసుకురావడంలో వేగంగా ముందుకు వెళ్లడం లేదనే విమర్శలు వస్తున్నాయి. ధరణి పోర్టల్ యూజర్ ఫ్రెండ్లీగా వస్తే చాలా మంది రైతులకు తిప్పలు తప్పుతాయని అంటున్నారు. పైగా గ్రామాల్లో రెవెన్యూ వ్యవస్థను తిరిగి తీసుకువచ్చే కసరత్తును ప్రభుత్వం ప్రారంభించి వదిలేసింది. రూల్స్లో గ్రామ అధికారులకు కూడా రికార్డుల నిర్వహణ వంటి బాధ్యతలు అప్పగించాల్సి ఉన్నది.రాష్ట్ర ప్రభుత్వం ధరణి పోర్టల్?ను ప్రైవేట్ఏజెన్సీ నుంచి పూర్తిగా ఎన్ఐసీ అధీనంలోకి గత డిసెంబర్ నెలఖారులో తీసుకువచ్చింది. అప్పటి నుంచి సర్వర్ ప్రాబ్లమ్స్?తో ఎన్ఐసీ సతమతవుతున్నది. అప్పటి నుంచి ఏదైనా సమస్యలు వస్తే పరిష్కరించడానికి.. ప్రైవేట్ కంపెనీ ఎన్ఐసీకి పూర్తిగా సహకరించడం లేదు. ఇప్పటికిప్పుడు కొత్త పోర్టల్ సొంతంగా తయారు చేద్దామంటే అదీ కుదరని పరిస్థితి నెలకొన్నది. ధరణి మాదిరి కొత్త పోర్టల్ తయారు చేయాలంటే కనీసం 7 నెలల టైం పడుతుందని అంటున్నారు. ధరణి పోర్టల్?లో భూ భారతి చట్టంలో పేర్కొన్న విధంగా మార్గదర్శకాలు తీసుకువచ్చి మార్పులు చేయాల్సి ఉన్నది. ఇప్పుడున్న చిన్న, చిన్న సమస్యలను పరిష్కరించడమే కష్టంగా ఉన్న టైంలో భూ భారతి రూల్స్ తెచ్చి.. ధరణి సాఫ్టేర్?లో అందుకు అనుగుణంగా మార్పులు చేయడం ప్రభుత్వానికి తలకు మించిన భారంగా మారింది. ఆన్లైన్లో పహాణీ రికార్డుల నిర్వహణ వంటివన్నీ కొత్త చట్టం ప్రకారం చేయాల్సి ఉంది. అయితే ఇందుకు రూల్స్ ప్రధానం కానున్నాయి. 13బీ, 38ఈ, ఓఆర్‌సీ, లావణి పట్టా వంటి మార్గాలలో భూమి వచ్చినప్పుడు పాస్ పుస్తకాలు ఆర్డీఓ ద్వారా ఇచ్చే అవకాశాన్ని కొత్త చట్టం కల్పిస్తోంది. దీనికి రూల్స్ కావాలి. సాదాబైనామాల క్రమబద్ధీకరణకు దరఖాస్తు చేసుకొని ఎదురు చూస్తున్న సుమారు 9 లక్షల పైగా ఉన్న సన్న, చిన్న కారు రైతులకు సంబంధించి కూడా రూల్స్లోనే స్పష్టత దొరకనుంది. గ్రామ కంఠం, ఆబాదీలకు కూడా హక్కుల రికార్డు, ట్రిబ్యునళ్లు, అప్పీళ్ల వ్యవస్థ, ఏ రైతైనా ఆర్థిక ఇబ్బందులు, ఇతర కారణాలతో అప్పీల్ చేసుకోలేని పరిస్థితి ఉంటే, అలాంటి వారికి ప్రభుత్వమే ఉచితంగా న్యాయ సాయం అందించడం వంటివి భూ భారతి చట్టం రూల్స్ లో ముఖ్యమైనవి ఉన్నాయి.

## చర్లగూడెం ప్రాజెక్టు పనులను అడ్డుకున్న స్థానికులు

నల్లగొండ మర్రిగూడెం మండలం, శివన్నగూడెం శివారులోని చర్లగూడెం ప్రాజెక్ట్ పనులను.. నర్సిరెడ్డి గూడెం గ్రామస్థులు అడ్డుకున్నారు. గ్రామానికి చెందిన మాదగోని యాదయ్య కు పూర్తిస్థాయిలో నష్ట పరిహారం ఇవ్వకుండానే, గ్రామము నుంచి పంపిస్తున్నారని ఆరోపించాడు. తనకు చావే శరణ్యమాంటూ పురుగుల మందు, పెట్రోల్ బాటిల్ తో నిరసనకు దిగాడు. ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా తమను ఖాళీ చేయమంటున్నారని.. శివన్నగూడెం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ముంపు గ్రామమైన నర్సిరెడ్డిగూడెం వాసులు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు, కాంట్రాక్టర్ తమను బెదిరిస్తున్నారని ఆరోపించారు. 32 మందికి ఇళ్ల స్థలాలు, 15 మందికి ఆర్ ఆర్ ప్యాకేజీ ఇచ్చే వరకు ఖాళీ చేసే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు

# కరెంట్ కోతలు షురూ...

**హైదరాబాద్,ప్రజాబలం ప్రతినిధి: ఫిబ్రవరి 8,** తెలంగాణ లో విద్యుత్తు కోతలు మళ్లీ మొదలయ్యాయి. ఇవి అనధికారిక కోతలని అంటున్నారు. గతంలో ఎన్నడూ విద్యుత్తు సరఫరాలో అంతరాయం కలిగేది కాదు. కానీ ప్రతి రోజూ విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడుతుంది. హైదరాబాద్ నగరంలో విద్యుత్తు వినియోగం ఎక్కువ కావడంతో ఇక్కడ మాత్రమే అమలు చేస్తున్నారని అనుకోవడం భ్రమే. ఎందుకంటే రాష్ట్ర వ్యాప్తంగా అనధికార కోతలు అమలవుతున్నాయి. విద్యుత్తు సరఫరా సక్రమంగా లేకపోవడంతో ప్రజల్లో అసహనం బయలుదేరింది. నాటి బీఆర్ఎస్ ప్రభుత్వమే విద్యుత్తు సరఫరా విషయంలో బాగుందన్న అభిప్రాయం బలపడే అవకాశాలు క్రమంగా మెరుగవుతున్నట్లు కనిపిస్తుంది. స్థానికసంస్థల ఎన్నికల్లో ఈ విద్యుత్తు కోతల ప్రభావం చూపే అవకాశముంది. మెయిన్ టెయిన్స్ పేరిట ఒక్కో ఏరియాలో మూడు నుంచి నాలుగు గంటల పవర్ కట్ లను విద్యుత్తు శాఖ అధికారికంగా అమలు చేస్తుంది. అదేమంటే చెట్లు నరికివేత, ట్రాన్స్ ఫార్మర్ల మరమ్మతుల పేరు చెప్పి ఒకే ప్రాంతంలో ఒకే నెలలో రెండు మూడు సార్లు విద్యుత్తు కోతలను అమలు చేస్తుండటంతో ఇది మెయిన్ టెయిన్స్ కాదని, కోతల్లో భాగమేనని ప్రజలు ఎక్కువ మంది అభిప్రాయపడుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యుత్తు సరఫరాలో కొంత అంతరాయం ఏర్పడుతుందన్న మాట వాస్తవం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనేక సార్లు విద్యుత్ శాఖ అధికారులను హెచ్చరించినా ప్రయోజనం లేకపోయింది. ఇక రానున్న కాలంలో మరింతగా అనధికార కోతల వేళలు పెరుగుతాయంటున్నారు. అయితే పాలకులు నిరంతరాయం విద్యుత్తు సరఫరా చేస్తున్నామన్న ప్రకటనలు ఆచరణలో కనిపించడం లేదు. గరిష్ట ఉష్ణోగ్రతలు నిన్న ఒక్కరోజులోనే 15, 752 మెగావాట్ల విద్యుతు డిమాండ్ తెలంగాణలో ఏర్పడటంతో అధికారులు కిందా మీదా పడ్డారు. ఫిబ్రవరి నెలలోనే ఎండల తీవ్రత అధికంగా ఉండటంతో గరిష్ట స్థాయిలో అంటే 36 డిగ్రీల వరకూ ఉష్ణోగ్రతలు నమోదు కావడంతో రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ వేసవిని తలపిస్తోంది. జనవరి చివరిలోనే మార్చి, ఏప్రిల్ నెలల్లో మాదిరిగా అధిక డిమాండ్ నమోదైంది. ఇప్పుడు ఫిబ్రవరిలో ఉష్ణోగ్రతలు పెరగడం, యాసంగి పంటల సాగు పుంజుకోవడంతో విద్యుత్ డిమాండ్ భారీగా పెరుగుతున్నది. గతేడాది మార్చిలో గరిష్ట విద్యుత్ డిమాండ్ 15 వేల మెగావాట్లు దాటగా.. ఈసారి జనవరి 31 నాటికే 15,205 మెగావాట్ల డిమాండ్ నమోదైంది. నిరుడు జనవరిలో విద్యుత్ పీక్ డిమాండ్ 13,810 మెగావాట్లు కాగా, ఈ ఏడాది జనవరిలో అంతకంటే 10% ఎక్కువైంది. ఇప్పటివరకు సదరన్ డిస్కం పరిధిలో అత్యధికంగా పీక్ డిమాండ్ 8,679 మెగావాట్లు కాగా.. ఈసారి 9,589 మెగావాట్లకు చేరింది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో పీక్ డిమాండ్ 3,018 మెగావాట్లు కాగా.. ఈయేడు 3,334 మెగావాట్లుగా నమోదైంది. ఇక వేసవి వచ్చేసరికి ఈసారి రాష్ట్ర వ్యాప్తంగా పీక్ డిమాండ్ 17 వేల మెగావాట్లకు చేరవచ్చని విద్యుత్ శాఖ అధికారులు అంచనా వేశారు. సదరన్ డిస్కంలో 10 వేల మెగావాట్లు, గ్రేటర్ పరిధిలో 5 వేల మెగావాట్లకు డిమాండ్ చేరే అవకాశాలు కన్పిస్తున్నాయి. కరెంట్ డిమాండ్ ఎంత పెరిగినా సరఫరా చేసేందుకు విద్యుత్ సంస్థలు సిద్ధంగా ఉండాలని సర్కారు ఆదేశించింది. ప్రస్తుతం రాష్ట్రంలో రోజువారీగా 270 మిలియన్ యూనిట్ల (ఎంయూ)కు పైగా విద్యుత్ వినియోగం జరుగుతోంది. గురువారం 273 ఎంయూలు, శుక్రవారం 277 ఎంయూలు, శనివారం 276 ఎంయూలు.. ఇలా రోజూ కరెంటు వాడకం పెరుగుతున్నది. ఇందులో 90 ఎంయూలకుపైగా జెకో ఉత్పత్తి చేస్తుండగా, సింగరేణి 26 ఎంయూలు, సెంట్రల్ జనరేటింగ్ స్టేషన్ల నుంచి 129 ఎంయూలు, నేషనల్ పవర్ ఎక్స్ఛేంజీ నుంచి 42 ఎంయూలు.. ఇలా రోజువారిగా 287 ఎంయూల వరకు సేకరిస్తున్నారు. ఈ కరెంటుతో నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేస్తున్నారు. ఈ నెలలో యావరేజ్ గా రోజూ 300 ఎంయూలకు పైగా విద్యుత్ వినియోగం జరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. మార్చి నాటికి అది 320 నుంచి 330 ఎంయూలకు చేరవచ్చని చెప్తున్నారు. ఈయేడు యాసంగి సాగు జోరందుకుంది. వానాకాలంలో లేటుగా వర్షాలు కురవడంతో చెరువులు, కుంటలు నిండుకుండల్లా ఉన్నాయి. భూగర్భ జలాలతో బోర్లు రీచార్జ్ అయి నీళ్లు పుష్కలంగా ఉన్నాయి. దీంతో విద్యుత్ వినియోగం పెరుగుతున్నది. రాష్ట్ర ప్రభుత్వం వరికి రూ.500 బోనస్ ఇస్తుండటంతో రైతులు అత్యధికంగా వరి సాగుకు మొగ్గ చూపుతున్నారు. నీళ్లు తక్కువగా ఉన్నవాళ్లు మొక్కజొన్న సాగు చేస్తున్నారు. ఇప్పటికే యాసంగి సీజన్లో పంటల సాగు 60 లక్షల ఎకరాలకు చేరువకాగా, అది 70 లక్షల ఎకరాలు దాటే అవకాశం ఉంది.

జిల్లాలకు నోడల్ ఆఫీసర్లు

మార్చి, ఏప్రిల్ నాటికి రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ రికార్డ్ స్థాయిలో 17 వేల మెగావాట్లు దాటుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. వేసవిలో ఏర్పడే డిమాండ్ కు తగ్గట్టుగా విద్యుత్ వ్యవస్థను ఆధునీకరిస్తున్నారు. అవసరమైన చోట్ల డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ ఫార్మర్లు ఏర్పాటు చేసి, లైన్లను ఆధునీకరిస్తున్నారు. ప్రతి జిల్లాకు నోడల్ ఆఫీసర్లుగా సీనియర్ ఇంజనీర్లను నియమించారు. ఎలాంటి ఇబ్బంది వచ్చినా స్పందించేలా విద్యుత్ కంట్రోల్ రూమ్1912ను పటిష్టం చేశారు. ఇక ఫ్యాన్లు, ఏసీల వాడకం తప్పని సరి అయింది. ఉదయం వేళ చలిగాలుల తీవ్రత కూడా ఎక్కువగా ఉండటంతో గీజర్ల వాడకం పెరిగిపోయింది. దీంతో ఒక్కసారిగా విద్యుత్తు డిమాండ్ పెరిగిపోయింది. దీంతో విద్యుత్తు శాఖ అధికారులు అనధికారిక కోతలను అమలు చేస్తున్నారని ప్రజలు భావిస్తున్నారు. మళ్లీ ఇన్వెర్టర్ల కాలం వచ్చేసిందంటూ నెట్టింట కామెంట్స్ వినపడుతున్నాయి. విద్యుత్తు సరఫరా సక్రమంగా లేకపోతే మాత్రం రేవంత్ సర్కార్ కు బ్యాడ్ నేమ్ మాత్రం వచ్చి ఎన్ని పథకాలు అమలు చేసినా తుడిచిపెట్టుకుపోతుందన్న వ్యాఖ్యలు సొంత పార్టీ నుంచే వినిపిస్తున్నాయి. మరి రేవంత్ రెడ్డి ఇప్పటికైనా విద్యుత్తు విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకుని వేసవిలో విద్యుత్తు సరఫరాలో అంతరాయం లేకుండా అధికారులను

# మేడిబావి ప్రాంతంలో పర్యటించిన కార్పొరేటర్ డాక్టర్ సామల హేమ

**సికింద్రాబాదప్రజాబలం ప్రతినిధి:**సికింద్రాబాద్ కార్పొరేటర్ డాక్టర్ సామల హేమ మేడిబావి ప్రాంతంలో వాటర్ వర్క్స్ అధికారులతో కలిసి పర్యటించారు. స్థానికుల ఫిర్యాదు మేరకు ప్రతిరోజూ రెగ్యులర్ గా డ్రైనేజీ ఓవర్ ఫ్లో అవుతుంది అని కార్పొరేటర్ డాక్టర్ సామల హేమ దృష్టికి తీసుకురాగా స్పందించిన ఆమె ఆ ప్రాంతంలో అధికారులతో పర్యటించి డ్రైనేజీ లైన్ ను పరిశీలించి సమస్యను గుర్తించారు. ఈ సందర్భంగా యాక్షన్ ప్లాన్ చేయాలని అధికారులను ఆదేశించారు. నూతన డ్రైనేజీ లైన్ కి ప్రపోజల్స్ తయారు చేయాలని సూచించారు. వీలైనంత త్వరగా డ్రైనేజీ లైన్ పనులకు నిధులు మంజూరు అయ్యేలా కృషి చేయాలని అధికారులను కోరారు. త్వరగా పనులు పూర్తి ఓవర్ ఫ్లో కాకుండా శాశ్వత పరిష్కారం అయ్యేలా కృషి చేస్తామని ఆమె స్థానికులకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా స్థానికులతో మాట్లాడుతూ వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఏదైనా సమస్య ఉంటే మా దృష్టికి తీసుకురావాలని కోరారు. రేవంత్ రెడ్డి పాలనలో ఫించన్లు,డబుల్ బెడ్రూమ్ ఇళ్లు ఆశ చూపారని మాకు ఎలాంటి స్కీమ్ వర్తించలేదని కార్పొరేటర్ దృష్టికి తీసుకురాగా ప్రజల తరఫున మేము ప్రశ్నిస్తూనే ఉన్నామని మీ సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ మేనేజర్ కుషాల్ తదితరులు పాల్గొన్నారు

# అరవింద్ కేజ్రీవాల్ ఓటమి.. ఢిల్లీ ఎన్నికల్లో సంచలనం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8,(న్యూస్ పల్స్) ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో సంచలనాలు చోటు చేసుకుంటున్నాయి. ఆమ్ ఆద్మీ పార్టీ నేషనల్ కన్వీనర్, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ఓటమి పాలయ్యారు. న్యూఢిల్లీ నియోజకవర్గంలో పోటీ చేసిన అరవింద్ కేజ్రీవాల్.. బీజేపీ అభ్యర్థి పర్వేష్ వర్మ చేతిలో పరాజయం పాలయ్యారు. 3182 ఓట్ల తేడాతో కేజ్రీవాల్‌ను పర్వేష్ వర్మ ఓడించారు. మరోవైపు.. ఢిల్లీ మాజీ ఉపముఖ్యమంత్రి మనీష్ సిసోడియా, మాజీ మంత్రి సత్యేందర్ జైన్ కూడా ఓటమి చెందారు. ఢిల్లీ మద్యం పాలసీ కేసులో భాగంగా అరెస్ట్ అయి జైలుకు వెళ్లిన ఈ ముగ్గురు నేతలు ఓటమి పాలు కావడం.. ఆ పార్టీని కోలుకోలేని దెబ్బకొట్టినట్లయింది. ఈ ముగ్గురు నేతలు ఎన్నికల కౌంటింగ్ ప్రారంభం నుంచి ఓసారి ఆధిక్యంలోకి.. మరోసారి వెనుకంజలోకి వెళ్లడం గమనార్హం.మరోవైపు.. జంగ్‌పురా నియోజకవర్గం నుంచి పోటీ చేసిన మనీష్ సిసోడియా కూడా ఘోర పరాజయాన్ని మూటగట్టుకున్నారు. బీజేపీ అభ్యర్థి తర్వీందర్ సింగ్ మార్వా చేతిలో మనీష్ సిసోడియా ఓడిపోయారు. ఇక షాకూర్ బస్తీ నియోజకవర్గం నుంచి పోటీ చేసిన మరో మాజీ మంత్రి సత్యేందర్ జైన్ కూడా ఘోర ఓటమిని చవి చూశారు. దాదాపు 20 వేల ఓట్ల తేడాతో బీజేపీ అభ్యర్థి కర్నైల్ సింగ్ చేతిలో సత్యేందర్ జైన్ పరాభవం పాలయ్యారు.ఢిల్లీ మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌ను ఓడించిన పర్వేష్ వర్మ.. బీజేపీ ముఖ్యమంత్రి రేసులో ఉండటం గమనార్హం. ఢిల్లీలో బీజేపీ గెలుపు ఖరారు కావడంతో.. అరవింద్ కేజ్రీవాల్‌ను ఓడించిన పర్వేష్ వర్మకు సీఎం సీటు దక్కే అవకాశాలు ఉన్నాయని బీజేపీ వర్గాల్లో తెగ చర్చ జరుగుతోంది. ఢిల్లీలో ఆమ్‌ఆద్మీపై బీజేపీ దూకుడుగా ప్రచారం చేసింది. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో విపక్షాల అనైక్యత కూడా బీజేపీకి కలిసివచ్చింది. ఇండియా కూటమి ఓట్ల చీలికతో బీజేపీ లాభపడింది. ఆమ్‌ఆద్మీకి, కాంగ్రెస్‌కి కలిపి 50శాతం వరకు ఓట్ షేరింగ్ వచ్చాయి. కానీ విడివిడిగా పోటీపడటంతో ఆమ్‌ఆద్మీ ఓడిపోయింది. బీజేపీ కంటే ఇండియా కూటమికి ఎక్కువ ఓట్లు వచ్చినా విడిగా పోటీచేయడం వల్ల ఫలితం మారింది.ఈ నేపథ్యంలోనే బీజేపీ అగ్రనేత, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాతో పర్వేష్ వర్మ భేటీ కావడం ఇప్పుడు ఢిల్లీ రాజకీయాల్లో కీలక పరిణామంగా మారింది. దీంతో ఢిల్లీ సీఎం ఆయనే అనే ఊహాగానాలకు బలం చేకూరింది.

**ఒమర్ అబ్దుల్లా ట్వీట్**

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ప్రారంభ ట్రెండ్స్‌లో, భారతీయ జనతా పార్టీ మెజారిటీ సాధిస్తున్నట్లు కనిపిస్తోంది. అదే సమయంలో, ఆమ్ ఆద్మీ పార్టీ బీజేపీ నుంచి గట్టి పోటీని ఎదుర్కొంటోంది.బీజేపీ 43 స్థానాల్లో, ఆప్ 26 స్థానాల్లో ఆధిక్యంలో ఉన్నాయి. కాంగ్రెస్ ఒక స్థానంలో ఆధిక్యంలో ఉంది. ఢిల్లీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి 36 సీట్లు అవసరం. ఈ నేపథ్యంలో ఢిల్లీలో ప్రభుత్వ ఏర్పాటుకు కావల్సిన మేజిక్ ఫిగర్‌ను బీజేపీ దాటేసినట్లు కనిపిస్తుంది. అయితే తుది ఫలితాల ఏ విధంగా ఉంటాయన్నదీ ఆసక్తికరంగా మారింది.ఢిల్లీ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ ప్రభుత్వం పేలవమైన పనితీరుపై ప్రతిపక్ష వర్గాల మధ్య మేధోమథనం తీవ్రమైంది. ఇండియా అలయన్స్‌లో ముఖ్యమైన భాగస్వామి అయిన నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీ నేత, జమ్మూ కాశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా ఢిల్లీ ఫలితాలపై సోషల్ మీడియా వేదికగా పోస్ట్‌ను పంచుకున్నారు. గతంలో ట్విట్టర్‌లో ఉండే చీ లో ఒక ఐతిట ని షేర్ చేసిన ఒమర్ అబ్దుల్లా, "మీలో మీరు మరింత పోరాడండి" అని రాశారు. దీని ద్వారా, ఎన్నికల సమయంలో ఇండియా అలయన్స్‌లో స్పష్టంగా కనిపించిన విభేదాలపై ఆయన వ్యంగ్య వ్యాఖ్య చేశారు. ఇంకా కొట్లాడుకోండి, ఇంకా దారుణ ఫలితాలు చూస్తారంటూ ఒమర్ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఢిల్లీ ఫలితాలపై స్పందిస్తూ.. రామాయణం వీడియోని షేర్ చేశారు ఒమర్ అబ్దుల్లా..

## బీజేపీకి చంద్రబాబు బూస్ట్...

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8, (న్యూస్ పల్స్) ఢిల్లీ ఎన్నికల ఫలితాలు ఒక్కొక్కటిగా వెలువడుతున్నాయి. బీజేపీ వర్సెస్ ఆమ్ ఆద్మీ పార్టీల మధ్య ఉత్కంఠ భరితంగా ఫలితాలు వెలువడుతున్నాయి. అయితే ఇక్కడే ఏపీ సీఎం చంద్రబాబు పేరు మార్మోగుతోంది. ఢిల్లీ ఎన్నికలకు బాబు ప్రచారం సాగించిన విషయం తెలిసిందే. బాబు ప్రచారం సాగించిన నియోజకవర్గాల్లో అక్కడి బీజేపీ అభ్యర్థులు ఫలితాలలో ముందంజలో ఉన్నారు. దీనితో ఢిల్లీ ఫలితాలలో బాబు హవా సాగుతోందని అక్కడి మీడియా కోడై కూస్తోంది. మహారాష్ట్ర ఎన్నికలకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రచారం సాగించి బీజేపీకి అక్కడ బూస్ట్ ఇస్తే, ఢిల్లీలో బాబు కూడ బీజేపీకి బూస్ట్ ఇచ్చారని ఆయా పార్టీల క్యాడర్ ప్రచారం సాగిస్తోంది.మహారాష్ట్ర ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటిన విషయం తెలిసిందే. అక్కడి ఎన్నికల ప్రచారంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పాల్గొన్నారు. అక్కడే స్థిరపడ్డ తెలుగువారిని ఉద్దేశించి పవన్ చేసిన ప్రసంగం నాడు వైరల్ గా మారింది. పవన్ చేసిన ప్రసంగమే తమ గెలుపుకు కారణమని అక్కడి ఎమ్మెల్యేలు కూడ పవన్ ఫోటోతో ప్లెక్సీలు కూడ వేశారు. అలా మహారాష్ట్ర ఎన్నికల్లో పవన్ సత్తా చాటితే, ఢిల్లీ ఎన్నికల్లో సీఎం చంద్రబాబు హవా సాగిందని ప్రచారం ఊపందుకుంది.ఢిల్లీ ఎన్నికలను బీజేపీ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న విషయం అందరికీ తెలిసిందే. ఆమ్ ఆద్మీ వర్సెస్ బీజేపీ మధ్య ఎన్నికల సమరం రసవత్తరంగా సాగింది. అయితే ఇక్కడే ఢిల్లీలో స్థిరపడ్డ తెలుగువారిని ఆకర్షించేందుకు బీజేపీ పెద్ద ప్లాన్ వేసింది. మహారాష్ట్ర లో పవన్ ను రంగంలోకి దింపిన బీజేపీ, ఢిల్లీ ప్రచారానికి సీఎం చంద్రబాబును రంగంలోకి దింపింది. ఢిల్లీలోని షాదారా, విశ్వాస్ నగర్, సంగం విహార్, సహద్ర వంటి ప్రాంతాల్లో బీజేపీకి మద్దతుగా ప్రచారం సాగించారు బాబు. ఈ నేపథ్యంలో బాబు ట్రెండ్ తో ఆయా స్థానాల్లో బీజేపీ అభ్యర్థులు ఫలితాలలో ముందంజలో ఉన్నారట.బాబు తన ప్రచారంలో.. బీజేపీ చేపట్టిన అభివృద్ధి పథకాలపై ప్రసంగించారు. అలాగే గత ప్రభుత్వ హయాంలో ప్రజలు ఎన్నో సమస్యలు ఎదుర్కొన్నారని, కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీకి పట్టం కట్టాలని బాబు ప్రచారం సాగించారు. తెలుగు వారు స్థిరపడ్డ ప్రాంతాలు కావడంతో బాబు చేసిన ప్రచారం బీజేపీకి బూస్ట్ ఇచ్చిందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. మొత్తం మీద ఏపీ సీఎం చంద్రబాబు ఢిల్లీ ఫలితాలలో తన మార్క్ చూపినట్లేనని ప్రచారం సాగుతోంది.

## ఢిల్లీలో బీజేపీ ఘన విజయం పట్ల గంగాధరలో బీజేపీ నాయకుల హర్షాతిరేకాలు



చొప్పదండిఢిల్లీలో బీజేపీ పార్టీ ఘన విజయం సాధించిన సందర్భంగా, కరీంనగర్ జిల్లా గంగాధర మండలం మధురా నగర్ చౌరస్తాలో మండల అధ్యక్షులు పంజాల ప్రశాంత్ గౌడ్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సంబరాలు నిర్వహించారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షులు పంజాల ప్రశాంత్ గౌడ్ మాట్లాడుతూ, "ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంపై నమ్మకంతో ఢిల్లీ ప్రజలు బీజేపీకి అపూర్వ విజయాన్ని అందించారు. ఢిల్లీ అభివృద్ధి కోసం ప్రజలు బీజేపీకి మద్దతు తెలిపారు" అని పేర్కొన్నారు.అలాగే, "ఆమ్ ఆద్మీ పార్టీ లిక్కర్ స్కాంలో ఇరుక్కొని పరిపాలనను పూర్తిగా అవినీతిమయం చేసిందని తెలిపారు.దాంతో, ఢిల్లీ ప్రజలు ఆ పార్టీకి తగిన గుణపాఠం చెప్పారు. ఇండియా కూటమి పేరుతో కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలోకి వస్తామని చెప్పినా, ఢిల్లీలో ఒక్క సీటు కూడా గెలవలేకపోయింది. ఇది కాంగ్రెస్ పార్టీ రోజురోజుకు క్షీణిస్తుందనడానికి మరో ఉదాహరణ" అని ఆయన వ్యాఖ్యానించారు.రాబోయే రోజుల్లో తెలంగాణలో కూడా బీజేపీ జెండా ఎగరడం ఖాయం. ఢిల్లీలో సాధించిన ఘన విజయాన్ని మాదిరిగానే రాబోయే తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల్లో, అలాగే కరీంనగర్ పట్టభద్రుల మరియు టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా బీజేపీ అభ్యర్థులు విజయం సాధిస్తారని" మండల అధ్యక్షులు ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి దళిత మోర్చా అధికార ప్రతినిధి మల్యాల వినయ్ సాగర్, సదాల భాస్కర్,శ్రీపతి రాజేంద్రప్రసాద్,రేండ్ల శ్రీనివాస్,ఆళ్ల విజయేందర్ రెడ్డి, తాళ్ల రాజశేఖర్,ఆకుల మనోహర్ దయ్యాల ప్రణయ్,మల్యాల పోచయ్య,రాజు,బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాగూర్ సినిమా రిపీట్

**కుకట్‌పల్లి ప్రజాబలం ప్రతినిధి:**హైదరాబాద్ మియాపూర్ మానగూడ లో సిద్ధార్థ న్యూరో హాస్పిటల్ లో ఠాగూర్ సినిమా సీన్ రిపీట్ అయింది. చనిపోయిన శవానికి సిద్ధార్థ న్యూరో హాస్పిటల్ సిబ్బంది ట్రీట్మెంట్ చేసారు. సుహాసిని (26) కళ్ళు తిరిగి పడిపోతే కడప హాస్పిటల్ నుండి ట్రీట్మెంట్ కోసం సిద్ధార్థ న్యూరో హాస్పిటల్ కి బంధువులు తీసుకువచ్చారు. కానీ నెల రోజుల నుండి పేషెంట్ కి ట్రీట్మెంట్ చేస్తున్నానని అని నమ్మబలికి 12,50,000 బిల్ కట్టించుకున్నారు. ఇంక బ్యాలెన్స్ 5లక్షలు బిల్ పే చేయండి. రోగి బతుకుతుంది అని నమ్మబలికారు. కానీ శనివారం ఉదయం బిల్ ఏం పే చేయవద్దు..తీసుకుపోయి నిమ్స్ లో జాయిన్ చేస్కోండి అని హాస్పిటల్ యాజమాన్యం చెప్పేసింది. నిమ్స్ కి తరలిస్తే రోగి చనిపోయింది అని చెప్పాడం తో మృతదేహాన్ని తిరిగి సిద్దార్థ్ హాస్పిటల్ కు బంధువులు తెచ్చారు. హాస్పిటల్ ముందు ధర్నాకు దిగారు. ..

## పక్కా ప్లాన్... మధ్య తరగతి ప్రజలు కమలానికి కలిసొచ్చిన కాలం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8, (న్యూస్ పల్స్) మూడు పర్యాయాలు దేశంలో అధికారాన్ని దక్కించుకున్నా? దేశ రాజధాని ఢిల్లీలో మాత్రం జెండా ఎగరవేయలేకపోయిన భారతీయ జనతా పార్టీ.. ఈసారి మాత్రం అనుకున్న లక్ష్యాన్ని చేరుకుంది. మూడోసారి అధికారంలోకి వచ్చినప్పటి నుంచే ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపు కోసం పక్కా ప్రణాళికతో ముందుకు సాగిన బీజేపీ.. ఈసారి ఆప్‌కు ఏ మాత్రం ఛాన్స్ ఇవ్వకుండా అధికారాన్ని తమ సొంతం చేసుకుంది. ఇందుకోసం పక్కా సోషల్ ఇంజినీరింగ్ చేపట్టడంతో పాటు ఆప్‌కు ధీటుగా హామీలను ఇచ్చింది కమలం పార్టీ.ఇక ఇండియా కూటమి చీలిక కూడా ఢిల్లీలో ఆప్‌కు నష్టం కలిగించిందని ఫలితాల సరళి స్పష్టం చేస్తోంది. ఈ ఎన్నికల్లో ఆప్‌తో పొత్తుకు కాంగ్రెస్ ముందుకొచ్చినా.. అందుకు కేజ్రీవాల్ నో చెప్పారు. దీంతో కాంగ్రెస్ సొంతంగా పోటీ చేసింది. దాదాపు 7శాతానికి పైగా ఓటింగ్‌ను దక్కించుకుంది. ప్రభుత్వ వ్యతిరేక ఓటును కాంగ్రెస్ ఎంతో కొంత చీల్చడం కూడా బీజేపీకి కలిసొచ్చింది. ఆప్, కాంగ్రెస్‌కి కలిపి 50శాతం వరకు ఓట్ షేరింగ్ వచ్చినట్టు కనిపిస్తోంది. ఇక సొంతంగా పోటీ చేసిన బీజేపీ 48శాతం ఓట్లతో 40కి పైగా సీట్లను గెలుచుకుంది. బీజేపీ కంటే ఇండియా కూటమికి ఎక్కువ ఓట్లు వచ్చినా విడివిడిగా పోటీచేయడం వల్ల గెలుపు సాధ్యంకాలేదు.ఇక గెలుపు కోసం క్షేత్రస్థాయిలోనూ బీజేపీ పక్కా వ్యూహంతో ముందుకు సాగింది. ప్రతి బూత్‌లో కనీసం 50శాతం ఓట్లు సాధించేలా కార్యకర్తలకు లక్ష్యాన్ని నిర్దేశించింది. అసెంబ్లీ స్థాయిలో గతంలో సాధించిన కంటే 20 వేల ఓట్లను అధికంగా సాధించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ మేరకు పార్టీ నాయకులకు, కార్యకర్తలకు అధిష్ఠానం దిశానిర్దేశం చేసింది. గత కొన్ని నెలలుగా బూత్ స్థాయిలో ఓటర్ల జాబితాను బీజేపీ క్షుణ్ణంగా పరిశీలించింది. పార్టీ అనుకూల, వ్యతిరేక ఓటర్లపై కచ్చితమైన అంచనాకు వచ్చింది. తద్వారా వ్యతిరేక ఓటర్లను తమవైపు ఆకర్షించేందుకు వారితో చర్చలు జరిపేందుకు ఆ పార్టీకి అవకాశం దక్కింది.ఇక కరోనా సమయంలో ఇతర రాష్ట్రాలకు చెందిన చాలా మంది ఢిల్లీ వదలి తమ స్వస్థలాలకు వెళ్లిపోయారు. ఓటర్ల జాబితా ప్రకారం పార్టీ కార్యకర్తలు వారందరికీ ఫోన్లు చేసి ఓటు వేసేందుకు పిలిపించారు. వీరిలో ప్రధానంగా ఉత్తర్రప్రదేశ్, బిహార్, ఝార్ఖండ్, ఉత్తరాఖండ్ నుంచి వచ్చి దిల్లీలో ఉంటున్న ప్రజలపై బీజేపీ దృష్టి సారించింది. వారి ఓట్లను చాలా కీలకంగా భావించిన పార్టీ అధిష్ఠానం ఆయా రాష్ట్రాలకు చెందిన నేతలను ప్రచారకర్తలుగా నియమించింది. ఇది కూడా బీజేపీ గెలుపులో కీలకమనే చెప్పాలి.బూత్, నియోజకవర్గ స్థాయిలో పరిస్థితులను గమనించేందుకు జాతీయ స్థాయి నాయకులకు పార్టీ అధిష్ఠానం కీలక బాధ్యతలు అప్పగించింది. కేంద్ర మంత్రులు, పక్క రాష్ట్రాల్లోని పార్టీ ముఖ్య నేతలకు నిర్దిష్టమైన బాధ్యతలు అప్పగించింది. కేంద్రమంత్రులు ఒక్కొక్కరికీ రెండు నియోజకవర్గాలను కేటాయించి అక్కడ తీసుకుంటున్న ప్రతి నిర్ణయానికీ వారే బాధ్యులని స్పష్టం చేసింది. క్షేత్ర స్థాయిలో పని చేసే బృందం ప్రతిరోజూ అధిష్ఠానానికి నివేదిక ఇచ్చేలా స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది. రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గాన్ని ఃఏఖ కొన్ని క్లస్టర్లుగా విభజించింది. వీటిలో మురికివాడలు, అనధికార కాలనీలు, వీధి వ్యాపారులు ఎక్కువగా నివసించే ప్రాంతాలపై దృష్టి సారించింది. ప్రతి ఇంటికీ వెళ్లి వారి సమస్యలు తెలుసుకొని, అధికారంలోకి వస్తే వాటిని పరిష్కరిస్తామని స్పష్టమైన హామీలు ఇస్తోంది. ఈ ప్రక్రియలో ఆర్ఎస్ఎస్ కీలకంగా వ్యవహరించింది.ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో కమల వికాసానికి ఆ పార్టీ ఆ ఇచ్చిన హామీలు అత్యంత కీలకమని చెప్పాలి. గతంలో ఎన్నడూ లేని విధంగా సంక్షేమానికి పెద్ద పీట వేస్తూ తమ మేనిఫెస్టోనూ ప్రకటించింది బీజేపీ. ఓటర్లను తమ వైపు తిప్పుకునేందుకు మూడు విడతల్లో మేనిఫెస్టో ప్రకటించిన కమలం పార్టీ ఎన్నడూ లేనంతగా హామీల వర్షం కురిపించింది. పేద కుటుంబాలకు 500 రూపాయలకే వంట గ్యాస్ సిలిండర్, గర్భిణీలకు 21 వేల ఆర్థిక సాయం, సీనియర్ సిటిజన్లకు రూ. 2,500 పెన్షన్, వితంతువులు, నిరుపేద మహిళల రూ. 2,500 పెన్షన్, అటల్ క్యాంటీన్లతో 5 రూపాయలకే భోజనం, ఆటో–టాక్సీ డ్రైవర్లకు సంక్షేమ బోర్డు, రూ. 10 లక్షల జీవిత బీమా, గృహ కార్మికులకు సంక్షేమ బోర్డు, రూ. 10 లక్షల జీవిత బీమా, ఢిల్లీ ప్రభుత్వ ఉద్యోగాల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్లు, స్వయం సహాయక బృందాల్లో పనిచేసే మహిళలకు ?1 లక్ష వరకు వడ్డీ లేని రుణాలు వంటి హామీలతో ఓటర్లను ఆకట్టుకుంది. వీటితో పాటు యమునా నది ప్రక్షాళన వంటి మరికొన్ని హామీలు ఇచ్చింది.కేంద్ర బడ్జెట్‌లో పన్ను మినహాయింపుల అంశం మధ్యతరగతి ఓటర్లు బీజేపీ వైపు మొగ్గేలా చేసినట్టు ఫలితాల సరళిని బట్టి అర్థమవుతోంది. మధ్యతరగతి ఎక్కువగా ఉన్న ఢిల్లీలో బీజేపీకి స్పష్టమైన మెజారిటీ దక్కింది. ఇక ఆప్ ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకత కూడా బీజేపీకి బాగానే కలిసొచ్చింది. ఢిల్లీ లిక్కర్‌స్కామ్, శీష్‌మహల్ వివాదం, అవినీతి, యమునా కాలుష్యం వివాదం ఆప్‌కు ఉన్న క్లీన్ ఇమేజ్‌ను దెబ్బతీసింది. దీనికి తోడు కేజ్రీవాల్ మానసపుత్రికలైన మొహల్లా హాస్పిటల్స్, ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యకు ఈసారి ఓటర్లు పట్టం కట్టలేదు

## హెబ్రోన్ చర్చి పై తీన్మార్ మల్లన్న దాడి ఖండించిన క్రైస్తవ సంఘాలు



**ముషీరాబాద్‌పజాబలం ప్రతినిధి:** హైదరాబాద్ ముషీరాబాద్ లోని హెబ్రోన్ చర్చి పైన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఆయన అనుచరులతో కలిసి దాడి చేయడాన్ని ఓయూ విద్యార్థి సంఘాలు, క్రైస్తవ సంఘాలు తీవ్రంగా ఖండించాయి. ఈ మేరకు ఉస్మానియా యూనివర్సిటీలోని ఆర్ట్స్ కళాశాల వద్ద ప్లకార్డులు పట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. గడ్డం అశోక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. చర్చిలో ఆధిపత్యం చలాఇస్తున్న ఒక వర్గం దగ్గర మల్లన్న డబ్బులు తీసుకొని ప్రార్థన చేస్తున్న క్రైస్తవులపై పాస్టర్లపై దాడి చేశారని ఆరోపించారు. ఎమ్మెల్సీ అయినంత మాత్రాన ప్రభుత్వ ఆధీనంలో లేని ప్రైవేటు స్థలానికి సంబంధించిన దాంట్లో తీన్మార్ మల్లన్న ఇన్వాల్వ్ అయి క్రైస్తవుల మీద ఎలా దాడి చేస్తారని ప్రశ్నించారు.



## ఢిల్లీ ఫలితాలు మోదీపై ప్రజల విశ్వాసానికి నిదర్శనం –ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

అమరావతి మోదీ లక్ష్యాలను అందుకోవడంలో ఢిల్లీ పాత్ర కీలకం ఢిల్లీలో బీజేపీ విజయం శుభపరిణామమిన ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. డబుల్ ఇంజిన్ సర్కార్ ద్వారానే అభివృద్ధి సాధ్యం. బీజేపీ హామీలను ప్రజలు నమ్మారు. మిత్రపక్ష నాయకులకు అభినందనలని అన్నారు.

# సి సి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ

## ఐదు లక్షలు ఎంపీపీ నిధులతో సి సి రోడ్డు

### కార్యక్రమం లో పాల్గొన ఎంపీపీ భర్త కేడీసీసీ మాజీ డైరెక్టర్ దాసరి లుముంబ వెల్లమకూరు సర్పంచ్ భాస్కర్

దేవనకొండ ఫిబ్రవరి 8 దేవనకొండ మండల వ్యాప్తంగా ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యం అని దేవనకొండ ఎంపీపీ భర్త కేడీసీసీ మాజీ డైరెక్టర్ దాసరి లుముంబ అన్నారు. శనివారం మండల పరిధిలోని వెల్లమకూరు మజారా గ్రామమైన సింగవరం లో గ్రామ సర్పంచ్ భాస్కర్ ఆధ్వర్యంలో



ఎంపీపీ నిధులతో ఐదు లక్షల రూపాయల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణం పనులకు భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మౌలిక వసతుల కల్పన ధ్యేయంగా పని చేస్తామన్నారు.



# ఆప్ ను ఊడ్చిపారేశాం

### ఢిల్లీ మాదే... తెలంగాణలోని ఎమ్మెల్సీ సీట్లూ మావే...

### కేంద్ర మంత్రి బండి సంజయ్

**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:**తెలంగాణ మేధావులారా...ఆలోచించి ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటేయాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ పిలుపునిచ్చారు. 'అక్రమ దందాలతో, అక్రమాలతో జైలుకు పోయిన నాయకుడు మాకొద్దు. నీతివంతమైన మోదీ పాలన ఢిల్లీలోనూ రావాలని ప్రజలు ఆకాంక్షించారు. అందుకే చీపురుతోనే ఆప్ పార్టీని ఊడ్చి పారేశారు. తెలంగాణలోని ఎమ్మెల్సీ సీట్లూ మావేనని అన్నారు.

# సంత్ సేవలల్ మహారాజ్ జయంతిని ఘనంగా నిర్వహించుకుందాం. ఎమ్మెల్యే మేఘ రెడ్డి



**వనపర్తి. ప్రజాబలం ప్రతినిధి:**ఈనెల 15న గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవాలల్ జయంతి వేడుకలను వనపర్తి జిల్లాలో ఘనంగా నిర్వహించుకుందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి అధ్యక్షతన సంత్ శ్రీ సేవాలాల్ 286వ జయంతి వేడుకల నిర్వహణ పై గిరిజన నాయకులతో సమిక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేవాలాల్ జయంతి వేడుకలను పార్టీలకతీతంగా ఘనంగా నిర్వహించేందుకు ప్రణాళికలు చేయాలని సూచించారు.

ఇందులో గిరిజన సంఘాల నాయకులు, ఉద్యోగులు బాధ్యతలు తీసుకొని గిరిజన సాంప్రదాయబద్ధంగా, భక్తిశ్రద్ధలతో సేవాలాల్ మహారాజ్ కు పూజలు నిర్వహించేవిధంగా చూడాలన్నారు. అధికారులు, గిరిజన సంఘం నాయకులు సమన్వయంతో పని చేసి విజయవంతం చేయాలని సూచించారు..

రాష్ట్ర ప్రభుత్వం ద్వారా సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించేందుకు నిర్ణయించి వేడుకల నిర్వహణకు వనపర్తి జిల్లాకు రూ. 2.68 లక్షలు మంజూరు చేయడం జరిగింది. దీనికి అనుగుణంగా కార్యక్రమ నిర్వహణకు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి నిర్వహణ కమిటీని ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది.

నిర్వహణ కమిటీకి స్థానిక శాసన సభ్యులు అధ్యక్షులు గాను, జిల్లా పౌర సంబంధాల అధికారి కన్వీనర్, అదనపు కలక్టర్, గిరిజన సంక్షేమ శాఖ అధికారి, స్థానిక తహసీల్దార్, ఎంపీడీఓ సభ్యులుగా ఉంటారు.

ప్రత్యేక అధికారి జిల్లా పౌర సంబంధాల అధికారి పి. సీతారాం నాయక్, గిరిజన సంక్షేమ శాఖ అధికారి బీరం సుబ్బా రెడ్డి, గిరిజన సంఘం నాయకులు శంకర్ నాయక్, చంద్రు నాయక్, వాల్య నాయక్, గోవింద్ నాయక్, రాధ కృష్ణ, ఆంజనేయులు, అర్జున్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

# నిబద్ధతతో మంచి విలువలను కలిగిన వ్యక్తి సోమరాజు

## గాదిరాజు బాబును పరామర్శించిన మంత్రి నిమ్మల రామానాయుడు



భీమవరం నీతి నిజాయితీ నిబద్ధతతో మంచి విలువలను కలిగిన వ్యక్తి సోమరాజు అని, ఆయన భౌతికంగా లేకపోయినా అందరి మనస్సులోనే ఉన్న వ్యక్తి అని రాష్ట్ర మంత్రి డా నిమ్మల రామానాయుడు అన్నారు. భీమవరం డిఎన్నార్ కళాశాల అసోసియేషన్ సెక్రటరీ అండ్ కరెస్పాండంట్ గాదిరాజు సత్యనారాయణ రాజు (బాబు )ను వారి కుటుంబ సభ్యులను రాష్ట్ర మంత్రి రామానాయుడు శనివారం పరామర్శించారు. బాబు వారి తండ్రి ఈనెల 19న మృతి చెందారు. సోమరాజు (94) చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మంత్రి మాట్లాడుతూ సోమరాజు మంచి మానవతా విలువలు కలిగిన మహోన్నతమైన వ్యక్తి అని సూపెరిండెంటెంట్ ఇంజినీర్ గా రోడ్లు భవనాల శాఖలో గొప్ప సేవలు అందించారని, వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని అన్నారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయకులు కోళ్ల నాగేశ్వరరావు, ఇందుకూరి సుబ్రహ్మణ్యం రాజు, వేంద్ర శ్రీను, రేవు వెంకన్న, రజక కార్పొరేషన్ డైరెక్టర్ ఉప్పులూరి చంద్రశేఖర్, మైలబత్తుల ఐజాక్ బాబు, పాల పెద్ద అబ్బులు, అంగర వెంకట్, చెల్లబోయిన గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఎమ్మెల్సీ ఎన్నికలపై బీజేపీ మేదోమధనం



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** తెలంగాణలో ఎమ్మెల్సీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో బిజెపి తెలంగాణ రాష్ట్ర శాఖ వ్యూహరచనలో నిమగ్నమైంది. ఈ సందర్భంగా హైదరాబాద్లోని గోల్కొండ హోటల్లో కేంద్ర మంత్రి, బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి అధ్యక్షతన పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, అభ్యర్థులు, కీలక నేతలతో సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్,, బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు, మహబూబ్నగర్ ఎంపీ డీకే అరుణ, , బిజెపి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, పార్టీ ఎన్నికల అభ్యర్థులు, ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు. మెదక్, ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు, వరంగల్, ఖమ్మం, నల్గొండ టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ఎన్నికల వ్యూహ రచన రూపొందించేలా ప్రచార కార్యాచరణపై సమగ్రంగా చర్చించారు. పార్టీ ప్రణాళికలు, భవిష్యత్ కార్యాచరణపై సుదీర్ఘంగా చర్చించారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల పక్షాన ఎండగడుతూ, కాంగ్రెస్ సర్కారు మోసాలను ప్రజలకు వివరించేలా ప్రచారాన్ని ఉధృతం చేయడంపై ప్రధానంగా దృష్టి సారించారు.



బీజేపీ పదాధికారుల సమావేశంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి గారు పార్టీ నేతలకు కీలక సూచనలు చేశారు. అదేవిధంగా ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై హర్షం వ్యక్తం చేశారు. దేశ రాజధాని ఢిల్లీ ఎన్నికల ఫలితాలు చూస్తున్నాం. ఎవరు ఊహించని విధంగా భారతీయ జనతా పార్టీకి సానుకూలంగా ఉన్నాయి. ఢిల్లీలో డబుల్ ఇంజిన్ సర్కారు ఏర్పడుతుంది. బిజెపి తెలంగాణ రాష్ట్ర శాఖ తరపున, ప్రజలందరి తరపున ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కి, బిజెపి జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా కి ఈ సందర్భంగా శు భాకాంక్షలు తెలియజేస్తున్నాం. రానున్న రోజుల్లో కర్ణాటక, తెలంగాణలో స్వతంత్రంగా అధికారంలోకి వస్తాం. కేరళ, తమిళనాడులో కూడా బిజెపి బలం పెరిగింది. అదే దిశగా కృషి చేసి తెలంగాణలో మూడు ఎమ్మెల్సీ స్థానాలు గెలవాలి. కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగులకు, యువతకు ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా అమలు చేయలేదు. కాంగ్రెస్ పార్టీ ఉద్యోగుల పట్ల వివక్షతో వ్యవహరిస్తోంది. నిరుద్యోగుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగులు, పట్టభద్రులు, మేధావులు, నిరుద్యోగులు, విద్యార్థులు ప్రతిఒక్కరూ చైతన్యంగా ఆలోచించి ప్రజల పక్షాన నిలుస్తున్న



భారతీయ జనతా పార్టీ ప్రకటించిన ఎమ్మెల్సీ అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఓటుతో గెలిపించి ఆశీర్వదించాలని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కోరారు.

ఈ భేటీ అనంతరం బీజేపీ పదాధికారుల సమావేశం కూడా జరిగింది. ఇందులో ప్రచార వ్యూహాలు, తదితర అంశాలపై చర్చించారు. పార్టీ నేతలు బీజేపీ అభ్యర్థుల విజయమే లక్ష్యంగా విస్తృతంగా ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.





# కాలుజారి బావిలో పడి మహిళ మృతి

తుగ్గలి మండల పరిధిలోని గల రాంపల్లి గ్రామం నందు కాలుజారి బావిలో పడి రాంపల్లి గ్రామానికి చెందిన చాకలి మధులక్ష్మి (42) వైఫ్ ఆఫ్ చాకలి రంగన్న శనివారం రోజున ఉదయం మృతి చెందినట్లు గ్రామ ప్రజలు తెలియజేశారు.కూలి పనికి వెల్లిన చాకలి మధులక్ష్మి నీటి కోసం బావి దగ్గరికి వెల్లి బిందెలో నీళ్లు ముంచుతుండగా ప్రమాదవశాత్తు కాలుజారి బావిలో పడి ఊపిరాడక మృతి చెందినట్లు గ్రామస్తులు తెలియజేశారు.చాకలి మధులక్ష్మి మరదలు హనుమక్క కాపాడాలని ఎంత ప్రయత్నించినా ఫలితం లేకపోయిందని గ్రామ ప్రజలు తెలియజేశారు.

# క్రీడల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట ఎమ్మెల్యే మేఘారెడ్డి.



**వనపర్తి. ప్రజాబలం ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా క్రీడల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేసిందని, యువత ఉన్నత చదువులతోపాటు క్రీడలపై కూడా దృష్టి సారించాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.

వనపర్తి పట్టణం 22వ వార్డు బాలాజీ నగర్ లో నూతనంగా ఏర్పాటుచేసిన బాక్స్ క్రికెట్ క్రీడా ప్రాంగణాన్ని ఆయన శనివారం ప్రారంభించారు.వనపర్తి జిల్లా కేంద్రంలో ఇంత పెద్ద బాక్స్ క్రికెట్ ప్రాంగణాన్ని ఏర్పాటుచేసి క్రీడా శిక్షణను ఇస్తున్న యువకులు చంద్రకాంత్, సాయికాంత్ భాను ప్రకాష్, గిరీష్ లను ఎమ్మెల్యే అభినందించారు.ఆసక్తిగల క్రికెట్ క్రీడాకారులు ఈ క్రీడా ప్రాంగణాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు.క్రీడల వలన జాతీయ అంతర్జాతీయ స్థాయిలోను గుర్తింపు పొందవచ్చునని దాంతో జన్మనిచ్చిన తల్లిదండ్రులకు, సొంత గ్రామానికి పేరు ప్రఖ్యాతలు చేకూరుతాయని ఎమ్మెల్యే అన్నారు. బి×యువకులుఉన్నత ఉద్యోగాల కోసం ప్రయత్నిస్తూనే ఇలాంటి స్వయం ఉపాధి కేంద్రాలను ఏర్పాటు చేసుకోవడం వల్ల భవిష్యత్తు బాగుంటుందని ఆయన అన్నారు.కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయాల చైర్మన్ గోవర్ధన్ సాగర్ జిల్లాయూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్, వనపర్తి పట్టణ మాజీ మున్సిపల్ చైర్మన్ పుట్టపాకుల మహేష్, వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, వనపర్తి మండల మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, మాజీ జెడ్పిటిసి గొల్ల వెంకటయ్య, మాజీ కౌన్సిలర్లు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాచీన నైమిషారణ్య పరిక్రమణ అద్భుతం
## – వేదవ్యాస పీఠాధీశులు అనిల్ కుమార్ శాస్త్రి గురూజీ




దధీచి పరిక్రమణ మహోత్సవం బ్రోచర్ ఆవిష్కరిస్తున్న వీర ధర్మేంద్ర స్వామి, అనిల్ కుమార్ శాస్త్రి గురూజీ, రంజిత్ కుమార్ దీక్షిత్, కృష్ణవేణి శఠకోపన్

**ఖైరతాబాద్ ప్రజాబలం ప్రతినిధి:**ప్రపంచంలో మానవ జీవితం ఉత్కృష్ట మైనదని, మోక్ష మార్గానికి నైమిషారణ్య పరిక్రమణ అద్భుతం అని నైమిషారణ్యం వేదవ్యాస పీఠాధీశులు అనిల్ కుమార్ శాస్త్రి గురూజీ అభిభాషణం చేశారు. దధీచి నైమిషారణ్య పరిక్రమణ మహోత్సవంలో పాల్గొనేందుకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆహ్వానించేందుకు ఆయన శనివారం హైదరాబాద్ వచ్చారు. ఈ సందర్భంగా సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయా వివరాలు వెల్లడించారు.

మార్చి 1వ తేదీ నుంచి 13వ తేదీ వరకు నైమిషారణ్య పరిక్రమణ జరుగుతుందని లక్షలాది భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని మోక్ష పుణ్య ప్రాప్తి పొందాలని అనిల్ కుమార్ శాస్త్రి గురూజీ పిలుపునిచ్చారు. సత్య యుగంలో ప్రజా శ్రేయస్సు లోక కళ్యాణం కోసం తన శరీరాన్ని దానం చేసిన దధీచి మహర్షి 88 వేల మంది ఋషులకు, 33 కోట్ల మంది దేవతలకు ప్రదక్షిణ చేశారని, అదే సంప్రదాయంగా పుణ్య ప్రాప్తి కోసం 84 కోసుల అతి ప్రాచీన పరిక్రమణ కొనసాగుతున్నదని ఆయన వివరించారు. ఈ పరిక్రమణ కార్యక్రమంలో ఋషులు, సాధువులు, గురువులు కూడా భక్తులతో కలసి పాల్గొంటారని, మనసుతో పాటు సంపద ఆరోగ్యం వృద్ధికి దోహదపడుతుందనేది భక్తుల నమ్మకం అని అనిల్ కుమార్ శాస్త్రి గురూజీ తెలిపారు. పరిక్రమణ మహోత్సవం ప్రతి రోజు ఉదయం 7 గంటలకు ప్రారంభమై సాయంత్రం 4 గంటలకు ఆయా ప్రాంతాల్లో ఏర్పాటు చేసే వసతి గుడారాలకు చేరుకుంటారని చెప్పారు. భక్తులకు బోలెరో వాహనాలు ఏర్పాటు చేస్తారు. వసతి భోజన సౌకర్యం తో పాటు సాయంత్రం నుంచి కీర్తనలు, భజనలు, ప్రవచనాలు సాంస్కృతిక ప్రదర్శనలు కూడా ఏర్పాటు చేస్తున్నట్లు కన్వీనర్ రంజిత్ కుమార్ దీక్షిత్ తెలిపారు. ఈ సమావేశంలో కర్ణాటక మాణికేశ్వరి మాతాజీ శిష్యులు వీర ధర్మేంద్ర స్వామి, వేదవ్యాస పీఠం అధికార ప్రతినిధి కృష్ణవేణి శఠకోపన్ పాల్గొన్నారు. పరిక్రమణ అన్నదానం ఇతరత్రా వ్యయం కోసం దాతలు ముందుకు రావాలని కోరారు. పరిక్రమణలో పాల్గొనే ఆసక్తిగల భక్తులు వారు 9919922869, 9936285629 ఫోన్ నంబరులో సమాచారం ఇస్తే తగిన వసతి భోజన ఏర్పాట్లు చేస్తారని వీర ధర్మేంద్ర స్వామి తెలిపారు.

## డిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు బిజెపి కి చారిత్రాత్మక విజయం.
## బిజెపి శ్రేణుల విజయోత్సవ సంబరాలు.






**గజ్వేల్ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి :–** మెదక్ జిల్ల తూప్రాన్ లో బిజెపి విజయొచ్చావ వేడుకలు భారీ బాణసంచా పేల్చి మిఠాయిలు పంచిన బిజెపి శ్రేణులు భారతీయ జనతా పార్టీ డిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలలో 27 ఏళ్ల తర్వాత విజయభేరి మోగించి చారిత్రాత్మక ఘన విజయాన్ని అందించి కాషాయ జండా ఎగరవేసిందని బిజెపి పట్టణ అధ్యక్షులు భూమన్న గారి జానకిరామ్ గౌడ్ అన్నారు. శనివారం తూప్రాన్ తహసీల్దార్ కార్యాలయం ఎదుట రోడ్డు పై భారీ బాణసంచా పేల్చి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1998 లో సుష్మా స్వరాజ్ డిల్లీ సిఎం గా పనిచేసి అనేక అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన ఘనత ఆమె కే దక్కుతుందన్నారు. ఆప్ పార్టీ సిఎం, ఉప ముఖ్యమంత్రి, మొత్తం డిల్లీ నీ భ్రష్టు పట్టించిన అవినీతి కి పాల్పడి, ప్రజల తిరస్కారానికి గురై ఓటమి పాలైనారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో భూమన్నగారి జానకిరామ్ గౌడ్, బండారు దుర్గారాజు యాదవ్, రామునిగారి మహేష్ గౌడ్, సిద్ధిరాములు యాదవ్, కే.ఆంజనేయులు గౌడ్, తాటి విఠల్, కే.మధుసూదన్ గౌడ్, ప్రింటింగ్ మధు, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సీఐ భార్యను విచారించిన పోలీసులు

**నల్గొండ ప్రజాబలం ప్రతినిధి:** శాలిగౌరారం మండలం, ఊటుకూరులో ఉద్రిక్తత శుక్రవారం అర్ధరాత్రివరకు ఉద్రిక్తత నెలకింది. అబిడ్స్ లో సీఐ గా పనిచేస్తున్న కుంభం నరసింహకు, అతని తన భార్య సంధ్య కు కొంతకాలంగా కుటుంబ గొడవలు కొనసాగుతున్నాయి. తన బిడ్డను భార్య కిడ్నాప్ చేసిందని సిఐ సరూర్నగర్ పిఎస్ లో భార్యపై కేసు పెట్టాడు. పోలీసులు ఊటుకూరుకు చేరుకొని రెండు గంటలుగా భార్య సంధ్యని విచారించారు. పాప తన వద్ద ఉందని చెప్పి, పోలీసులకు చూపించినప్పటికి తనను వేధిస్తున్నారని భార్య సంధ్య ఆవేదన వ్యక్తం చేస్తోంది. తన భర్త అదనపు కట్నం కోసం వేధిస్తూ.. పిల్లలను దూరం చేస్తున్నాడని భార్య ఆరోపించింది. భార్యాభర్తల వ్యవహారంపై కోర్టులో కేసు నడుస్తుందని తెలిపింది. తన భర్త అబిడ్స్ సిఐ కుంభం నరసింహ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది. ..

## ఊరినే తాకట్టు పెట్టిన వ్యక్తుల కు రిమాండ్ విధించిన కోర్టు

ఒంగోలు – పుల్లల చెరువు గ్రామాన్నే తన పేరుతో ఆన్లైన్ చేయించుకొని బ్యాంకులో తాకట్టు పెట్టి రుణం పొందిన ఇద్దరు వ్యక్తుల పై కేసు నమోదైంది. పుల్లలచెరువు మండలం సిద్దెనపాలెం గ్రామ నంబర్ 296లో 8 ఎకరాలు వున్నాయి. గ్రామానికీ చెందిన ఇద్దరు వ్యక్తులు గడ్డం సుబ్బయ్య, రామకోటయ్య వాటిని రెవెన్యూ రికార్డుల్లో తమ పేర్లతో ఆన్లైన్ చేసుకొని బ్యాంకు లోను తీసుకున్నారు. విషయం తెలిసి గ్రామస్థులు ఫిర్యాదు చేసారు. పోలీసులు కేసు నమోదు చేసారు. నిందితులకు కోర్టు 14 రోజులు రిమాండ్ విధించింది.

## ఢిల్లీలో అసెంబ్లీ ఫలితాలు పురస్కరించుకొని కాళ్లకల్ లో సంబరాలు .
## గజ్వేల్ నియోజకవర్గం మనోహరాబాద్

**ప్రజా బలం ప్రతినిధి :–** భారతీయ జనతా పార్టీ మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం మేజర్ గ్రామ పంచాయతీ కాళ్లకల్ గ్రామంలో మండల అధ్యక్షులు వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఢిల్లీలో అసెంబ్లీ ఫలితాలు పురస్కరించుకొని సంబరాలు నిర్వహించారు. బాణాసంచ కాలుస్తూ మిఠాయిలు తినిపించుకున్న భారతీయ జనతా పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో రాష్ట్ర సర్పంచ్ల ఫోరం ఉపాధ్యక్షులు నత్తి మల్లేష్ ముదిరాజ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు కమ్మరి నరేందర్ చారి,ఎంపీటీసీ నత్తి లావణ్య, గ్రామ అధ్యక్షులు కొత్తూరు మల్లేష్,ప్రభాకర్ గౌడ్,బూత్ అధ్యక్షులు ఎల్లేష్ యాదవ్, ఈరక్క గోపాల్ మాజీ సర్పంచ్ ఐలయ్య, యాదవ్ శ్రీశైలం యాదవ్, నర్సింలు ముదిరాజ్ ఆంజనేయులు యాదవ్, సీనియర్ నాయకులు ఇంద్రకరణ్, వేణుగోపాల్ రెడ్డి, కుమ్మరి నాగరాజు, ఎర్ర కృష్ణ, నత్తి నరేష్ ముదిరాజ్, బాలు యాదవ్ యాదగిరి, ముదిరాజ్, కుమ్మరి కృష్ణ, నెతికుంట శివరాం, గణేష్, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా నీటి తరలింపు రైతులు ఆందోళన

**80 ఎకరాలకు ఫామ్ హౌస్ కు నీటి తరలింపు**
**నీటి తరలింపులో కొందరి అధికారులకు ముడుపులు అందుతున్నాయని రైతులు**
**కడుపు మీద కొడుతున్నారు రైతుల ఆవేదన**
**నీటి తరలింపు ఆపకపోతే ఆత్మహత్య చేసుకుంటాము– స్థానిక రైతులు**



**గజ్వేల్ నియోజకవర్గం ప్రజాబలం ఫిబ్రవరి 08 ప్రతినిధి:**–మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలోని ఇరిగేషన్ ప్రాజెక్టులోని యావపూర్ ఫామ్ హౌస్ లకు అక్రమంగా నీటి తరలిస్తున్నారని ఆయకట్ట రైతులు ఆందోళన చేపట్టారు రాత్రికి రాత్రి గుట్టుచప్పుడుగా బీటీ రోడ్డును తవ్వి పైప్ లైన్ వేశారని దీనికి అధికారులకు ఫిర్యాదు చేశామని కానీ ఎటువంటి చర్యలు తీసుకోకుండా నీటి తరలింపుకు సహకరిస్తున్నారని రైతులు ఆవేదన చెందుతున్నారు రైతులు ఉమార్,అనిల్ మామిళ్ళ, ఆంజనేయులు, బండ నాగరాజు యాదవ్ ఈ పనులను ఆపకపోతే కలెక్టర్ దగ్గరికి వెళ్లి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుంటామని హెచ్చరించారు అయితే ఇరిగేషన్ అధికారులు మాత్రం మేము ఎటువంటి అనుమతి ఇవ్వలేమని రాత్రి రాత్రి తెలవకుండా చేశారని దీనికి పనులు ఆపేస్తామని వాళ్లపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## పవిత్ర హజ్ యాత్రకు వెళ్లే యాత్రికులకు హజ్ సోసైటీ ఆధ్వర్యంలో శిక్షణ శిబిరం



**ప్రజాబలం ప్రతివీధి నిర్మల్ జిల్లా..** పవిత్ర హజ్ యాత్రకు వెళ్లే యాత్రికులకు తగిన జాగ్రత్తలు పాటించాలని తెలంగాణ రాష్ట్ర హజ్ కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర హజ్ సొసైటీ అధ్యక్షులు సయ్యద్ గులాం అఫ్జల్ బియబానీ పాషా ,సూచించారు శనివారం సోఫీ నగర్ ఎన్ ఆర్ ఫంక్షన్ హాల్ లో రాష్ట్ర హజ్ సోసైటీ ఆధ్వర్యంలో హజ్ యాత్రకు నిర్వహించిన శిక్షణ శిబిరంలో మాట్లాడారు ఈసారి తెలంగాణ రాష్ట్రం నుంచి హజ్ యాత్రకు వెళు తుండగా ఇందులో ప్రత్యేకంగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుండి పోయే హజ్ యాత్రికుల కొరకు కేంద్ర హజ్ కమిటీ శిక్షకుడు సయ్యద్ మజార్ కాస్మి సహాబ్ ప్రొజెక్టర్ ద్వారా హజ్ యాత్ర విశేషాలను. రాష్ట్ర హజ్ కమిటీ సభ్యుడు ఇలియాస్ ఖస్మి యాత్రలో చేయవలసిన పద్ధతులను క్లుప్తంగా వివరించారు కార్యక్రమంలో నిర్మల్ జిల్లా గ్రంధాలయ చైర్మన్ సయ్యద్ అర్జున్ అలీ హజ్ కు పోయే యాత్రికులు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వివిధ హాజ్ సొసైటీల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు

## విద్యా వ్యవస్థ మెరుగు పడటానికి కృషి చేస్తా
### టీచర్స్ ఎమ్మెల్సీ ప్రచార కార్యక్రమంలో ఎమ్మెల్సీ అభ్యర్థి సంగం రెడ్డి సుందర్ రాజు యాదవ్




**ఖమ్మం ప్రతినిధి ఫిబ్రవరి 8 (ప్రజాబలం)** ఖమ్మం తెలంగాణ రాష్ట్రంలో విద్యా వ్యవస్థ దయనీయమైన పరిస్థితిలో ఉందని, ఎడ్యుకేషన్ వ్యవస్థ ను మెరుగుపరచడానికి మరియు ఉపాధ్యాయుల సంక్షేమం అభివృద్ధి కోసం కృషి చేస్తానని, వరంగల్ ఖమ్మం నల్గొండ టీచర్స్ ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి సంగం రెడ్డి సుందర్ రాజు యాదవ్ అన్నారు అఖిల భారత యాదవ మహాసభ ఖమ్మంజిల్లా కార్యాలయం లోజిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ అధ్యక్షతన శనివారంజరిగిన విలేకరుల సమావేశం లో సంగం రెడ్డి సుందర్ రాజు యాదవ్ పాల్గొని మాట్లాడుతూ. రాష్ట్రంలో ప్రస్తుత పరిస్థితుల్లో ప్రభుత్వ ఉపాధ్యాయులు ఆచార్యులు పరిస్థితి బతకలేక బడిపంతులు అన్న చందంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యా వ్యవస్థ మంచిగుంటేనే దేశం బాగుపడుతుందన్నారు , దేశానికి ముగ్గురు ముఖ్యమని అన్నం పెట్టే రైతన్న,దేశ సరిహద్దు లలో సైనికుడు, మానవ వనరులు తయారుచేసే ఉపాధ్యాయులు ముఖ్యం అన్నారు . ప్రభుత్వ, ప్రైవేటు టీచర్ల సమస్యలు, వ్యవస్థ తెలిసిన వ్యక్తిగా వారి సమస్యల పరిష్కారానికి చట్టసభల్లో పరిష్కరించేందుకు తాను టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్నానని చెప్పారు. యాదవ సామాజిక వర్గానికి చెందిన మాజీ మంత్రివర్యులు సంగం రెడ్డి సత్యనారాయణ గారి కుమారుడైన సుందర్ రాజు యాదవ్ సామాజిక సేవా కార్యక్రమాలలో చాలా ముందు ఉంటారని, స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న సుందర్ రాజ్ యాదవ్ ను గెలిపించుకోవాల్సిన ఆవశ్యకత ఉందని జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య, చిత్తారు సింహాద్రి యాదవ్ పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఎనిక వెంకటేశ్వరరావు దుభాకుల వెంకటేశ్వర్లు చేతుల నాగేశ్వరరావు మొరి మేకల కోటయ్య పొదిలి సతీష్, బమ్మిడి శ్రీనివాస్ యాదవ్ బండార్ ప్రభాకర్ మల్లేష్ సత్తి వెంకన్న లింగరాజుతుప్పటి రవికుమార్, జూపూడి నాగార్జున చంద్రకాని రమణ తదితరులు పాల్గొన్నారు

## యాదాద్రిలో న్యాయమూర్తి సంజయ్ పాల్ పూజలు

**యాదాద్రి భువనగిరి జిల్లా, ప్రజాబలం ప్రతినిధి:**యాదగిరిగుట్ట లోని శ్రీలక్ష్మి నరసింహ స్వామిని తెలంగాణ హైకోర్టు చీఫ్ జస్టిస్ సుజయ్ పాల్ శుక్రవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా.. చీఫ్ జస్టిస్ కు ఆలయ అధికారులు, అర్చకులు పూర్ణ కుంభ స్వాగతం పలికారు. తరువాత ఆలయ ఈవో భాస్కర్ రావు.. స్వామి వారి లడ్డుప్రసాదాన్ని న్యాయమూర్తికి అందజేశారు. అనంతరం యాదాద్రి ఆలయనీ ప్రధాన రాజ గోపురం, గోపురాలు, ముఖ మండపాలు, శిల్పకళా సంపాదనము గూర్చి ఆలయ అర్చకులు జస్టిస్ దంపతులకు వివరించారు.

# ఎన్నికల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలి

## జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ కుమార్ దీపక్





**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 08 :** మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్-కరీంనగర్ ఉపాధ్యాయ, పట్టభద్రుల నియోజకవర్గాల శాసనమండలి సభ్యుల ఎన్నికలతో పాటు స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు శ్రీనివాస్ రావు, హరికృష్ణ, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి గణపతి లతో కలిసి నోడల్ అధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, ఎన్నికల సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ శాసనమండలి సభ్యుల ఎన్నికలు, పంచాయతీ ఎన్నికలను జిల్లాలో భారత ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి సమర్థవంతంగా నిర్వహించాలని అన్నారు. జిల్లాలో పట్టభద్రుల శాసనమండలి సభ్యుల ఎన్నిక కొరకు 40 పోలింగ్ కేంద్రాలు, ఉపాధ్యాయ శాసనమండలి సభ్యుల ఎన్నిక కొరకు 18 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, తదనగుణంగా ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్, ఇతర ప్రిసైడింగ్ అధికారుల జాబితా తయారు చేయాలని, పోలింగ్ పర్సనల్, సెక్టార్ అధికారులకు డిస్పాచ్ అండ్ రిసెప్షన్ శిక్షణ అందించాలని, ప్రతి పోలింగ్ కేంద్రం గ్రౌండ్ ఫ్లోర్ లో ఉండేలా చూడాలని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలవుతున్న సందర్భంగా ఎవరైనా నిబంధనలను ఉల్లంఘించినట్లయితే మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ క్రింద చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ నేపథ్యంలో పంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా ఎన్నికల సామాగ్రి పంపిణీ,రిసీవింగ్ కౌంటర్, అనౌన్స్మెంట్ స్టేజ్ 1 క్రింద ఆర్.ఓ., ఎ.ఆర్.ఓ,స్టేజ్ 2 లో ఆర్. ఓ. లను త్వరగా నియమించాలని, ఈనెల 10వ తేదీ ఉదయం స్టేజ్ 1 ఆర్. ఓ., ఎ. ఆర్. ఓ. లకు, మధ్యాహ్నం స్టేజ్ 2 ఆర్. ఓ. లకు మాస్టర్ ట్రైనర్ల ద్వారా తమకు కేటాయించిన విధుల నిర్వహణపై శిక్షణ అందించాలని తెలిపారు. పోలింగ్ పర్సనల్ (పి.ఓ, ఏ.పీ.ఓ.) లకు సంబంధించిన డాటా ఎంట్రీ పూర్తయిందని, వారికి కేటాయించిన మండలాలలో బ్యాచ్ లుగా విభజించి శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. మండల ప్రత్యేక అధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారుల సహాయంతో శిక్షణ ఇవ్వాలని తెలిపారు. సంబందిత తహసిల్దార్,మండల ప్రత్యేక అధికారులు, మండల పంచాయతీ అధికారులు ప్రత్యక్షంగా పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేయాలని, పోలింగ్ కేంద్రాలు ప్రభుత్వ భవనాలలోనే ఉండేలా చూడాలని, అన్ని సౌకర్యాలు కల్పించాలని, త్రాగునీరు, పారిశుధ్యం, మూత్రశాలలు, నిరంతర విద్యుత్ సరఫరా ఇతర మౌలిక సదుపాయాల కల్పనపై సంబంధిత అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో అవసరమైన బ్యాలెట్ బాక్సుల సంఖ్య సరి చూసుకోవాలని,మరమ్మతులు, పెయింటింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. ఈ నెల 15వ తేదీలోగా అధికారులు, సిబ్బంది శిక్షణ కార్యక్రమం మండల కేంద్రాలలో మండల ప్రత్యేక అధికారుల సమక్షంలో పూర్తి చేయాలని తెలిపారు. రూట్ మ్యాప్ సిద్ధం చేయాలని, కమ్యూనికేషన్ ప్లాన్ లో భాగంగా పంచాయతీ కార్యదర్శి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, తహసిల్దార్,రాజస్వ మండల అధికారులు, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి, ఇతర అధికారుల కాంటాక్ట్ వివరాలు నమోదు చేయాలని తెలిపారు. జెడ్.పి.టి.సి.,ఎం.పి.టి.సి. ఎన్నికలకు సైతం నోడల్ అధికారులను నియమించడం జరిగిందని,ఆర్.ఓ,ఏ.ఆర్.ఓ.ల జాబితా సిద్ధంగా ఉందని తెలిపారు.నోటిఫికేషన్ విడుదల తర్వాత సంబంధిత గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా సమావేశాలు నిర్వహించి అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారులు,ఎన్నికల విభాగం అధికారులు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నిర్మల్ జిల్లా భైంసా లొ అక్రమంగా తరలిస్తున్న పి డి ఎస్ బియ్యం పట్టివేత



**ప్రజాబలం ప్రతివీధి నిర్మల్ జిల్లా..**పీడీఎస్ బియ్యం వ్యాపారుల గుండెల్లో రైళ్లు.పీడీఎస్ బియ్యాన్ని పాలిష్ చేసే సన్నగా చేసి అమ్మే వ్యాపార లింకులను ఛేదించిన జిల్లా పోలీసులు.

362 క్వింటాళ్ల బియ్యం స్వాధీనం చేసుకున్నట్లు నిర్మల్ జిల్లా ఎస్పీ జానకి షర్మిల వెల్లడి.

శుక్రవారం రాత్రి సుమారుగా 9 గంట ప్రాంతం లో భైంసా లోని నిర్మల్ ఎక్స్ రోడ్ వద్ద కారు మలుపు తిరుగుతూ ఉండగా మహారాష్ట్ర వైపు నుంచి నిర్మల్ వైపుకు వస్తున్నటువంటి 12 టైర్ల పెద్ద లారీ దాని లోపల ఎక్కువ మొత్తంలో ఉన్న సరుకు తో దానిని ఢీ కొట్టి ఆగిపోవడం జరిగింది. అట్టి కార్ యజమాని భైంసా లో కంప్లైంట్ ఇవ్వటం జరిగింది. లారీ డ్రైవర్ అనుమానాస్పదంగా సమాధానాలు చెప్పటం వల్ల జిల్లా ఎస్పీ కి సమాచారం అందించిన భైంసా పోలీస్ సిబ్బంది.

వెంటనే స్పందించిన జిల్లా ఎస్పీ డా.జానకి షర్మిల ఐపిఎస్ ఊటా ఉటిన ఒక ప్రత్యేక టీం నీ భైంసా కి పంపటం జరిగింది. ప్రత్యేక టీం ఎస్పి సూచనల మేరకు దానిలో ఉన్న బియ్యాన్ని పరిశీలించి అది పీడీఎస్ బియ్యాన్ని పాలిష్ చేసి సన్నగా చేసినవిగా గుర్తించారు. ఎస్పి గారి సూచనలతో మొత్తం 362 సంచుల్లో ఉన్న 36 టన్నుల బియ్యాన్ని సీజ్ చేయటం జరిగింది.

ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ జిల్లా నిర్మల్ జిల్లాలో గ్రామాల నుండి పీడీఎస్ రైస్ ని తక్కువ రేటుకు కొని జిల్లాలో వీరి ఆటలు సగటం లేదు అని మహారాష్ట్ర లో అజ్ఞాత ప్రాంతంలో కొన్ని మిల్లుల్లో ఆ రైస్ని సన్నగా పాలిష్ చేసి తిరిగి కొన్ని బ్రాండ్ల పేరుతో అమ్మటానికి జిల్లాకి తీసుకు వస్తున్నారు. ఇట్టి వారి పైన చట్ట పరంగా కఠిన చర్యలుంటాయని తెలిపారు.

ఈ కేసు లొ ఇంకా లోతుగా విచారణ కోసం భైంసా %ూూా% అవినాష్ కుమార్ ఐపిఎస్ నీ నియమించి దీని వెనుక ఎవరున్నారో తెలుసుకుని కేసు చేయటం జరుగునని తెలిపారు.చక చక్యంగా వ్యవరించిన ప్రత్యేక టీం లో పనిచేసినటువంటి పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ గారు ప్రత్యేకంగా అభినందించారు

# ఖమ్మం నగర నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడిని ఘనంగా సన్మానించిన కైకొండయి గూడెం యూత్ నాయకులు



**ఖమ్మం ప్రతినిధి ఫిబ్రవరి8 (ప్రజాబలం)** ఖమ్మం కైకొండయి గూడెంలో ఈరోజు సాయంత్రం నాయి బ్రాహ్మణ సేవ సంఘానికి ఖమ్మం నగర అధ్యక్షుడిగా యలమందల జగదీష్ ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగ కైకొండయి గూడెం యూత్ ఆధ్వర్యంలో భారీగా సంబరాలు జరిపిన యువకులు స్వీట్స్ పంచి,కేక్ కట్ చేసి,శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన కైకొండయి గూడెం యూత్, ఈ సందర్భంగా కైకొండైగూడెం అంత పండగ వాతావరణం నెలకొంది ఈ సందర్భంగా జగదీష్ మాట్లాడుతూ నాకు సహకరించిన నాతోటి నాయి బ్రాహ్మణ సంఘం నాయకులకు కైకొండయి గూడెం యూత్ కి ప్రత్యేక ధన్యవాదాలు ఈ సందర్భంగా తెలియజేసినారు ఈ కార్యక్రమం లో నాయి బ్రాహ్మణ సంఘ నగర అధ్యక్షుడు యలమందల జగదీష్ మాట్లాడుతూ ఖమ్మం పట్టణంలో ఉన్న నాయి బ్రాహ్మణులకే కాకుండా మన కై కొండై గూడెం లో ఉన్న వాళ్ళకి కూడా ఏ సమస్య వచ్చిన ముందుండి వాళ్ళకి న్యాయం జరిగేలా చూస్తానని,కై కొండైగూడెం అభివృద్ధి లో ముందు ఉండేలా నా వంతు కృషి చేస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో కైకొండాయి గూడెం యువకులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు



## సింగరేణి అధికారుల సమస్యలు పరిష్కరించాలని జిఎంకు వినతి



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గం రిపోర్టర్ ఫిబ్రవరి 8** :మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో సి ఎం ఓ ఏ ఐ కార్యవర్గ సభ్యులు నిర్వహించిన సమావేశంలో పలు అంశాలపై జి.ఎం జి.దేవేందర్ కి మెమోరండం అందించారు.

ఈసందర్భంగా అధికారులందరికీ జీతంలో భాగమైన పెర్ఫార్మెన్స్ రిలేటెడ్ పే ( పి ఆర్ పి ) 2022-23 కు సంబందించి కోల్ ఇండియాలో జూన్ -2024 లో చెల్లించబడినప్పటికి మన సంస్థలో ఇప్పటి వరకు చెల్లింపు చేయక పోవటం పట్ల అధికారులు తీవ్ర అసంతృప్తి ని వ్యక్తం చేస్తున్నారు. కావున త్వరితగతిన పి అర్ పి చెల్లింపుకు ఏర్పాటు చేయాలన్నారు. తేదీ 25.11.2024 న అధికారుల సంఘం తో జరిగిన నిర్మాణాత్మక సమావేశములో యాజమాన్యం దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి వెంటనే తగు ఆదేశాలు ఇవ్వవలసిందిగా కోరుతున్నామన్నారు.

సింగరేణి సంస్థ భవిష్యత్తు పురోభివృద్ధికి మరియు ఈ ఆర్థిక సంవత్సరం ఉత్పత్తి లక్ష్య సాదనకు నిర్దేశకత్వం చేసే అతి ముఖ్యమైన ఫంక్షనల్ డైరెక్టర్స్ విషయములో కొనసాగుతున్న అనిచ్చిత స్థితి తొలిగేలా న్యాయమైన నిర్ణయం తీసుకొని సంస్థ పురోభివృద్ధికి మరియు సంస్థ పట్ల నిబద్ధతతో నిజాయితీ గా పని చేయు అధికారులకు భరోసా ఇస్తూ లక్ష్య సాధన దిశగా పూర్తిస్థాయిలో పని చేసే విధముగా నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సి ఎం ఓ ఏ ఐ అధ్యక్షులు రమేష్, సి ఎం ఓ ఏ ఐ కార్యవర్గ సభ్యులు ఉపాధ్యక్షుడు-2: డి.నాగవర్ధన్., సీనియర్ యు జి ఆర్ , శాంతికని మైన్. జాయింట్ సెక్రటరీ-%శ్రీ%:,ఆర్.నరేష్, డిప్యూటీ ఇంజనీర్ ఏడబ్ల్యూఎస్, జాయింట్ సెక్రటరీ-2బీ, కె.రవి డిప్యూటీ మేనేజర్ (ఐటి) జాయింట్ ట్రెజరర్: ఎం.సంతోష్, సీనియర్ యూ ఎంజీఆర్ శాంతి కని, మైన్ మెమోరండం అందజేశారు.

# ఐక్య ఉద్యమాలతోనే ఇండ్ల స్థలాలు సాధ్యం

**దశల వారి ఉద్యమాలకు జర్నలిస్టులు సిద్ధం కావాలి**

**జర్నలిస్టు హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు కనకం సైదులు**

**యుద్ధభేరి మోగించిన ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు**




**ఖమ్మం ప్రతినిధి ఫిబ్రవరి 8 (ప్రజాబలం)** ఖమ్మం మూడు దశాబ్దాల జర్నలిస్టుల సొంతింటి కల సహకారం చేసుకునేందుకు జర్నలిస్టులు ఐక్యతతో ఉద్యమాలకు సిద్ధం కావాలని ఖమ్మం స్తంభాద్రి జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు కనకం సైదులు పిలుపునిచ్చారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు అధ్యక్షతన శనివారం జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సాధనకోసం జరిగిన యుద్ధభేరి సన్నహాక సమావేశంలో సొసైటీ అధ్యక్షులు కనకం సైదులు పాల్గొని ప్రసంగించారు. అనేక ఏండ్లుగా జర్నలిస్టులు ఇళ్ల స్థలాల కోసం ఎదురుచూస్తున్నారని కానీ జరుగుతున్న పరిణామాలు తీవ్ర ఆందోళన కలిగించటం బాధాకరమని అన్నారు. ఇప్పటికే అనేకమార్లు మంత్రులను, అధికారులను సంప్రదించామని కానీ అనుకున్న లక్ష్యం ఇంకా నెరవేరలేకపోవడం బాధను కలిగిస్తుందన్నారు.




మూడు ప్రధాన జర్నలిస్ట్ యూనియన్లు అయిన ఐజేయు, టీజేఎఫ్, ఫెడరేషన్ తో పాటు హౌసింగ్ సొసైటీ కృషితో అధికారుల ఆమోదంతో ఏ అడ్డంకి లేకుండా ఇండ్ల స్థలాలు వచ్చాయను కున్న సందర్భంలో కుంటి సాకులతో అడ్డు పడడం తీవ్ర నిరాశలకు లోనయ్యామని అన్నారు. మూడు ప్రధాన యూనియన్లు, హౌసింగ్ సొసైటీ తో పాటు ప్రెస్ క్లబ్ కమిటీతో కలసి ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు ప్రెస్ క్లబ్ వేదికగా యుద్ధభేరి మోగించారు. ఈ కార్యక్రమంలో ఐజేయు ఉపాధ్యక్షులు మోహినుద్దీన్, టీజేఎఫ్ నగర ఉపాధ్యక్షులు అమరవరపు కోటేశ్వరరావు, పసుపులేటి సత్యనారాయణ, హెచ్ఎంటీవీ గణేష్, సీనియర్ సబ్ ఎడిటర్ అచ్చిరెడ్డి, ప్రెస్ క్లబ్ కోశాధికారులు నామా పురుషోత్తం, బిక్కి గోపి, ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, జర్నలిస్ట్ నాయకులు టీఎస్ చక్రవర్తి, ఎస్.కె జానీపాషా, మేడి రమేష్, గోవింద్, సంతోష్, పాశం వెంకటేశ్వర్లు, పానకాలరావు, అంతోటి శ్రీనివాస్, ఖాసిం, ప్రభాకర్ రెడ్డి, మందుల వెంకటేశ్వర్లు, వేల్పుల నాగేశ్వరరావు, నరేష్, ఇసంపల్లి వెంకటేశ్వర్లు, అప్పారావు, వెంకట్ రెడ్డి, బాబు, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, బిక్షం, మహేష్ తదితరులు పాల్గొన్నారు

## బీజేపీ సంబరాలు

విశాఖపట్నం ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయం దాదాపు ఖరారు అయ్యింది. దీంతో దేశవ్యాప్తంగా బీజేపీ శ్రేణులు సంబరాలు చేసుకుంటున్నారు. టపాసులు కాలుస్తూ మిఠాయిలు తినిపించుకుంటున్నారు. తెలుగు రాష్ట్రాల్లోనూ కమలం పార్టీ నేతలు ఎగిరి గంతేస్తున్నారు.దీంట్లో బాగంగా విశాఖ బీజేపీ కార్యాలయంలో బీజేపీ శ్రేణులు సంబరాలు చేసుకుంటున్నారు. దాదాపు 27 ఏళ్ల తర్వాత ఢిల్లీ కోటపై కాషాయం పార్టీ జెండా ఎగరవేయనున్న నేపథ్యంలో పార్టీ శ్రేణుల ఆనందానికి అవధులు లేకుండా పోతున్నాయి.సంక్షేమం అభివృద్ధి ధ్యేయంగా దేశంలో బీజేపీ ప్రభుత్వం పాలన అందిస్తోందని నగర అధ్యక్షులు పరసురాం రాజు అన్నారు.

# బొక్కాబొర్లాపడ్డ కాంగ్రెస్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8 ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో స్పష్టమైన ఆధిక్యంతో బీజేపీ విజయం వైపు పయనిస్తోంది. ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత, మాజీ సీఎం కేజ్రీవాల్ ఓటమి అంచుల్లో ఉండడం గమనార్హం. న్యూ ఢిల్లీ నియోజకవర్గం నుంచి పోటీలో ఉన్న కేజ్రీవాల్పై బీజేపీ నేత పర్వేశ్ సాహిబ్ సింగ్ వర్మ ఆధిక్యం కనబరుస్తున్నారు. ఎన్నికల సంఘం అధికారికంగా ప్రకటించకపోయినప్పటికీ.. పర్వేశ్ వర్మ విజయం సాధించారని కౌంటింగ్ కేంద్రాల వద్ద ఉన్న విలేకరులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలోనే అసలు ఎవరీ పర్వేశ్ వర్మ అనే చర్చ మొదలైంది.ఢిల్లీ మాజీ సీఎం, బీజేపీ లీడర్ సాహిబ్ సింగ్ వర్మ కుమారుడే పర్వేశ్ వర్మ. 1977లో జన్మించిన ఆయన ఢిల్లీ పబ్లిక్ స్కూల్లో స్కూలింగ్, ఇంటర్ చదివారు. బీఏ తర్వాత బిజినెస్ అడ్మినిస్ట్రేషన్లో మాస్టర్స్ చేశారు. జాట్ వంశానికి చెందిన పర్వేశ్ 2013లో రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చారు. అదే ఏడాది జరిగిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ నుంచి మెహ్రౌలి నియోజకవర్గంలో పోటీ చేసి గెలిచి అసెంబ్లీలో అడుగుపెట్టారు. 2014 ఎన్నికల్లో పశ్చిమ ఢిల్లీ నియోజకవర్గం నుంచి 2.80 లక్షల ఓట్ల మెజార్టీ సాధించి పార్లమెంట్కి ఎంట్రీ ఇచ్చారు. ఇక 2019 ఎన్నికల్లో రికార్డు స్థాయిలో ఏకంగా 5.78 లక్షల ఓట్ల తేడాతో గెలుపొందారు. తాజాగా జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఏకంగా మాజీ సీఎం కేజ్రీవాల్ను ఓడించడంతో ఆయన పేరు మారుమోగుతోంది. ఎన్నికల్లో పర్వేశ్ వర్మ తనదైన శైలిలో ప్రచారంలో దూసుకెళ్లారు. ప్రజలకు మౌలిక సదుపాయాలు కూడా అందించడం లేదని, సమస్యలు పరిష్కరించడంలేదని ఆమ్ ఆద్మీ ప్రభుత్వ అడ్మినిస్ట్రేషన్పై నిప్పులు చెరిగారు. 'కేజ్రీవాల్ను తొలగించండి.. దేశాన్ని కాపాడండి' అనే ఓ స్ట్రాంగ్ స్లోగన్తో ఓటర్ల దృష్టిని ఆకర్షించారు. ముఖ్యంగా కాలుష్యాన్ని అరికట్టేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు పూర్తిగా విఫలమయ్యాయని, రాష్ట్రంలో మహిళలకు భద్రత కరువైందని, యమునా నదిని శుద్ధి చేసే పనిలోనూ చేతులెత్తేసిందని విమర్శనాస్త్రాలు గుప్పించారు. ఆయన లేవనెత్తిన ఈ అంశాలు ఓటర్ల దృష్టిని ఆకర్షించాయి. పర్వేశ్ వర్మ మామ కూడా రాజకీయాల్లోనే ఉన్నారు. ఆయన మామ ఆజాద్ సింగ్ నార్త్ ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్గా పనిచేస్తున్నారు. మాజీ ముఖ్యమంత్రి షీలా దీక్షిత్ కుమారుడు, కాంగ్రెస్ అభ్యర్థి సందీప్ దీక్షిత్ కూడా న్యూఢిల్లీ నియోజకవర్గం నుంచి పోటీ చేయడంతో కేజ్రీవాల్ ఓటు బ్యాంకు చీలినట్లు తెలుస్తోంది. ఇక ఆప్ ప్రధాన మనీశ్ సిసోడియా బీజేపీ అభ్యర్థి తర్వీందర్ సింగ్ చేతిలో ఓటమి చవిచూశారు. మరికొందరు ముఖ్య నేతలు సైతం ఓటమి అంచుల్లో ఉన్నారు. సీఎం ఆతిషీ ఆధిక్యం ఒకట్రె ఆ పార్టీకి ఊరటనిచ్చే అంశం. కాల్కాజీ నియోజకవర్గం నుంచి పోటీ చేసిన ఆతిషీపై బీజేపీ అభ్యర్థి రమేశ్ బిధూరిపై ఆధిక్య కనబరుస్తున్నారు.ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా చతికిలబడిపోయింది. ఒక్క స్థానంలో కూడా ప్రభావం చూపించలేకపోయింది. ఢిల్లీ ఎన్నికల్లో వరసగా మూడోసారి ఘోర పరాభవం చవిచూసి చెత్త రికార్డును మూటగట్టుకుంది. ఇతర పార్టీలు, ఇండిపెండెంట్లు కూడా పెద్దగా ప్రభావం చూపలేకపోయారు.

# ఎన్నికల సిబ్బందికి శిక్షణ ఇవ్వండి

## కలెక్టర్లకు రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలు

**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** స్థానిక సంస్థల ఎన్నికలు త్వరలో జరగనున్న నేపథ్యం లో పోలింగ్ సిబ్బందిని నియమించు కోవాలని ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసింది.జీపీలు, ఎంపీపీలు, జడ్పీల ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఒక్క రోజు శిక్షణ ఇచ్చేందుకు ప్రణాళిక రూపొందించాలని జిల్లా కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులకు సూచించింది. ఇప్పటికే హైదరాబాద్ లో ఎస్ఈసీ మాస్టర్ ఆఫ్ ట్రైనర్లు, స్టేట్ రిసోర్స్ పర్సన్లకు శిక్షణ నిర్వహించింది.జిల్లాకు పది మంది చొప్పున ట్రైనర్స్ ఆఫ్ ట్రైన్సర్ టీవోటీ, లు శిక్షణకు హాజరయ్యారు వీరు జిల్లాలోని రిటర్నింగ్ అధికారులతో పాటు పంచాయతీలు, మండల ప్రజా పరిషత్లు, జిల్లా ప్రజా పరిషత్ల పీవోలు, ఏపీవోలకు శిక్షణ ఇవ్వనున్నారు. అంతేకాకుండా, ఎన్నికల నిర్వహణకు రిటర్నింగ్ అధికారులు, ప్రిసైడింగ్ అధికారులు, ఇతర అధికారులు, బాధ్యులను నియమించాలని కోరింది. శిక్షణ పొందిన ట్రైనర్లతో జిల్లా, మండల, గ్రామస్థాయి పోలింగ్ సిబ్బందికి శిక్షణ ఇచ్చేలా ప్రణాళిక రూపొందించాలని ఆదేశించింది.

## ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగియగానే డీఎస్సీ ద్వారా వచ్చే విద్యా సంవత్సరానికి ముందుగానే ఉపాధ్యాయ పోస్టులు భర్తీ -మంత్రి రామానాయుడు

పాలకొల్లులో మంత్రి రామానాయుడు ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న డీఎస్సీ ఉచిత శిక్షణ తరగతులు శనివారం నాటికి 8వ రోజుకు ఈ తరగతులను మంత్రి రామానాయుడు సందర్శించారు . అవనిగడ్డ ప్రగతి కోచింగ్ సెంటర్ నిర్వహకులు పూర్ణ సారధ్యంలో ఉదయం నుంచి ఎస్ జి టి, అన్ని సబ్జెక్టుల నిరుద్యోగ యువతీ యువకులకు అనుభవజ్ఞులైన అధ్యాపకులు ఉమ్మడి బోధన తరగతులను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారంలోకి వచ్చిన వెంటనే. ఇచ్చిన మాట నిలబెట్టుకునేలా 16 వేల ఉపాధ్యాయ పోస్టులకు భర్తీకి తొలి సంతకం చేశారని, ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగిగానే డీఎస్సీ నిర్వహించి వచ్చే విద్యా సంవత్సరంలో గా. ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయడం జరుగుతుందన్నారు.

# కులగణను చట్టబద్ధతకే ప్రాధాన్యం

**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** ఫిబ్రవరి 8 మంత్రివర్గ విస్తరణ కోసం ఎంతో ఆత్రుతగా ఎదురుచూస్తున్న కాంగ్రెస్ నేతల ఆశలపై అధిష్ఠానం నీళ్లు చల్లింది. మంత్రివర్గ కేటాయింపుపై ఏకాభిప్రాయం కుదరనందున ఇప్పుడప్పుడే కొత్త అమాత్యులకు చోటు లేదని కాంగ్రెస్ పెద్దలు చెప్పినట్లు సీఎం రేవంత్‌రెడ్డి తేల్చిచెప్పారు. ఎప్పుడనేది కూడా ఇప్పుడే చెప్పలేమన్నారన్నారు. మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడిన రేవంత్...పలు అంశాలపై చర్చించారు. కేటీఆర్, హరీశ్‌రావు అరెస్టుకు ఇప్పుడే తొందరలేదన్న ఆయన... ప్రధాని మోదీ ఓబీసీనే కాదని....నాడు సీఎం పదవిని అడ్డుపెట్టుకుని ఓబీసీ హోదా సంపాదించారన్నారు. కులగణన పకడ్బందీగా చేపట్టామని...ఏ ఒక్క వర్గం నుంచి వ్యతిరేకత ఎదురవ్వకుండా చరిత్రలో ఇంత శాస్త్రీయంగా కులగణన చేపట్టినవారు ఎవరూ లేరని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. కులగణనకు చట్టబద్ధత కల్పిస్తామని ఆయన ప్రకటించారు. గతంలో బీఆర్ఎస్ హయాంలో చేసిన సమగ్ర కుటుంబ సర్వేలో ముస్లింలతో కలుపుకుని ఓబీసీలు 51శాతం ఉంటే ఇపుడు 56 శాతానికి పైగా పెరిగింది. గతంలో 21శాతం ఉన్న ఓసీ(ఇతరు)ల సంఖ్య 15శాతానికి పడిపోయింది. ఇంత శాస్త్రీయంగా లెక్కలు ఉన్నా....విపక్షాలు అర్థంలేని ఆరోపణలు చేస్తున్నాయని రేవంత్‌రెడ్డి మండిపడ్డారు.క్రైస్తవులు అన్ని వర్గాల్లో ఉన్నారు కాబట్టి వారిని...జైన్లు,సిక్కులు చాలా తక్కువ సంఖ్యలో ఉన్నారు కాబట్టి వారిని ప్రత్యేకవర్గంగా లెక్కకట్టలేదని సీఎం తెలిపారు.ముఖ్యమంత్రి పీఠాన్ని ఓబీసీ(లకు ఇవ్వాలని డిమాండ్ చేసే హక్కుఅర్హత రెండూ బీజేపీ(కి లేదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఢిల్లీలో అధిష్ఠాన పెద్దలను కలిసిన అనంతరం మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడిన సీఎం....సీఎం పీఠం బీసీలకు ఇవ్వాలంటున్న బీజేపీ..రెండు తెలుగురాష్ట్రాల్లో వారి అధ్యక్షులను మాత్రం అగ్రవర్ణాలకు కట్టబెట్టిందన్నారు. బీసీలను తప్పించి మరీ చేజిక్కించుకున్నారన్నారు. బీసీలైన బండి సంజయ్ అధ్యక్ష పదవిని, సికింద్రాబాద్ నుంచి ఎప్పుడూ గెలుపొందే దత్తాత్రేయ నుంచి లోక్‌సభ స్థానాన్ని లాగేసుకున్నది కిషన్‌రెడ్డేనన్నారు. బీజేపీ శాసనసభాపక్షం నేత మహేశ్వర్‌రెడ్డిని కూడా కిషన్‌రెడ్డే నియమించారని సీఎం గుర్తు చేశారు. వాళ్లు పదేపదే చెప్పుకుంటున్న ప్రధాని నరేంద్ర మోదీ కూడా ఓబీసీ కాదని... నాడు ముఖ్యమంత్రి పదవిని అడ్డం పెట్టుకొని ఆయన కన్వర్ట్ అయ్యారన్నారు. 2001 వరకు అగ్రవర్ణాల్లో ఉన్న ఆయన కులాన్ని ఆయన సీఎం అయిన తర్వాత బీసీల్లో కలిపారని గుర్తు చేశారు.ముస్లింలకు 4శాతం రిజర్వేషన్లు ఉన్నా వారి సంఖ్య ఖచ్చితంగా లేకపోవడం వల్ల ఈ రిజర్వేషన్ల అంశంలో సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉందని...ఇప్పుడు కులగణన ద్వారా ముస్లింల సంఖ్య తేల్చడంతో ఈ లెక్కలు కోర్టుకు సమర్పిస్తే...వారికి న్యాయంగా రావాల్సిన రిజర్వేషన్ ఫలాలు అందుతాయన్నారు. తాజా లెక్కల ప్రకారం ముస్లింలలో 10.08శాతం ఓబీసీలు ఉన్నా...వారికి బీసీ-ఈ కింద ఇచ్చిన 4శాతం రిజర్వేషన్ మాత్రమే వర్తిస్తుందని...అందువల్ల ఓబీసీలు భయపడాల్సిన పనిలేదని సీఎం తెలిపారు. గతంలో బీఆర్ఎస్ హయాంలో చేసిన సమగ్ర కుటుంబ సర్వే మొత్తం తప్పుల తడకన్న సీఎం రేవంత్‌రెడ్డి....ఎస్సీ ఉపకులాలు 82 ఉన్నట్లు తప్పుడు లెక్కలు చెప్పారని వాస్తవంగా ఉన్నవి 59 అన్నారు. ఎలాంటి తప్పులు తలెత్తకుండా శాస్త్రీయంగా సర్వే చేయడం వల్లే 50 రోజులు పట్టిందన్నారు. ఈ కులగణనకు త్వరలోనే చట్టబద్ధత తీసుకొస్తామన్నారు. అలాగే ఎస్సీ వర్గీకరణకు సంబంధించిన జ్యుడీషియల్ కమిషన్ ఇచ్చిన నివేదికను యథాతథంగా అమలు చేశాం తప్ప....ఇందులో రాష్ట్ర ప్రభుత్వం జోక్యం ఏమీలేదన్నారు. స్థానిక సంస్థల్లో బీసీల రిజర్వేషన్లు 42 శాతానికి పెంచడం ఇప్పుడప్పుడే సాధ్యం కాదని...ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లు మినహాయించిన తర్వాత 50 శాతం లోపు మిగిలిన రిజర్వేషన్లు ఇవ్వాలని సుప్రీంకోర్టు స్పష్టంగా చెప్పినందున బీసీలకు ఇవ్వలేమన్నారు. 50 శాతానికి మించి రిజర్వేషన్లు ఇవ్వాలంటే మాత్రం రాజ్యాంగ సవరణ చేయాల్సిందేనన్నారు. అందుకే మేం పార్టీ తరఫున ఓబీసీ రిజర్వేషన్లు అమలు చేస్తామని చెప్పలేదని సీఎం రేవంత్‌రెడ్డి గుర్తు చేశారు. బీసీ కులగణనపై మండల,జిల్లా,రాష్ట్రస్థాయిలో బహిరంగ సభలు నిర్వహించనున్నట్లు సీఎం తెలిపారు. కాంగ్రెస్ అధిష్ఠానం ఆమోదం తర్వాతే కులగణన చేపట్టామన్నారు.బీఆర్ఎస్ నేతలు కేటీఆర్, హరీశ్ అరెస్ట్ చేయాలన్న తొందరేమీ తనకు లేదని రేవంత్‌రెడ్డి తెలిపారు.

## ప్రజల సమస్యల పరిష్కారం కోసమే టీడీపీ ప్రజా గ్రీవెన్స్ అర్జీలు స్వీకరించిన మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి

### ఇళ్ల స్థలాలు, పట్టాలు, పింఛన్లు ,విద్యుత్ ,భూ సమస్యలు, ,త్రాగునీరు ,రోడ్లు డ్రైనేజీ సమస్యలపై వెల్లువెత్తిన అర్జీలు

పుట్టపర్తి :08(ప్రజల సమస్యల పరిష్కారం కోసమే ప్రజా గ్రీవెన్స్ ఏర్పాటు చేసినట్లు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. పుట్టపర్తి టీడీపీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన ప్రజా గ్రీవెన్స్ కార్యక్రమంలో మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడారు.తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో ప్రజా ఫిర్యాదుల దినోత్సవాన్ని చేపట్టినట్లు తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రతి నెల 15 రోజులకు ఒకసారి ఇలాంటి గ్రీవెన్సు నిర్వహిస్తామని తెలిపారు. గ్రామాల్లో త్రాగునీటి సమస్య పరిష్కారానికి తక్షణం చర్యలు తీసుకుంటామని తెలిపారు. అంతేకాకుండా గ్రామాల్లో ఎక్కువ విద్యుత్ సరఫరాలో ప్రజలు ఇబ్బంది పడుతున్నట్లు వచ్చిందని అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకొని ప్రజలకు అటంకం లేని నాణ్యమైన విద్యుత్ సరఫరాను అందించాలని రైతులకు సకాలంలో వ్యవసాయానికి కావలసిన ట్రాన్స్ఫార్మర్లను అందించాలని కోరారు. కొత్తగా పెన్షన్లు ఇవ్వలేదని త్వరగా మంజూరు అయ్యేలా చూడాలని కొంతమంది వృద్ధులు వితంతు మహిళలు మాజీ మంత్రికి తప్పకుండా అర్హులందరికీ న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. గ్రామాల్లో ఎక్కువగా భూ సమస్యలు వివాదాలు ఎక్కువ ఉన్నాయని వీటి పరిష్కారం కోసం రెవెన్యూ యంత్రాంగం తో పాటు పోలీస్ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకునే విధంగా ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ప్రజా గ్రీవెన్స్ కు ఎక్కువగా భూ సమస్యలే అధికంగా వచ్చాయి. అంతేకాకుండా త్రాగునీరు, విద్యుత్,రోడ్లు డ్రైనేజీ,ఇంటి స్థలాలు, పట్టాలు,నూతన గృహాలు, పింఛన్లు మంజూరు చేయాలని నియోజకవర్గ ప్రజలు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కి విన్నవించారు. గ్రీవెన్స్ కార్యక్రమానికి నియోజకవర్గం నుంచి భారీ ఎత్తున ప్రజలు తమ సమస్యలు పరిష్కారం కోసం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయానికి తరలివచ్చారు. ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి వ్యక్తిగత కారణాల కారణంగా హాజరు కాకపోవడంతో మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి స్వీకరించి వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు అర్జీలు అందజేశారు. కార్యక్రమంలో పుట్టపర్తి నియోజకవర్గ నాయకులు మండల కన్వీనర్లు విజయకుమార్ , మల్లి రెడ్డి, పైల శంకర్ , సామకోటి ఆదినారాయణ ,పుట్టపర్తి పట్టణ టిడిపి యువ నాయకుడు రామారావు, మాజీ జెడ్పిటిసి శ్రీరామ్ నాయక్ ,చెన్నకేశవులు ,కేశవ్ నాయుడు, శ్రీరామ్ రెడ్డి ఆదినారాయణ రెడ్డి బొమ్మయ్య పుల్లప్ప,నాగరాజు ,సలాం ఖాన్,తదితరులు పాల్గొన్నారు.

## బీసీ సంఘాలకోసం బీసీ జేఏసీ

విశాఖపట్నం రాష్ట్రంలో అన్నీ బీసీ సంఘాలను ఏకతాటిపైకి తీసుకొచ్చి బీసీ జేఏసీని ఏర్పాటు చేసినట్లు బీసీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు ఆది శేషు తెలిపారు.రాష్ట్రంలో నష్టపోతున్న బీసీ సామాజిక వర్గాన్ని అభివృద్ధి బాటలో పయనించేలా చేయడంలో బీసీ జేఏసీ కృషి చేస్తుందని అన్నారు.రాష్ట్రంలో ఎక్కడైనా బీసీలు నష్టపోతే తక్షణమే బీసీ జేఏసీ స్పందించి వారి కోసం పోరాటం చేస్తుందని,అన్నీ వర్గాల ప్రజల అభ్యుదయం కోసంమే జేఏసీ నేతలు కృషి చేస్తుందని అన్నారు.

# అవినీతి పార్టీని ప్రజలు ఊడ్చేశారు

**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** ఫిబ్రవరి 8 ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ హవా కొనసాగుతోంది. ఆధిక్య స్థానాల్లో బీజేపీ మ్యాజిక్ ఫిగర్ 36ను దాటేయడంతో కాషాయ పార్టీ నేతలు సంబరాలు చేసుకుంటున్నారు. అధికార ఆప్ 28 స్థానాల్లో ఆధిక్యంలో నిలిచి, ఎదురీదుతోంది. ఢిల్లీ ఎన్నికల్లో బీజేపీకి మెజార్టీపై కేంద్ర మంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీలో కాషాయ జెండా ఎగురుతుందని తాము ముందే ఊహించామన్నారు. ఢిల్లీ ప్రజలు ఆమ్ ఆద్మీ పార్టీని చీపురుతో ఊడ్చేశారని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. ఆయన శనివారం నాడు మీడియాతో మాట్లాడుతూ.. ఢిల్లీలో ఆప్ నేతలు ఎన్ని తప్పుడు ప్రచారాలు చేసినా, తప్పుడు వాగ్దానాలు చేసినా ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు. అవినీతి, కుంభకోణాలు, జైలు పార్టీలు తమకు వద్దని ఢిల్లీ ప్రజలు ఆప్‌ను వద్దనుకున్నారు. అవినీతి, అక్రమాలతో జైలుకు వెళ్లిన వ్యక్తిని ఢిల్లీ తిరస్కరించింది. మేధావి వర్గం అంతా బీజేపీకే ఓటు వేశారు. రాష్ట్రపతిని, ప్రధానిలను ఎదిరించి వారికిష్టం వచ్చినట్లు ఢిల్లీలో కేజ్రీవాల్ పాలించింది. ప్రజాస్వామ్య పరిపాలన రావాలని ఆశించి, హస్తిన ప్రజలు ఢిల్లీలో ఆప్ ను చీపురుతో ఊడ్చేశారు.బీజేపీకి అధికారంతో ఢిల్లీలో డబుల్ ఇంజిన్ సర్కార్ వస్తుంది. చేసే తప్పులను వ్యతిరేకిస్తే తమ పార్టీ ఎమ్మెల్యేలపై వేటు వేస్తున్నారు. దీనిపై మేం ప్రశ్నించాం. త్వరలో తెలంగాణలో 3 ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధిస్తుంది. భవిష్యత్తులో తెలంగాణలోనూ బీజేపీ అధికారంలోకి వస్తుందని' కేంద్ర మంత్రి బండి సంజయ్ పేర్కొన్నారు.ఆప్ పరిస్థితి ఎంత దారుణంగా ఉందంటే న్యూఢిల్లీ నియోజకవర్గం నుంచి పోటీ చేసినా మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ సైతం బీజేపీ హవాను అడ్డుకోలేకపోతున్నారు. ఢిల్లీ నియోజకవర్గంలో కేజ్రీవాల్ ఆధిక్యం సాధించడానికి ఆపసోపాలు పడుతున్నారు. 8 రౌండ్లు ముగిసేసరికి బీజేపీ అభ్యర్థి పర్వేశ్ సాహిబ్ సింగ్ ఆధిక్యంలో ఉన్నారు. పర్వేశ్ కి 16903 ఓట్లు కాగా, కేజ్రీవాల్ కు 16473 ఓట్లు పోలయ్యాయి. మాజీ సీఎం షీలా దీక్షిత్ తనయుడు సందీప్ దీక్షిత్ కు 2812 ఓట్లు రాగా, మూడో స్థానంలో నిలిచారు.

## శ్రీశైల మహా శివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై ఆరా తీసిన మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి

### శ్రీశైల మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలకు మంత్రిని ఆహ్వానించిన దేవస్థాన ఈవో బ్రహ్మోత్సవాలకు సన్నద్ధతపై ఈ నెల 10 వ తేదీ మంత్రుల కమిటీ సమీక్షా సమావేశం



అమరావతి శ్రీశైలంలో అత్యంత వైభవంగా నిర్వహించే మహా శివరాత్రి బ్రహ్మోత్సవాల కోసం విచ్చేసే భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఆలయ అధికారులను ఆదేశించారు. నేడు సచివాలయంలోని ఆర్ ఽ బీ శాఖా మంత్రి కార్యాలయంలో మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డిని శ్రీశైల దేవస్థానం ఈవో ఎం. శ్రీనివాసరావు, ఆలయ పండితులు మర్యాదపూర్వకంగా కలిసి, శ్రీశైలంలో నిర్వహించే బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించడం జరిగింది.మహాశివరాత్రి పురస్కరించుకుని శ్రీశైలంలో నిర్వహించనున్న బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై ఈ నెల 10 వ తేదీన శ్రీశైలం ఆలయ కమాండ్ కంట్రోల్ సెంటర్ నందు మంత్రుల కమిటీ ఆధ్వర్యంలో సమీక్షా సమావేశం జరగనుంది.. ఈ నేపథ్యంలో బ్రహ్మోత్సవాలకు జరుగుతున్న ఏర్పాట్లు, భక్తుల సౌకర్యార్థం తీసుకుంటున్న జాగ్రత్తలు, భద్రతా చర్యలపై ఆలయ ఈవోని మంత్రి వివరాలు అడిగి తెలుసుకున్నారు.. ఈ సందర్భంగా మంత్రికి శ్రీశైల మల్లిఖార్జున స్వామి ? భ్రమరాంబ అమ్మవార్ల ప్రతిమను, ఆలయ డైరీ, క్యాలెండర్ ను ఈవో అందజేయడం జరిగింది.. మంత్రికి స్వామి వార్ల తీర్థ ప్రసాదాలు అందజేసి, ఆలయ పండితులు వేదాశీర్వచనం అందజేయడం జరిగింది.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449 Email;prajaabalamnews@gmail.com